

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

Andhra Patrika Regd. H/VJ No. 49 విజయవాడ — బుధవారం — 16-1-85 — సంపుటం : 71 — సంచిక : 281 — పుటలు : 8 — వెల : 70 పైసలు — ***



ఆనందోత్సాహాలమధ్య కొత్త లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 15 : ఎనిమిదవ లోక్‌సభ నేడిక్కడ యథావిధిగా ఏర్పాటయింది. సభ ప్రారంభం కాగానే తాత్కాలిక సభాపతి శ్రీ జగజ్జీవన్‌రామ్ వేదికపై గల ఆసనం మీద కూర్చుండి సభ్యుల పేర్లుగల జాబితాలో సంతకం చేశారు. కొత్త లోక్‌సభ ఏర్పాటైన సందర్భంగా, సభ పవిత్రతను జ్ఞప్తికి తెచ్చి, ఉద్దీపింపజేసే దృష్టితో సభ్యులంతా ఒక నిముషం పాటు మౌనం పాటించారు.

కొత్త లోక్‌సభ ఏర్పాటు అయిందని తాత్కాలిక సభాపతి శ్రీ జగజ్జీవనరామ్ ప్రకటించారు. "ఈ సభ్యులు దేశ క్షేమానికి, ప్రజల క్షేమానికి పాటు పడగలరని నేను ఆశిస్తున్నాను" అని శ్రీ రామ్ అన్నాడు.

ఆ తర్వాత లోక్‌సభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ సి. కశ్యప్, కొత్తగా ఎన్నికైన 508 మంది సభ్యుల పేర్లతో ఎన్నికల కమిషన్ అందజేసిన పుస్తకాన్ని సభ ముందుంచారు. ఆ వెంటనే ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ లేచి మొదటగా ప్రమాణం చేశారు. ఆ సమయంలో కాంగ్రెసు (ఐ) సభ్యులు హర్షధ్వానాలు చేశారు. ప్రమాణం చేసిన తర్వాత శ్రీ రాజీవ్‌గాంధీ వేదికపైకి వెళ్ళి తాత్కాలిక సభాపతి శ్రీ జగజ్జీవన్‌రామ్‌ను, ముఖ్యతిథి హోదాలో సమస్కరించి, ఆ వెంటనే కరచాలనం చేసి, సభ్యులపేర్లు గల రిజిస్టర్‌లో సంతకం చేశారు.

శ్రీ రాజీవ్ తర్వాత రక్షణ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రమాణంచేసి, రిజిస్టరులో సంతకం చేశారు.

ఆ తర్వాత ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శులు శ్రీ అస్కార్ ఫెర్నాండెజ్, శ్రీ అహ్మద్ పటేల్, చైర్మన్ మండలిలోని ముగ్గురు సభ్యులైన శ్రీ ఆర్. జగన్నాథ్‌రావు, శ్రీ జి. జి. స్వెల్, శ్రీ ఎస్. ఎస్. వెంకటరత్నం అలాగే చేశారు. ఆ తర్వాత సభ్యులు ప్రమాణం చేసి, సంతకాలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి.రామారావు నాయకత్వాన, తెలుగుదేశం ఎమ్. పి. లు పసుపురంగు దుస్తులు ధరించి సభలో ప్రవేశించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తెల్ల లాల్చీ పైజామా, ఈరంగులాలువ వేసుకున్నారు. ఆయన సభలో ప్రవేశించగనే కాంగ్రెస్ (ఐ) సభ్యులు బల్లలు మోదటమే గాక, సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

జనతాపార్టీ నాయకుడు ప్రొఫెసర్ మధుదండావతే కాంగ్రెసు (ఐ) నాయకుడు ప్రొఫెసర్ ఎస్. జి. రంగా, శ్రీ రాజీవ్‌ను కలుసుకుని కరచాలనంచేసి, శుభాకాంక్షలు తెలిపారు.

హనుమకొండ నియోజకవర్గంలో శ్రీ పి. వి. నరసింహారావుపై గెలిచిన శ్రీ చందుపట్ల జంగారెడ్డి రక్షణమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు వద్దకు వెళ్ళి నమస్కరించి కరచాలనం చేశారు. శ్రీ పి.వి. మహారాష్ట్రలోని రామ్‌టెక్‌లో కూడా పోటీచేసి గెలిచారు.

ఎన్నికైన 508 మంది సభ్యులలో ఇద్దరు మరణించారు. పాత లోక్‌సభలోని సభ్యులలో 231 మంది మాత్రమే కొత్త లోక్‌సభకు ఎన్నికైనారు. మిగతా వారిలో చాలామంది కొత్తగా లోక్‌సభకు ఎన్నికైనవారు.

సూపర్‌స్టార్ శ్రీ అమితాబ్ బచ్చన్ నల్లసూటు ధరించారు. ఆయన అధికారపక్ష సభ్యులు కూర్చున్న స్థానాలలో అరవ వరుసలో వున్నారు. శ్రీమతి జైజయంతిమాల రెండవ వరుసలో వున్నారు. ప్రేక్షకుల గ్యాలరీలన్నీ నిండిపోయాయి.

తెలుగుదేశం సభ్యులు ప్రతిపక్షాలకు కేటాయించిన ఎడమవైపున గల బ్లాక్‌లో కూర్చున్నారు. శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ టి. దే. కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర గ్యాలరీలో కూర్చుని సభా కార్యక్రమాలను తిలకించారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి హిందీలో ప్రమాణం చేయగా తెలుగుదేశం సభ్యులు తెలుగులో ప్రమాణం చేశారు. తెలుగు దేశం సభ్యులు ప్రమాణం చేసిన తర్వాత శ్రీ ఎన్. టి. రామారావు ప్రేక్షకుల గ్యాలరీనుంచి బయటకు వెళ్ళిపోయారు.

ప్రేక్షకుల గ్యాలరీలో మహిళలు అధికసంఖ్యలో కనిపించారు. ప్రముఖులు కూర్చునే ప్రేక్షకుల గ్యాలరీ విభాగంలో కూడా స్త్రీలే అధికంగా వున్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పార్లమెంట్‌లో ప్రవేశించగానే ఆయన వెంట మంత్రివర్గ సహచరులు, పార్లమెంటు కార్యదర్శులు, కాంగ్రెస్ (ఐ) ఎమ్. పి. లు వచ్చారు.

సినీనటుడు శ్రీ సునీల్‌దత్ ముందు బ్లాక్‌లోని ఎడవ వరుసలో కూర్చున్నారు. ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చున్నవారిలో శ్రీ అమితాబ్ బచ్చన్ సతీమణి శ్రీమతి జయాబచ్చన్, శ్రీ అమితాబ్ తండ్రి, ప్రముఖ కవి శ్రీ హరివంశరాయ్ బచ్చన్ వున్నారు. శ్రీ అమితాబ్ శ్రీ బలరామ్ జక్కర్ ప్రక్కన కూర్చున్నారు.

కేంద్రమంత్రులు శ్రీ రావు బీరేంద్ర సింగ్, శ్రీ బూటాసింగ్‌లు రంగు తలపాగలు చుట్టుకున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు తర్వాత వరుసగా మంత్రులు శ్రీయుతులు ఎస్. బి. చవ్వాన్, అబ్దుల్‌గఫూర్, అశోక్‌సేన్, బి. శంకరానంద్, బన్సీలాల్, బూటాసింగ్, హెచ్. కె. ఎల్. భగత్, కె. సి. పంత్, శ్రీమతి మొహిసినా కిద్వాయ్, రావు బీరేంద్రసింగ్, వసంత్ సాఠే, వీరేంద్రపాటిల్ ప్రభృతులు ప్రమాణాలు చేసి రిజిస్టరులో సంతకాలు చేశారు.

పెక్కుమంది సభ్యులు ఇంగ్లీషులోను; కొందరు హిందీలోను, తెలుగు దేశం సభ్యులు తెలుగులోను ప్రమాణం చేశారు. తెలుగుద

కంచికచర్ల సమీపాన పెద్దపులి విహారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 15 : కంచికచర్ల తాలూకా ఎటూరు గ్రామ పొలాల్లో ఒక పెద్దపులి శనివారం సాయంత్రం కనపడింది.

సాయంత్రం 4.30 గంటలవేళ అక్కడి పొలాల్లో పనిచేస్తున్న కాకు వెంకటేశ్వర్లు (16) అనే బాలుడిని పెద్దపులి గాయపరిచింది. ఆ బాలుడికి 11 గాయాలు తగిలాయి. ఆ బాలుడికి నందిగామ ప్రభుత్వఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.

కంచికచర్ల తహసీల్దారు శ్రీ పి. ఎస్. ప్రభుపరం ఆ బాలుడి కుటుంబానికి వియ్యం అందజేసి, వెయ్యి రూపాయలు చికిత్సకోసం మంజూరు చేయాల్సిందిగా సిఫారసు చేసారు.

రెండున్నర అడుగుల ఎత్తు, అరు అడుగుల పొడవు గల ఆ పెద్దపులి

విశ్వహిందూపరిషత్ అధ్యక్షునిగా శివనాథ్‌కట్జు ఎన్నిక

పూనే, జనవరి 15 : 12న ఇక్కడ జరిగిన విశ్వహిందూపరిషత్ కేంద్ర బోర్డు ట్రస్టీల సమావేశంలో ఆ పరిషత్ అధ్యక్షుడిగా అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ శివనాథ్ కె. కట్జు ఎన్నికయ్యారు.

శ్రీ శివనాథ్ గతంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన స్వర్గీయ శ్రీ కైలాస్‌నాథ్ కట్జు కుమారుడు.

శ్రీ మహారాజా భగవత్‌సింగ్జీ మేవాడ్ మృతి చెందడంవల్ల పరిషత్ అధ్యక్ష పదవికి ఖాళీ ఏర్పడింది.

మదన్‌పురం మృతి

బొంబాయి, జనవరి 15 : ప్రముఖ చలనచిత్రనటుడు, విలన్ పాత్రధారి మదన్‌పూరి స్వల్ప అస్వస్థత అనంతరం ఇక్కడి ఆసుపత్రిలో మరణించాడు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులున్నారు.

1946లో ఉమర్‌ఖయ్యాం చిత్రంతో ఆయన చలనచిత్ర రంగంలో ప్రవేశించాడు.

గవర్నరుకు దురుద్దేశాలు ఆపాదించరాదు: భవనం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జనవరి 15 : గ్రామోద్యోగుల ఆర్డినెన్స్ వివాదంలో రాష్ట్ర గవర్నర్‌కు దురుద్దేశ్యాలను అపాదించడం భావ్యం కాదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం పేర్కొన్నారు. అదివారం ఉదయం పత్రికలవారితో మాట్లాడుతూ ఈ వివాదంలో వి. వి. వి. (బి) అధ్యక్షులు డా॥ రాజశేఖర్‌రెడ్డి చేసిన ప్రకటన అధికారయుతమైనది కాదనీ, ఆయన వ్యక్తిగత అభిప్రాయం కావచ్చని స్పష్టం చేశారు.

తెలుగుదేశం పార్టీలో పరిణామాలు గవర్నర్ ఆర్డినెన్స్‌పై సంతకం చేయలేదనడం పొంపాటు అని ఆయన చెప్పారు. ఆపద్ధర్మ ప్రభుత్వం సూచనను మన్నించే విషయంలో గవర్నర్ సంకోచపడి ఔచ్యం చేసి ఉండవచ్చు. దీనివలన ఎన్నికల వరిశాలు తాడుమారు అయిన పనుకోరదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకంచేయకపోయినప్పటికీ అసెంబ్లీ ఎన్నికలు జరిగి నూతనప్రభుత్వం ఏర్పడే వరకూ గతంలో జారీచేసిన ఆర్డినెన్సు కొనసాగగలదని, తిరిగి గ్రామాధికారులను నియమించడం ఇప్పుడు సాధ్యంకాదని అన్నారు.

ప్రత్యామ్నాయం చేకుండా వ్యవస్థను రద్దుచేయడంవల్ల తమ పార్టీ వ్యతిరేకిస్తూ, గ్రామాధికారులను సమర్థిస్తున్నదని శ్రీ భవనం పేర్కొన్నారు.

రాయలసీమ ప్రజలకు న్యాయం కలుగచేయాలని ఎదురుచూస్తున్న ఉద్యమానికి శ్రీ భవనం పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ ఉద్యమంవెనుక కాంగ్రెస్(ఐ)హస్తం ఉందని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ ఆ ప్రాంత ప్రజల సమస్య కొరకైతే తమ పార్టీ పోరాడుతుందని తెలుపడానికి గర్విస్తున్నామన్నారు.

కడప ప్రాంతం ప్రమాదంలో పురాతనమయినదనీ అశేషమయిన నీటి పాడుదల సౌకర్యాలు అనిజ వనరులు ఉన్నాయంటూ వాటిని సద్వినియోగం చేసుకోవడానికై ఒక బృహత్తర ప్రణాళికను రూపొందించి, నూతనోత్సాహంతో అమలు చేయాలని సూచించారు.

నీటి సమస్య పరిష్కారానికి ముద్రాసు వరకూ ఓపెన్ చానల్ ఏర్పాటుకై తాను పదవిలో ఉన్నప్పుడు ప్రయత్నించినట్లు గుర్తు చేశారు. 1981లో అఖిలపక్ష ఒప్పందం ప్రకారం నదీజలాలను రాయలసీమ, తెలంగాణాలకు న్యాయబద్ధంగా పంపిణీ చేయడానికి ప్రాతిపదిక కల్పించినట్లు తెలిపారు.

తుంగభద్రలోని మిగులునీటిని అనంతపూర్ జిల్లాకు సరఫరా చేసే వివయంలో అప్పట్లో కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ గుండూరావుతో చర్చించామని, కానీ తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం ఆ విషయం పట్టించుకోలేదని తెలిపారు.

రాయలసీమ జిల్లాలో నీటిపారుదల సౌకర్యాలను పెంపొందించడానికై రిజర్వాయర్లను నెలకొల్పాలని, భూగర్భనీటి వనరులను వెలికి తీయాలని అందుకై బృహత్ ప్రణాళిక అవసరమని ఆయన వివరించారు.

అనిజ వనరులను సంస్థాగతంగా వెలికి తీయడంద్వారా ఉద్యోగ అవకాశాలను పెంచవచ్చన్నారు ఉద్యోగులను సహేతుకమయిన రీతిలో నియమించి కనీసన్యాయం కలిగేలా చూడాలని సూచించారు.

భీమవరం వాణిజ్య సంఘాల కార్యవర్గాలు

భీమవరం, జనవరి 15 : ఇక్కడి వివిధ వర్తక వాణిజ్య సంస్థలు నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నాయి.

దిద్యంబిల్లుల యజమానుల సంఘం అధ్యక్షులు శ్రీ పరిశెట్టి సత్యనారాయణమూర్తి ఉపాధ్యక్షులు : శ్రీ పుద్దరాజు ధర్మరాజు. కార్యదర్శి : శ్రీ భూపతిరాజు శ్రీరామరాజు, సహాయ కార్యదర్శి : శ్రీ హర్మాల గంగరాజు, కోశాధికారి : శ్రీ పరిశెట్టి వాగేశ్వరరావు.

దిట్టల వర్తకసంఘం : అధ్యక్షులు : శ్రీ బొండాడి శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు : శ్రీ వేగేళ్ల గోపాలకృష్ణంరాజు, కార్యదర్శి : శ్రీ విశ్వనాథ అగర్వాల్, సహాయ కార్యదర్శి : శ్రీ కరెళ్ళ సత్యనారాయణ కోశాధికారి : శ్రీ రాపూరి వెంకట సత్యనారాయణ.

ఎరువుల వ్యాపారుల సంఘం : అధ్యక్షులు : శ్రీ కలిగొట్ల నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు : శ్రీ బొండా వెంకట్రామకృష్ణారావుగుప్త, కార్యదర్శి : శ్రీ పిన్నంరాజు సుబ్బరాజు, సహాయ కార్యదర్శి : శ్రీ వేగిరాజు విశ్వనాథరాజు, కోశాధికారి: శ్రీ పొన్నా జగన్నాథరాజు.

మందుల దుకాణదారుల సంఘం : అధ్యక్షులు శ్రీ మానేపల్లి నాగేశ్వరరావు. ఉపాధ్యక్షులు శ్రీ యం. వి. ఎస్. నాగేశ్వరరావు. శ్రీ ఆర్. వి. సూర్యనారాయణరాజు, శ్రీ వెంకట్రామరాజు. కార్యదర్శులు- శ్రీ సుంకర వెంకట సుబ్బారాయుడు(బాబ్జి). శ్రీ మోటుపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ కె. రాజారాజు. సహాయ కార్యదర్శులు- శ్రీ ఆర్. కె. రాజు. శ్రీ కె. విశ్వనాథరాజు, కోశాధికారి- శ్రీ యస్. ప్రసాద్.

కమీషన్ మర్చంట్సు సంఘం : అధ్యక్షులు- శ్రీ మంతెన జానకిరామరాజు- ఉపాధ్యక్షులు- శ్రీ పెన్మెత్స సూర్యనారాయణరాజు, కార్యదర్శి- మందవల్లి ఆంజనేయులు- సహాయ కార్యదర్శి- శ్రీ యం. వెంకట్రామయ్య. కోశాధికారి- శ్రీ యం. పాండురంగవిఠల్.

దియ్యం. నూనె వర్తకుల సంఘం : అధ్యక్షులు- శ్రీ బొడ్డు సత్యమోహనరావు. ఉపాధ్యక్షులు- శ్రీ గాదె పంచముకేశ్వరరావు. కార్యదర్శి- శ్రీ మాసేపల్లి సూర్యమాణిక్యం, సహాయకార్యదర్శి- శ్రీ పుల్వాడ శివాజి, కోశాధికారి- పి. ఎస్. వి. ప్రసాద్.

ది పిఠవరం పాన్ బ్రోకర్సు సంఘం : అధ్యక్షులు- శ్రీ వలిశెట్టి కనకరాజు, ఉపాధ్యక్షులు శ్రీ జలదాని నారాయణ. కార్యదర్శి- శ్రీ కార్మూరి సుబ్బారావు. సహాయ కార్యదర్శి శ్రీ బంగారు యోగేశ్వరరావు. కోశాధికారి శ్రీ మారీ ఆసారం.

రేలంగి వర్తకసంఘం : అధ్యక్షులు- శ్రీ యమ్. డి. పుష్పాన్ అలీ, ఉపాధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణరాజు, కార్యదర్శి: శ్రీ యమ్. డి. హమీద్‌పాషా, సహాయ కార్యదర్శి: శ్రీ గోపేరు వెంకటచంద్రరావు, కోశాధికారి: శ్రీ యమ్ డి. షాహబుద్దీన్.

సిమెంటు వ్యాపారుల సంఘం : అధ్యక్షులు- శ్రీ కలిగొట్ల నరసింహమూర్తి. ఉపాధ్యక్షులు శ్రీ గాదె నారాయణరావు. శ్రీ యన్ సూర్యనారాయణరాజు. కార్యదర్శి శ్రీ మెంటె సుబ్బారావు, సహాయ కార్యదర్శులు- శ్రీ అన్నాబత్తుల సత్యరంగారావు. శ్రీ పెదుమాళ్ల నాగేశ్వరరావు, కోశాధికారి-శ్రీ గుండు శేషావతారం.

ఇసుము, యంత్రవ్యాపారుల సంఘం : అధ్యక్షులు-శ్రీ కంచర్ల శాలారావు. ఉపాధ్యక్షులు శ్రీ కూచిపూడి అప్పలరాజు. శ్రీ బొమ్మిడి నారాయణరావు, కార్యదర్శి శ్రీ యమ్. యమ్. హుస్సేన్. సహాయ కార్యదర్శి-శ్రీ ఎం. శ్యాము, కోశాధికారి- శ్రీ పెదుమాళ్ల కృష్ణమూర్తి (క)

తూ. గో. జిల్లాలో '84 ఆఖరుకు 4 వేల మందికి ఆర్థిక ప్రయోజనం

కాకినాడ, జనవరి 15 : తూర్పుగోదావరి జిల్లాలో 1984-85 సంవత్సరం జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలద్వారా '84 డిసెంబరు నెలవరకు 4 131 మంది షెడ్యూలు కులాలవారు, 310 మంది షెడ్యూలు తెగలవారు, ప్రయోజనం పొందారు. 12 వేల మంది చేనేతకుటుంబాల వారికి సబ్సిడీ ఇవ్వాలని లక్ష్యం కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో 10,637 కుటుంబాల వారికి రు. 85.73 లక్షలు సబ్సిడీగా ఇవ్వాడు. మొత్తం సబ్సిడీ 1.60 కోట్ల రూపాయలు. 591 ముద్రణాతి పశుపులను, 518 ఎడ్ల బండ్లను, 829 చేపల వలలు, చిన్న పడవలు, 94 పందుల యూనిట్లు డి.ఆర్.డి.ఎ. పథకంక్రింద నవంబరువరకు పంపిణీ చేశారు. అదే పథకంక్రింద 325 కిళ్ళీదుకాణాలకు, 628 గీతలకు, 266 కిరాణా దుకాణాలకు, 86 సైకిళ్ళకు, 62 బైండింగ్‌లకు, 103 కాఫీ హోటళ్ళకు, 10 రెడియో మరమ్మతు షాపులకు సబ్సిడీని మంజూరుచేశారు. ఇవి కాకుండా సైకిళ్ళపై కూరల అమ్ముకునేందుకు 1,312 మందికి ఆర్థికసహాయాన్ని అందజేశారు 1212 కుట్టుమిషన్లనుపంపిణీ చేశారు. 1983-84లో 12 వేల కుటుంబాలకు సబ్సిడీ ఇవ్వాలన్న లక్ష్యాన్ని మించి డి.ఆర్.డి.ఎ. 19 536 కుటుంబాలకు రు 200 34 లక్షలను యిచ్చింది. వీరిలో 7.697 మంది షెడ్యూలుకులవారు. 2 143 షెడ్యూలు తెగలవారు వున్నారు. రు. 58 88 లక్షలను షెడ్యూలుకులవారికి సబ్సిడీయివ్వగా, రు 22.26 లక్షలను షెడ్యూలుతెగలవారికియిచ్చారు ఈసబ్సిడీ పథకాన్నిజిల్లాలోని మొత్తం 20 ఎంపాయిత్ సమితులలో 1980ఆక్టోబరు 2 గాంధీజయంతి నుంచి ప్రారంభించారు గతనెలేవ్యగా ఈ పథకాల అమలులో తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానాన్ని సంపాదిస్తున్నదని కలెక్టరు శ్రీ డి.వి.ఎల్.ఎన్. మూర్తి తెలియజేశారు. (క)

'సర్వోత్తమ నాయకమణి శ్రీమతి గాంధి'

రాజమండ్రి, జనవరి 15 : "అంతర్జాతీయత్వం మూర్తీభవించిన, నిజమైన జాతీయత ప్రతిబింబించి సర్వోత్తమ నాయకమణి శ్రీమతి ఇందిరాగాంధీ" అని సుప్రసిద్ధ పండితులు శ్రీ పుల్లంపల్లి శరభయ్య స్వర్గీయ ఇందిరకు నివాళులర్పించారు.

4వ పుస్తక ప్రదర్శన సాంస్కృతిక సాహిత్య సమావేశాలలో భాగంగా జరిగిన శ్రీమతి ఇందిరాగాంధీ సంస్మరణ సభలో శ్రీ శరభయ్య ప్రధాన ప్రసంగం చేస్తూ- శ్రీమతిగాంధి జీవితంలో కొన్ని ప్రధాన సంఘటనలను ప్రస్తావించి ఆమెను 'శక్తి స్వరూపిణి'గా అభివర్ణించారు వీరేశలింగం టౌన్‌హాలులో జరిగిన సభలో శ్రీ శరభయ్య చేసిన ప్రసంగం దివంగత ప్రధాని జీవితపు లోతులను పరిశీలించిన ధారణ. కవితా ధారవలె ప్రోలోల్ని ముగ్ధుల్ని గావించింది.

సభకు శ్రీ గౌతమీ విద్యాపీఠం ప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు.

అంతర్జాతీయ యువజన సంవత్సరం సందర్భంగా 'యువజంలో నేటి యువత. ఆశాంతి' అనే అంశంపై సాహితీపేదిక కార్యదర్శి శ్రీ కపుదారి గోపీచంద్ పత్రాని విస్తృతంగా సభికులను అలరించారు.

శ్రీమతి ఇందిరాగాంధీపై జరిగిన పత్రప్రదర్శన బోర్డు విజేతలకు శ్రీమతి ఎల్. బుచ్చియమ్మ బహుమతి ప్రదానంచేశారు. శ్రీ ఎం. రమణులకుమార్ వందన సమర్పణ చేశారు. (క)

ఎన్నికల్లో రోశయ్య, భవనం, విజయనిర్మల?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జనవరి 15 : రానున్న శాసనసభ ఎన్నికలలో గుంటూరు జిల్లా నుండి ఇంతవరకూ శాసనసభకు ప్రాతినిధ్యం వహించని ప్రముఖులు పలువురిలో పాటు నీసీనటి, ప్రముఖ దర్శకురాలు శ్రీమతి విజయనిర్మల సహితం పోటీ చేయవచ్చని తెలుస్తున్నది. ప్రముఖులు అనేక మంది తమకు సురక్షితమయిన నియోజకవర్గాలకొరకై అన్వేషణ అప్పుడే ప్రారంభించారు.

గత లోక్‌సభ ఎన్నికలలో జిల్లాలో తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ) పార్టీలకు పోలయిన ఓట్ల తేడా కేవలం 23 వేలు మాత్రమే కావడంతో పలువురు కాంగ్రెస్ (ఐ) అగ్రనాయకులు ఎన్నికల రంగంలోకి దిగాలని ఉబలాటపడుతున్నారు.

శ్రీ కృష్ణకు స్వస్థలమయిన తెనాలి నియోజకవర్గం నుండి శ్రీమతి విజయనిర్మల పోటీ చేయాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఈ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటీచేయనంకల్పిస్తున్న వారిలో శ్రీమతి డి. ఇందిర, శ్రీమతి ఎన్. రాజకుమారి, శ్రీ ఎ. ధర్మారావు పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

శాసన మండలిలో ప్రతిపక్ష నాయకులు శ్రీ కె. రోశయ్య గుంటూరు-1వ నియోజకవర్గం నుండి పోటీచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గుంటూరు జిల్లాలో ఈ నియోజకవర్గంలోనే లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్(ఐ)కు అత్యధిక మెజారిటీ చేకూరింది. గతంలో ఈ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన శ్రీ ఎల్. ఈశ్వరరావు గుంటూరు-2 నుండి గానీ, గుంటూరు-1 నుండి గానీ పోటీ చేయాలని భావిస్తున్నారు.

మాజీమంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య గుంటూరు-2 నుండిగానీ, వ్రత్తిపాడు మండిగానీ పోటీచేయగలరనిభావిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీతరవరం వెంకట్రాం మొదటిపాదిగా ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొనగలరని భావిస్తున్నారు. నత్తెనపల్లి, గురజాల, వినుకొండ నియోజక వర్గాలలో ఎక్కడినుండయినా సరే పోటీచేయడానికి సిద్ధంగా ఉన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సకుర్తి రామయ్య నత్తెనపల్లి, కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ శ్రీ నూతలపాటి హనుమంతరావు పెదకూరపాడు, పోలీసు అధికారి శ్రీ ఎ ఆర్. కె. రెడ్డి మాదర్లనుండి పోటీచేసే అవకాశాలు కన్పిస్తున్నవి. అయితే ముస్లింల తరఫున గుంటూరు-1 లేదా పెదకూరపాడు స్థానం ఇవ్వాలని శ్రీమతి పద్మజ పట్టుబడుతున్నారు.

తాడికొండ నుండి పోటీ చేయడానికి ఎ.సి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ప్రభుదాస్ నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ కె. సాంబశివరావు, కార్మిక నాయకుడు శ్రీ చెట్టి కన్నమరాజు పోటీ పడుతున్నారు.

మాజీ శాసనసభ్యులు శ్రీ పీటర్‌పాల్ చిలకలూరిపేట, శ్రీ గోగి నాగేశ్వరరావు పొన్నూరు, శ్రీ యర్లపాటి వెంకట్రావు వేమూరు, శ్రీ రామరాజు దావల్లు, శ్రీమతి విజయ రామానుజం గుంటూరు-1, శ్రీ అంజనేయ శర్మ గుంటూరు-2, శ్రీ సోమవల్లి పాంజయ్య చిలకలూరిపేట స్థానాలకై తిరిగి ప్రయత్నిస్తున్నారు.

సమితి అధ్యక్షులలో జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ శ్రీ శివరామకృష్ణారెడ్డి గుంటూరు-2, శ్రీ జి.వి. అప్పారావు వ్రత్తిపాడు, శ్రీ సుబ్బారెడ్డి దావల్లు, శ్రీ సూర్యనాయక్ వినుకొండ, శ్రీ బ్రహ్మానందం నర్సరావుపేట స్థానాల్లో పోటీ చేయాలని ఆసక్తి కనబరుస్తున్నారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నగారి కుమారుడు, మాజీమంత్రి శ్రీ కాసు కృష్ణారెడ్డి ఈ ఎన్నికలలో పోటీ చేయకపోవచ్చని అనుకొంటున్నారు. మంగళగిరినుండి డా॥ రాయపాటి శ్రీనివాస్ తిరిగి పోటీ చేయగలరని భావిస్తున్నారు. నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ జి కోటిరెడ్డి వ్రత్తిపాడు స్థానం కొరకై ప్రయత్నిస్తున్నారు.

ఇలాగుండగా తెలుగుదేశం పార్టీలో ప్రస్తుత సభ్యులు శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ (తెనాలి). డా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు(మంగళగిరి). శ్రీ జి.ఆర్. పుష్పరాజు (తాడికొండ). శ్రీ జూలకంటి నాగిరెడ్డి (గురజాల). డా॥ ఎం. పెద్దకోటయ్య (వ్రత్తిపాడు) లకు మాత్రమే తిరిగి పార్టీ అభ్యర్థిత్వాలు లభించే అవకాశాలు కనిపిస్తున్నవి.

నత్తెనపల్లి, వినుకొండ స్థానాలకు సి. పి. ఎం., సి. పి. ఐ. లకు తెలుగుదేశంపార్టీ కేటాయించింది మిగిలిన స్థానాలలో క్రొత్తవారిని అభ్యర్థులుగా నిలబెట్టగలరని భావిస్తున్నారు. లోక్‌దళ్ మాజీ నాయకులు డా॥ కె. సదాశివరావు చిలకలూరిపేటనుండి పోటీ చేయగలరని భావిస్తున్నారు.

వేమూరు నుండి డా॥ దక్షిణామూర్తి, గుంటూరు - 1 నుండి శ్రీ సయ్యద్ బాషా, గుంటూరు - 2 నుండి శ్రీ కిలారు కోటేశ్వరరావు పేర్లు వినిపిస్తున్నవి.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వం కొరకై దాదాపు వేయిమంది గుంటూరుజిల్లా నుండి దరఖాస్తు చేసుకోవడంతో, వారిలో అభ్యర్థి కాగలవారికొరకై పార్టీ నాయకత్వం తీవ్రంగా అన్వేషిస్తున్నది.

గుంటూరు - 2. దాసరి పట్లల నుండి బి. జె. పి. పోటీ చేయాలని సంకల్పిస్తున్నట్లు తెలుస్తున్నది.

సీట్ల సర్దుబాటుపై తె. దే; జనతాలచర్చలు అసంపూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 : శాసనసభ ఎన్నికలలో సీట్ల సర్దుబాటు కోసం తెలుగుదేశం, జనతా పార్టీల మధ్య జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఈ నెల 16వ తేదీన ఢిల్లీలో చర్చలు జరిపి తుదిరూపం ఇవ్వాలని ఉభయపక్షాల నాయకులు నిర్ణయించారు.

జనతా పార్టీ నాయకులు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, శ్రీ దాబల్‌రెడ్డి, శ్రీ జి. వి. కొండయ్య, శ్రీ రామచంద్రరావు ముఖ్యమంత్రిని కలుసుకొని గంటన్నర సేపుచర్చలు జరిపారు.

జనతాపార్టీతరపున పోటీచేయదలచినటువంటి 25 స్థానాలజాబితాను ముఖ్యమంత్రికివారు సమర్పించారని అయానియోజక వర్గాలలో తాము పోటీ చేయదలచుకోవడానికిగలకారణాలను జనతా నాయకులు వివరించారని తెలుస్తున్నది.

అయితే ముఖ్యమంత్రి శ్రీ రామారావు మాత్రం మిత్రపక్షాలన్నింటికి కలిపి 40లేక 50 సీట్లకు మించి ఎక్కువ ఇచ్చేందుకు సుముఖంగా లేరని తెలుస్తున్నది. ఈ ప్రాతిపదికపైన ఆయన జనతాపార్టీకి నాలుగు లేక ఐదుసీట్లు మాత్రమే కేటాయించవచ్చునని విశ్వసనీయ వర్గాలవారు తెలిపారు.

గంటన్నరసేపు చర్చలు జరిగిన తర్వాత కూడా ఒక నిర్ణయానికి రాలేక పోవడంతో ఈనెల 16వతేదీ తిరిగి సమావేశం కావాలని అంగీకరించారు.

హైదరాబాద్‌లో పట్టపగలు దొంగతనం: రు. 2లక్షల పైచిలుకు నగల అపహరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 : నగరం నడిబొడ్డున కింగ్ కోటి ఇదెన్‌బాగాలో నివసిస్తున్న ఒక గుజరాతీ కుటుంబం ఇంట్లోకి మొన్న ఉదయం అరుగంటల 50 నిమిషాలకు నిలుగురు యువకులు తొరబడి పిస్తోళ్లు కత్తులతో ఇంట్లోనివారిని బెదిరించి రెండులక్షల 20వేల రూపాయల విలువైన బంగారు ఆభరణాలను దోచుకొని పారిపోయారు.

దోపిడీచేసిన ఆభరణాలలో వజ్రాలు, ముత్యాలు, వెండిసామగ్రి కూడాఉన్నాయి. పాతిక నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు గల ఈ యువకులలో ముగ్గురు దక్కన్‌గా డ్రెస్ చేసుకున్నారని తెలుస్తోంది.

వారు ఇంట్లోకి ప్రవేశించిన వెంటనే టెలిఫోన్ వైర్లు తెంపివేసి దోపిడీకి తలపడ్డారు. ఇద్దరు యువకులు పిస్తోళ్ళతో బెదిరించి ఇంటి యజమానిని. ఆయన భార్య, పిల్లలను, పొరలను బెడ్‌రూమ్‌లోకి నెట్టివేసి దోపిడీచేసి తిల్లాటి ఏయిబ్ కారులో పారిపోయారు. ఈ సంఘటని గమనించిన పొరుగువారు కాపును వెంబడించడానికి ప్రయత్నించగా వారు మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. అయితే ఈ కాల్పులలో ఎవరూ గాయపడలేదు.

ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే నగర పోలీసు కమిషనర్, అదనపుపోలీసు కమిషనర్ దోపిడీ జరిగిన ఇంటికి వెళ్లారు. నారాయణ గూడా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

నగర పోలీసుశాఖ ఈ కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నది నిందితులను పట్టుకునేందుకు నగర పోలీసు శాఖను మొత్తం సమాయత్తం చేశారని పోలీసు వర్గాలవారు తెలిపారు.

రైలు ప్రమాదంలో ముగ్గురి మృతి

గాలి, జనవరి 15 : తూర్పు రైల్వేలోని పాట్నా-గయా సెక్షన్‌పై ఇక్కడికి 25 కిలో మీటర్ల దూరాన గల మహిపాల్ వద్దగల ఒక రైల్వేక్రాసింగ్ వద్దట్రక్కులో ఒక రైలు ఈ 12వ తేదీ కొన్న సంఘటనలో కనీసం ముగ్గురు మరణించారని, ఒకరు తీవ్రంగా గాయపడ్డారని అధికార వర్గాలవారు తెలిపారు.

ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తగిలిన గాయాల వల్ల జెహనాబాద్ ఆసుపత్రిలో మరణించారు.

కంకరరాళ్ళను నింపుకొని వస్తున్న ఈ ట్రక్కుపై అంతకుముందు సాయుధులైన కొందరు దుండగులు దాడిచేసి ట్రక్కులోని ఒక వ్యక్తిని గాయపరిచారు. ఈ సంఘటన సంభవించిన అనంతరం ట్రక్కు వేగంగా నడుస్తూ రైల్వే క్రాసును దాటుతుండగా ఈ ప్రమాదం వాటిల్లిందని ఆ అధికార వర్గాలు తెలిపాయి.

ఈ ప్రమాదంవల్ల ఒకే ట్రాక్ గల ఆ సెక్షన్‌లో రైళ్ళరాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఆ వర్గాలు తెలిపాయి. రెండు ప్యాసింజర్ రైళ్ళను రద్దు చేయడం జరిగింది. పాట్నా - హతియా ఎక్స్‌ప్రెస్‌ను రైల్ మీదుగా మళ్ళించడం జరిగింది. అది మొన్న ఉదయం ఇక్కడికి తొమ్మిది గంటలు ఆలస్యంగా చేరింది.

ట్రక్కుపై దాడి జరిగిన బందిపోట్ల గుంపులో నుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

యువతి కడుపులో 'కంతి'

కొవ్వూరు, జనవరి 15 : కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రిలో తాడేపల్లిగూడెంకు చెందిన శ్రీమతి యడ్ల నాగమణికి, ఆస్పత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డా॥ కుడుపూడి సకాలంలో రోగనిర్ధారణం చేసి, శస్త్రచికిత్సను చేయటంవలన శ్రీమతి నాగమణి మృత్యువు నుండి బయటపడిన ఉదంతం వెలుగులోనికి వచ్చింది.

శ్రీమతి యడ్ల నాగమణి (36) సుమారు రెండు సంవత్సరాలనుండి కడుపునొప్పితో బాధపడుతూ ఎందరో డాక్టర్లను సంప్రదించిన. వారి వద్ద చికిత్సను చేయించినా అమె బాధ తగ్గలేదు సరికదా సుమారు ఒక వారంరోజుల క్రితం అమెకు కడుపు నొప్పి బాగా ఎక్కువై, ప్రమాద స్థితిలో కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చింది.

డా॥ సత్యనారాయణ అమెకు వెనువెంటనే ఆపరేషనుచేసి, అమె కడుపు నుండి సుమారు రెండు కేజీలు బరువుగల్గిన 8 అంగుళాల పొడవు. అటు అంగుళాల ఎత్తు, 6 నర్వర అంగుళాల మందం, 20 అంగుళాల చుట్టుకొలతను కల్గిన ఒక "కంతి" ని బైటికి తీసి అమెను ప్రమాద స్థితినుండి రక్షించారు. అమె కోలుకుంటోంది.

శ్రీమతి నాగమణి కడుపులోని కంతి వడి చుట్టుకొనిపోయి రక్తనాళాలు ఒరుసుకునిపోయి రక్త ప్రసారం ఆగిపోవటం వలన ఆ కంతి పొట్టలోనే కుళ్ళిపోయి లోపలనే జరిగిపోయే ప్రమాదంలో పుందని సరియైన సమయంలో ఆపరేషను నిర్వహించటంవలన అమెకు ప్రమాదం తప్పిందని డా॥ కుడుపూడి చెప్పారు

యిటువంటి కంతులు స్త్రీల అండకోశములలో పుట్టకుంటాయి. కాని ఈమె కడుపులోని కంతి చాలా పెద్దదిగా పుందని యిది చాలా అరుదైనవిషయం అని ఆయన చెప్పారు. (క)

'సర్వోత్తమ నాయకమణి శ్రీమతి గాంధి'

రాజమండ్రి, జనవరి 15 : "అంతర్జాతీయత్వం మూర్తీభవించిన, నిజమైన జాతీయత ప్రతిబింబించి సర్వోత్తమ నాయకమణి శ్రీమతి ఇందిరాగాంధీ" అని సుప్రసిద్ధ పండితులు శ్రీ పుల్లంపల్లి శరభయ్య స్వర్గీయ ఇందిరకు నివాళులర్పించారు.

4వ పుస్తక ప్రదర్శన సాంస్కృతిక సాహిత్య సమావేశాలలో భాగంగా జరిగిన శ్రీమతి ఇందిరాగాంధీ సంస్మరణ సభలో శ్రీ శరభయ్య ప్రధాన ప్రసంగం చేస్తూ- శ్రీమతిగాంధి జీవితంలో కొన్ని ప్రధాన సంఘటనలను ప్రస్తావించి ఆమెను 'శక్తి స్వరూపిణి'గా అభివర్ణించారు వీరేశలింగం టౌన్‌హాలులో జరిగిన సభలో శ్రీ శరభయ్య చేసిన ప్రసంగం దివంగత ప్రధాని జీవితపు లోతులను పరిశీలించిన ధారణ. కవితా ధారవలె ప్రోలోల్ని ముగ్ధుల్ని గావించింది.

సభకు శ్రీ గౌతమీ విద్యాపీఠం ప్రిన్సి

నెల్లూరులో ఆర్. టి. సి. ప్రాంతీయ వర్క్ షాపు

వెంకటగిరి, జనవరి 15 : చిత్తూరు, నెల్లూరు ప్రకాశం జిల్లాలను కలిపి నెల్లూరును ప్రాంతీయకేంద్రంగాఎంపికచేసి నెల్లూరులో రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థవారు రు 2 కోట్ల బడ్జెట్‌తో 30 ఎకరాల స్థలములో ప్రాంతీయ వర్క్‌షాపును నిర్మించదలచినట్లు అధికారికంగా తెలియపర్చింది.

డిపోపాటు రీజనల్ మేనేజర్ కార్యాలయం, డివిజనల్ మేనేజరు కార్యాలయం కూడా నెలకొల్పబడునట్లు తెలియపర్చింది. ఈ వర్క్‌షాపు నె

యువకులకే ఎక్కువగా కాంగ్రెసు టిక్కెట్లు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 15 : "యిరాల తెలుగుదేశాన్ని భారతదేశాన్ని చేస్తా నంటుంది, రేపు భారతదేశాన్ని ప్రపంచ దేశం చేస్తుందేమో. ఎల్లాంటి జరూరుగా దాన్ని స్వర్గదేశం పార్టీగా చూడుతూడనివిస్తున్నది. ఏది ఎల్లా అయినా రామారావు రాష్ట్రాన్ని బూదిద చేస్తున్నట్లు కనపడుతుందాడు అని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శ్రీ టి. అంజయ్య చెప్పారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన అభినందన సభలలో శ్రీ అంజయ్య ప్రసంగిస్తూ పై విధంగా వ్యాఖ్యానించారు. పార్టీ సభ్యుల్లో శ్రీ అంజయ్య శ్రీ రామారావుని విమర్శించారు.

"తెలుగు బిడ్డ, తెలుగు గడ్డ, ఆత్మాభిమానం అంటూ చెప్తారు. అసలు ఆయన తెలుగోళ్ళకి ఏమి చేసినాడు అని అడుగుతుండా. చివరికి తెలుగుబాంధ్రుని బొంద (గోతి) లో పెడతాడు" అని ఆయన అన్నారు.

రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో అధిక భాగం కాంగ్రెసు టిక్కెట్లు యువకులకే లభించే అవకాశం ఉంటుంది. ఏ యువతరైతే ఎన్నికల్లో ఎన్. టి. ఆర్. ను గెలిపించిందో ఆ యువతరంలోనే ఇప్పుడు మార్పు వచ్చింది. దాదాపు ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలుగా మారాని అంజయ్య అన్నారు.

రాష్ట్రంలో త్వరలోనే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందనే ఆశాభావం తన కున్నదనీ ఆయన పేర్కొంటూ గత ఎన్నికలలో తమ పార్టీ ఓడిపోవడానికి కారణం తమ పార్టీకి చెందిన కొందరు పెద్ద నాయకులలో ఐకమత్యంలేకపోవటం, యువతరాన్ని పూర్తిగా విమర్శించకపోవటమేనని చెప్పారు. సికిందరాబాద్ నియోజకవర్గంలో తన గెలుపు కారణం యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలేనని ఆయన తెలిపారు.

మహిళా సంక్షేమానికీ, నిరుద్యోగులైన విద్యావికులకు సహాయం చేసేందుకు అనేక పథకాలు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని శ్రీ అంజయ్య తెలుపుతూ మన రాష్ట్రంలో యింకా నిరుద్యోగం ఉందంటే అందుకు కారణం ప్రభుత్వ నిర్వహణలో ఏదో లోపం ఉందన్నమాట అని చెప్పారు.

గతంలో మాదిరిమనవి కూడా తయారు చేయలేని భారత్ ఈనాడు సాంకేతిక విజ్ఞానరంగంలో ముందడుగు వేసింది. యువప్రధాని రాజీవ్‌గాంధీ నాయకత్వాన్ని బలపడుతూ, దేశ స్థితిగురించి మహాత్మా గాంధీ, నెహ్రూ, ఇందిరా, లాల్‌బహదూర్ శాస్త్రి, జయప్రకాష్ నారాయణ్ కన్న కలలని నిజం చేద్దామని అదున అన్నారు.

రాష్ట్రప్రభుత్వం క్రీడాకారులకు ఇవ్వవలసినంత ప్రోత్సాహం ఎంతమాత్రం ఇవ్వటంలేదని కేంద్ర కార్మికశాఖ సహాయ మంత్రి విమర్శించారు.

క్రీడాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉందని ఆయన పేర్కొంటూ స్వతంత్ర ప్రతిపత్తి గల ఒక విభాగాన్ని ఏర్పాటుచేసి దానికి ఏ రాజకీయనాయకుడినో చైర్మన్‌గా వేయకుండా క్రీడల గురించి బాగా తెలిసినవాడిని నియమించి, ప్రభుత్వం ఆర్థిక సహకారాన్ని అందించినట్లయితే క్రీడారంగం మెరుగుపడుతుందన్నారు. బూదిలీ హాలులో, గాంధీ భవన్‌లో, లాల్‌బహదూర్ ఇండోర్ స్టేడియంలో శ్రీ అంజయ్యను 13 సాయంకాలం వివిధ సంస్థలవారు అభినందించి సన్మానం చేశారు.

బంగ్లాలో ఎక్స్‌ప్రెస్ రైలుకు నిప్పు: 150 మంది మృతి

ఢాకా, జనవరి 15 : ఉత్తర బంగ్లాదేశ్‌లో 13 బెల్లబాడుడూడున సీమంతో ఎక్స్‌ప్రెస్ మెయిల్ రైలులో సంభవించిన అగ్ని ప్రమాదంలో 150 మంది ప్రయాణీకులుప్రైగా మరణించారని 300 మందికి గాయాలయ్యాయని ఇక్కడి సమాచారం అందింది.

ఖుల్నానుండి పర్బతిపూర్‌కి వెళ్తున్నప్పుడు విద్యుత్ ప్రసారంలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ వల్ల మొదట్లో మంటలు వచ్చి 8 ప్రయాణీకుల పెట్టెలను చుట్టుముట్టాయి.

ఆ పెట్టెలలో 600 మంది ప్రయాణీకులు ఉన్నారని ఒక ప్రత్యక్ష సాక్షి చెప్పారు. అలారంచైన్ లాగి రైలు ఆపప్రయత్నించి విపరులైన దరిమిలా వారిలో చాలా మంది ప్రాణరక్షణార్థం రైలు నుండి క్రిందకి దూకారు.

ఢాకాకి 300 కి. మీ. దూరంలో గల బోర్‌దాహ రైల్వేస్టేషన్ వదిలిన తరువాత వెంటనే నిప్పుముట్టుకుందని తెలిసింది. ఆ విధంగా 25 నిముషాలు ప్రయాణం చేసిన తరువాత భైరమారా స్టేషన్‌లో రైలు ఆగింది.

'విద్యాసంస్థలు వ్యాపార రంగాలు కారూడదు'

గిద్దలూరు జనవరి15: ప్రభుత్వం విద్యావిధ్యుక్తికి ఎంతకృషిచేసినా స్వాతంత్ర్యంవచ్చిన తరువాత 26 లక్షల మందికి మాత్రమే విద్య లభించిందని. విద్యాసంస్థలు వ్యాపార రంగాలాకవిద్యావిధ్యుక్తికి కృషి చేయాలని ఇక్కడి సెంట్‌పాల్స్ విద్యాసంస్థలవార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మార్కాపురం జిల్లా ఉపవిద్యాశాఖాధికారి శ్రీ యం. రంగారావు విద్యా సంస్థలకు విజ్ఞప్తి చేశారు

విద్యాసంస్థలు సంఘిక సంస్కరణ కార్యక్రమాలు చేపట్టాలని, పిల్లలను ఉపాధ్యాయులపైనే భారం పెట్టక తల్లితండ్రులు కూడా బాధ్యత తీసుకున్నప్పుడు పిల్లలకు విద్య సులువుగా అందగలదని శ్రీ పి.వేంకటనందకిశ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. వెంకయ్య చెప్పారు.

యూపాఠశాలల పేరికను కరస్పాండెంట్ శ్రీ జి. ఆశీర్వాదం హెడ్‌మాస్టర్ శ్రీ యు. సుధాకరరావు పాల్గొన్నారు.

యూసంస్థ వ్యవస్థాపకులు శ్రీ జి.మోజెస్ సంస్థ అభివృద్ధి, కార్యదీక్షతను గురించి వివరించారు. గిద్దలూరు తహశీలుదారు శ్రీ వి. హనుమంతరావు జెండా ఆవిష్కరణ చేశారు. అటల పోటీలనుడివిజేతలుపారెస్టు అధికారి శ్రీ చెన్నయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సంగీత నృత్య ప్రదర్శనలో పాల్గొన్న కుమారి సి. హెచ్. విజయలక్ష్మికి శ్రీ ముత్తుపుల భాస్కరరెడ్డి బహుమతిని అందజేశారు. అటలపోటీలో గెలిచిన. ఉపాధ్యాయ విద్యార్థులకు జిల్లాగ్రీకళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. యి. సుందరరాజు బహుమతులు అందజేశారు. (క)

నెల్లూరులో లైసెన్సు లేని మందుల స్వాధీనం

నెల్లూరు జనవరి 15. ఇక్కడి స్టాన్ జాన్ పేటలో లైసెన్సు లేకుండా నిల్వ ఉంచిన మందులను స్వాధీనం చేసుకున్నారు.

వీటి విలువ 15 వేలు అని, తమిళనాడు, కర్ణాటక ఐ.ఎస్.ఐ. డాక్టర్ల సాంపిల్స్ వీటిలో ఉన్నవని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తెలియచేశారు. ఈ దాడిని నెల్లూరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పి. నాగరాజు, సెంట్రల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ యం. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ (విజయవాడ) శ్రీ యస్. శ్రీకృష్ణ నిర్వహించారు. (క)

తిరువూరు స్థానానికి శ్రీ జక్కంనీతయ్య పోటీ?

కర్నూలు, జనవరి 15 : మార్చిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తిరువూరు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటీ చేయుటకు అధిష్టాన వర్గానికి దరఖాస్తు చేసినట్లుగా. సింగరేణి కాలనీస్ ఎంప్లాయీస్, ఐ.ఎన్.టి.యు.సి. చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ జక్కంనీతయ్య తెలియచేశారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీ కోసం అనేక మందిని పార్టీ సభ్యులుగా శ్రీ నీతయ్య చేర్పించారు.

కార్మికులలో, కార్మిక నాయకులలో మంచి గుర్తింపు వున్న శ్రీ నీతయ్య కృష్ణా జిల్లా, విస్సన్నపేట,తాలూకా సూర్యాపాలెం వాస్తవ్యులు. (క)

నెల్లిమర్లలో గృహవాటికకు ప్రారంభోత్సవం

విజయనగరం, జనవరి 15 : రు. 22 లక్షలతో నెల్లిమర్ల లో 245 మంది దుర్బల వర్గాలవారికోసం నిర్మింపబడిన గృహవాటికను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పి. ఆనందగజపతిరాజు ఈ 9వ ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ రాజా విజయనగరం జిల్లాను దెబుకబడిన జిల్లాగాను, కడపు ప్రదేశంగాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించేందుకు కృషి చేస్తామని అన్నారు.

రాష్ట్రంలో త్వరలో 500 ఆరోగ్య ఉప కేంద్రాలుఆరంభింపబడుతాయని. గ్రామీణ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా తాలూకా ఆస్పత్రులస్థాయి పెంచబడుతుందని, జిల్లా కేంద్ర ఆస్పత్రిలో 100 పడకలు ఎక్కువ చేయబడతాయని, సాలూరులో జనపనిట్లు ఏర్పాటుకు, అనంతగిరిలో సిమెంటుఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి జరుగుతోందని అయన చెప్పారు.

గ్రామోద్యోగ సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద మంత్రి 157 మంది దుర్బల వర్గాల వారికి రు. 8.35 లక్షల విలువగల ఆర్థిక సహాయాలను అందజేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆంధ్ర బ్యాంకు అర్థిక సహాయం అందజేసింది

రు. 1.48 లక్షలతో తలపెట్టబడిన బైండింగ్ ప్రింటింగ్ కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు కెళ్లపెనుబర్తి, భోగపురం, కుప్పిల్లి, సర్లరాజుపేట, కొండవెంగడ గ్రామాల్లో 503 మంది మంత్రి ఇళ్ల పట్టాలు అందజేశారు. 600 మంది పెద్దాయిలు కులాల బడిపిల్లలకు రెండేసి జతల పంచున్న గుడ్డలు సరఫరా చేశారు.

అంతకు ముందు మంత్రి అలుగోలు గ్రామంలో రు 1.32 లక్షలతో నిర్మించబడిన పెనుకబడిన తరగతుల హాస్టలుకు రు 40 వేలతో సతివాడలో నిర్మింపబడిన ఒక ఎరిమెంటరి పాఠశాల భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

నెల్లిమర్లలో బడిత నీటి పథకానికి రు 3 లక్షలు. కోర్ల పెంపకానికి రు 5 లక్షలు పంజూరు చేయబడ్డాయని జిల్లా కలెక్టరు శ్రీ వి. శర్మారావు తెలిపారు.

మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ ఆలోక ఆనందగజపతిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్ల కొరత బాగా ఉన్నదని, ప్రభుత్వం ఈ ఏడు 1,48 000 ఇళ్లు నిర్మించిందని అన్నారు. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. సూర్యనారాయణ, తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ వెంకటనాయుడు కూడా ప్రసంగించారు. [క]

తిరుమల ఫొటోగ్రాఫర్ల సంఘం

తిరుమల, జనవరి 15 : ఇక్కడి ఫొటోగ్రాఫర్ల సంఘానికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నికయింది.

అధ్యక్షులు— శ్రీ కె. వి. నారాయణ, ఉపాధ్యక్షులు— శ్రీ ఎం. మునిరెడ్డి, కార్యదర్శి— శ్రీ ఏం. డి. నజీర్, ఉప కార్యదర్శి— శ్రీ కె. చంద్రశేఖర్, కోశాధికారి, శ్రీ ఎం. సుబ్రమణ్యంరెడ్డి. (క)

తిరుమల పోస్టాఫీసు

తిరుమల, జనవరి 15 : ఇక్కడ గతంలో ఉన్న పోస్టాఫీసును అశ్వనీ ఆస్పిటల్ ప్రక్కన హెడ్డాఫీసుగామార్చారం జరిగింది. గతంలో ఉన్న పోస్టాఫీసును సబ్ పోస్టాఫీసుగా అప్పటనే ఉంచాలని తిరుమల స్థానికులు, టి. టి. డి. ఉద్యోగస్తులు, యాత్రికులకు అందుబాటులో ఉంటుందని, కాంగ్రెసు నాయకులు శ్రీ కె. రాము, కార్యకర్తలు శ్రీ వి. ఆర్. నాగయ్య, తెలుగుదేశం కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు (క)

19 నుంచి తిరుపతిలో బారీ ఎత్తున పశు ప్రదర్శన

చిత్తూరు, జనవరి 15 : దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి ఒక పెద్ద పశు ప్రదర్శన ఈ నెల 19వ తేదీన తిరుపతిలో ప్రారంభం కానున్నది.

ఇటువంటి ప్రదర్శన అక్కడ జరగడం ఇదే ప్రథమం, వివిధ శాఖల పరస్పర సహాయం, సహకారాలతో అవసరమైన ఏర్పాట్లను గావించడం జరుగుతున్నది.

ఈ పశుప్రదర్శనలో తమ పశువులతో పాల్గొన దలచినవారు ఈ నెల 18వ తేదీలోగా తమ పేర్లను చిత్తూరులోని పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో నమోదు చేయించుకోవలసిందని పశు సంవర్ధకశాఖ డైరెక్టర్, శ్రీ హనుమంతరావు విజ్ఞప్తి చేశారు

తమిళనాడు, కేరళ, కర్నాటక, పాండిచ్చేరి రాష్ట్రాలు ఈ ప్రదర్శనలో పాల్గొనవున్నవి.

ఈనెల 19వ తేదీన ప్రారంభంకానుదే ఈ ప్రదర్శన 23వ తేదీవరకు ఒక పదు రోజులపాటు జరుగుతుంది.

వ్యవసాయ మంత్రిత్వశాఖ జాయింటు కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఈ ప్రదర్శన విజయవంతం కావడానికి దీర్ఘకృషి సలుపుతున్నారు ఈపశు ప్రదర్శన అనకూలమైనవంటిది కాగలదన్న భావాన్ని కలెక్టర్ శ్రీ కె. శ్రీనివాసమూర్తి వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆనంద రావురావు, వెటర్నరీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆంజనేయులు వ్యక్తపరిచారు

ఈ ప్రదర్శనకోసం తిరుపతి తిరుచానూరుల మధ్య కిలాలమైన పెద్దస్థలాన్ని కేటాయించడం జరిగింది ఈ పశు ప్రదర్శన శాలవద్ద 24 ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల నుంచి 400కు పైగా పశువులు. 200కు పైగా పందులు, మేకలు, గొర్రెలు వంటి వివిధ రకాల జంతువులు ఈ ప్రదర్శనలో పాల్గొనవని భావించబడుతున్నది. పంచె పుంజులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొనవున్నవి.

గత సంవత్సరం భోపాల్‌లో జరిగిన అఖిలభారత పశుప్రదర్శనలో బంగారుపతకం పొందినదిగా వచ్చి ప్రథమస్థానాన్ని అలంకరించింది.

ఈ ప్రదర్శన విజయవంతంగా జరిగేందుకు చిత్తూరులోని పశువైద్యశాల వర్గ సంఘం తమ పూర్తి సహకారాన్ని ప్రభుత్వానికి ఇస్తున్నదని పాత్రికేయులు వ్యవసాయ నిపుణులు శ్రీ కె.బాలకృష్ణారెడ్డి తెలిపారు. (క)

తడిసిన ధాన్యం రవాణాకు పర్మిట్లు

వెంకటగిరి, జనవరి 15. గత నవంబరు నెలలో సంభవించిన తుఫానులో గూడూరు తాలూకాలో 3 వేల టన్నుల ధాన్యం, వాకాడు తాలూకాలో 900 టన్నులు. సూళ్లూరుపేట తాలూకాలో 1100 టన్నులు, నాయుడుపేట తాలూకాలో 300 టన్నులు, వెంకటగిరి తాలూకాలో 50 టన్నులు తడిసి పోయాయి తడిసిపోయిన ధాన్యాన్ని పొరుగు రాష్ట్రాలకు రవాణా చేయుటకు పర్మిట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలియవచ్చింది. (వి)

శ్రీకాకుళంలో రైజింగ్ స్టార్ ఆర్కెస్ట్రాచే సంగీత కచేరి

శ్రీకాకుళం, జనవరి 15 : అఖిలభారత గ్రామీణ క్రీడల సందర్భంగా శ్రీకాకుళంలోని రైజింగ్‌స్టార్ ఆర్కెస్ట్రా వారిచే సంగీత కచేరి ఏర్పాటు చేశారు వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన దాదాపు 600 మంది క్రీడాకారులు ఈ కచేరి కార్యక్రమాన్ని చిన ఆనందించారు. అనేక భాషల పాటలు ఈ ఆర్కెస్ట్రాలో వినిపించారు. ఈ ఆర్కెస్ట్రాకో అనేకరకాల వాయిద్యాలను ఉపయోగించారు,

ఈ కార్యక్రమంలో శ్రీ సి. హెచ్. నరసింహులు, శ్రీ సి.హెచ్. వెంకటరావు, (గాత్రసంగీతం) శ్రీ రమేష్, శ్రీ రమణ, అందిన పాల్గొన్నారు. శ్రీ ఎల్. నందికేశ్వర్ మిమిక్రీ చేశారు.

త్యాగరాజ ఆరాధన ఉత్సవం

శ్రీ సర్దారు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాన్ని ఇక్కడ జరుపుకున్నారు, వైజాగ్ రేడియో స్టేషన్ కళాకారుడు శ్రీ విశ్వాత చిట్టి సోలోగీతాలు వినిపించారు.

ఇరు గ్రామస్తుల ఘర్షణ

శ్రీకాళహస్తి, జనవరి 15: తొట్టంబేడు తాలూకా. ఏర్పేడుపోలీసు స్టేషన్ పరిధిలో పాపానాయుడుపేట గ్రామస్తులకు, వికృతమాల గ్రామస్తులకు సినిమా టెంటు వద్ద వచ్చినవివాదంపై తీవ్ర సంఘర్షణకు తలపడ్డారు,

విషయం తెలిసిన. శ్రీకాళహస్తిసర్కిల్ యిన్‌స్పెక్టర్ శ్రీ కె. కృష్ణ, రూరల్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ యం. కేశవరెడ్డి, ఏర్పేడు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ రహీమాన్ తమ సిబ్బందితో సకాలంలో వెళ్ళి కొట్లాట ఆపివేసి, సద్దుచేశారు. పాపానాయుడు పేట గ్రామస్తులు 50మంది, వికృతమాల గ్రామస్తులు 40మందిపై కొట్లాటలు కేసు ఏర్పేడు సబ్ ఇన్‌స్పెక్టర్ నమోదు చేశారు. పోలీసు గస్తీదేర్పాటు చేశారు. (క)

కనిగిరి తాలూకా జనతాపార్టీలో పలువురి చేరిక

కనిగిరి, జనవరి 15 : ఇటీవల జరిగిన తాలూకా జనతాపార్టీ కార్యవర్గ సమావేశ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి డాక్టర్ ఎస్. ఆర్. సుహబూబ్ నాయకత్వంలో డా॥ ఎస్. ఎల్. కాంతారావు, డా॥ ఆర్. నాగేశ్వరరావు, శ్రీ నిహాద్, శ్రీనివాసరావు, శ్రీ ఎ. రామకృష్ణ మొదలగు వారితో పాటు మరో 100 మంది జనతాపార్టీలో చేరినట్లు తాలూకా పార్టీ నాయకులు శ్రీ నగిరికంటి సుబ్బారావు తెలియచేశారు. (క)

విలేఖరిపై దాడి ఖండన

కనిగిరి, జనవరి 15 : ఒక పత్రిక మార్కాపురం విలేఖరిపై సూపర్‌బజార్ అధ్యక్షుడు తన అనుయాయులతో దాడి జరిపిదాన్ని కనిగిరి ప్రెస్‌క్లబ్ కార్యవర్గం సమావేశమై తీవ్రంగా ఖండించింది.

ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ వి హెచ్ వి. పాండురంగారావు, ఈ దాడికి సంబంధించిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. (క)

గిరిజనులకు పక్కా గృహాలు

విజయనగరం, జనవరి 15 : 1984-85 సంవత్సరానికి విజయనగరంజిల్లా దత్రగిరి సమితి గిరిజన ప్రాంతంలో ఒక్కొక్క యిల్లు నాలుగువేల రూపాయల వ్యయంతో 194 పక్కాగృహాల నిర్మాణానికి రు 7.7 లక్షలు దుంజాడు చేశారు దోరికుప్పు, రెల్లిగూడ, పెదగొట్టిరి, పెదబరంపోమి కన్నయ్యగూడ, లక్కగూడ గిరిజన గ్రామాలలో నివసించేవారికి ఈ 194 గృహాలు కేటాయించారు.

ఇదే సమితిలో ఒక్కొక్క యిల్లు 6వేల రూపాయలవ్యయంతో రు 12.77 లక్షలతో 212 గృహాలు నిర్మించదలచారు

గిరిజన ప్రాంతంలోని 919 గిరిజన కుటుంబాల ప్రయోజనార్థం 2.03 లక్షల రూపాయలు కేటాయించారు దుక్కచెడ్డలు ఇరిగేషను బావులు, ఆయిల్ ఇంజనులు వ్యవసాయోత్పత్తి పెంపుదల వంటి వాటికి సహాయం చేస్తారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సహకార క్రింద ఈ సమితిలో 180 కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు అని సి.డి.ఓ. శ్రీ డి. సత్యనారాయణ తెలియ జేస్తున్నారు.

నెల్లివాడలో ఎన్.ఎస్.ఎస్. శిబిరం

గ్రామాలలో పారిశుద్ధ్యం పరిస్థితులు ఎలా మెరుగు పరచుకోవలసింది ఎన్.ఎస్.ఎస్. కార్యకర్తలు చూపించారని. మిగతా కార్యక్రమాన్ని గ్రామస్తులు కొనసాగించాలని. నెల్లివాడ ఎన్. ఎస్. ఎస్. శిబిరం ముగింపు సమావేశంలో రెవిన్యూ అధికారి శ్రీ సి. హెచ్. రామారావు చెప్పారు.

విజయనగరం యం ఆర్. కళాశాల వారు ఈ శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి.ఎల్. సత్యనారాయణ ప్రసంగించారు.

44 మంది ఎన్.ఎస్.ఎస్. కార్యకర్తలు వీధులు రోడ్లుపేసి,కాలువలుతవ్వి,సీతారామాలయానికి వెళ్లవేశారని ప్రోగ్రాం అధికారి శ్రీ జి. భాస్కరాచార్యులు చెప్పారు.

కుటుంబ నియంత్రణ ప్రచారం కూడా చేశారు.

తహసిల్దార్ శ్రీ డి. సత్యనారాయణ కూడా మాట్లాడారు.

శ్రీ భాస్కరరావు, సర్పంచ్ శ్రీ పి. జగ్గులు ప్రసంగించారు.

లైసెన్స్ క్లబ్ ఉత్సవం

లైసెన్స్ జిల్లా అధ్యక్షురాలు డా. ఎ. హైమావతీదేవి రాక సందర్భంగా విజయనగరం లైసెన్స్ క్లబ్ చార్టర్ ప్రధానోత్సవం జరిగింది.

ఎస్. ఎస్. మాలరాజు అధ్యక్షత వహించారు. కార్యదర్శి వి. కుసుమ బంగారయ్య నివేదిక సమర్పించారు. ఎ. ఆర్. సుబ్రహ్మణ్యం కొత్త సభ్యుల పరిచయం చేశారు.

ఉపాధ్యక్షురాలు డి. భాగ్యలక్ష్మి జిల్లా అధ్యక్షురాలు హైమావతీదేవికి పరిచయం చేసింది

శ్రీ ఎస్ అప్పలరాజు. డా. వి. రామమోహనరావు మాట్లాడారు.

డి. లోపాముద్ర వందన సమర్పణ చేసింది. (క)

గిద్దలూరు విద్యార్థి సంఘాల ఎన్నికలలో కత్తిపోట్లు

గిద్దలూరు, జనవరి 15 : గిద్దలూరు పట్టణంలో శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికల సందర్భంలో ఇదు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో కడప సుబ్బారెడ్డి అనే వ్యక్తికి వెలుగు కత్తిపోట్లు తగిలాయి.

ఈ ఎన్నికలలో కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ తాలూకా చీరేపల్లి గ్రామస్థుడు శ్రీ వెంకటేశ్వరరెడ్డి బి.కాం మూడవ సంవత్సరం విద్యార్థి. గిద్దలూరు తాలూకా రామాపురం గ్రామ నివాసి శ్రీ నెమలి రెడ్డి పోటీ చేశారు. ఈ పోటీలో శ్రీ వెంకటేశ్వరరెడ్డి 154 ఓట్లు అధిక్యతతో గెలుపొందారు.

ఈ కళాశాల విద్యార్థి ఎన్నికలలో స్థానిక రాజకీయ పార్టీలవారు కూడా పాల్గొనడం జరిగింది. పాత కక్షల మూలంగా కడప సుబ్బారెడ్డి, పాలగళ్ళ బ్రహ్మానందరెడ్డి కలియబడటంతో సుబ్బారెడ్డికి నాలుగు కత్తిపోట్లు తగిలాయని. బొడ్డుకు ఇరుప్రక్కలా సుమారు నాలుగు అంగుళాల లోతుగ కత్తి దిగబడింది. మెడకు, కుడివైపున, కుడితొడ, గజ్జలలోను బలమైన గాయాలు తగిలాయని. బొడ్డుకు పక్కన తగినవాటికి మూడు కుట్లు పడ్డాయని కూడా డా॥ ఇ. రంగారెడ్డి తెలిపారు. రక్తం కావలసి ఉన్నందున కర్నూలు జిల్లా వైద్యశాలకు పంపినట్లు చెప్పారు. వారం రోజులవరకు పరిస్థితి ఎలా వుంటుందో చెప్పలేమని డాక్టర్లు తెలిపారు.

హర్షణ జరిగిన స్థలంలో ఒకనాడు బాంబుకూడ పేలిందని, కాని దానివల్ల ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని కళాశాల అవరణలో ఎన్నికలు జరిగాయని. ముందు జాగ్రత్త కర్యగా 144వ సెక్షన్‌ను విధించడం జరిగిందని, కూడిరి స్థలాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని మార్కాపురం డి యస్.పి శ్రీ పి. పున్నారావు తెలిపారు.

ఈ సంఘటన కాలేజీ గేటుకు అవతల జరిగిందనని తెలిసింది. 144వ సెక్షన్‌ను ఇంకొక 3 రోజులు పొడిగించినట్లు పోలీసులు తెలిపారు. (క)

పున్నూరు గ్రామంలో మామూలు పరిస్థితి : ప్రభుత్వానికి గోవిందరావు విజ్ఞప్తి

ఒంగోలు, జనవరి 15 : ప్రకాశంజిల్లా పున్నూరు గ్రామంలో గత డిసెంబరు 24, 25 తేదీలలో జరిగిన తాత్కాలిక సంఘటనలు పురస్కరించుకొని హరిజన, గిరిజన కాలనీలోని వారిని పరిపాటలను నిలవక పోగా నిత్యావసరవస్తువులు, తాళకిపోసుండి దియ్యం, కిరసనాయిలు వగైరాలు తీసుకొనిపోవటానికి గ్రామంలోనికి రానీయకుండా అటకాయించేందుకు కావలాదారులను పెట్టారు.

రైతులు, వ్యవసాయ కూలీల మధ్య సామరస్యం తొలగకుండునట్లు యిట్టి నిర్బంధ చర్యలను వెనువెంటనే నివారించి గ్రామంలో సహజీవనాన్ని, శాంతిని పరిరక్షించ వలసిందిగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ వ్యవసాయ కూలీసంఘాధ్యక్షుడు శ్రీ గుంటూరు గోవిందరావు ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (క)

శ్రీ కాళహస్తీశ్వరాలయ ఉద్యోగుల సంఘం

శ్రీకాళహస్తి, జనవరి 15 : స్థానిక దేవస్థాన ఉద్యోగుల సంఘ ఎన్నికలు ప్రస్తుతం అధ్యక్షులు శ్రీ వెంకటకృష్ణబాబు అధ్యక్షతన జరిగి. నూతన కార్యవర్గం ఎన్నికయింది.

గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె. రాఘవరెడ్డి, అధ్యక్షులు శ్రీ ఎస్. మునిరత్నంరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి, కార్యదర్శి శ్రీ వై. వెంకట కృష్ణబాబు సం. కార్యదర్శి శ్రీ ఎస్. టి. రాజా, కోశాధికారి శ్రీ సి. కామయ్య, ఏడుగురు కార్యవర్గ సభ్యులు. (క)

గెలిచిన సభ్యులు ఏరి?

వెంకటగిరి, జనవరి 15 : గత డిశంబరులో జరిగిన ఎన్నికలలో తిరుపతి నియోజకవర్గం నుంచి గెలుపొందిన తెలుగు దేశంపార్టీ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ యింతవరకు నియోజకవర్గంలో చేరిన వెంకటగిరి శాసనసభ నియోజకవర్గంలో పర్యటించలేదని, ప్రజలు తమపై వుంచిన నమ్మకం వమ్ము చేయవద్దని వారినియోజకవర్గంలో పర్యటించి పార్టీ నియమనిబంధనలకు కట్టుబడి ప్రజలకు సేవ చేయవలసిందిగా వెంకటగిరి తెలుగు యువత సభ్యుడు శ్రీ రాజాపాండురంగారావు కోరుతున్నారు. (వి)

అనుమానాస్పద స్థితిలో పల్లెపడుచు మృతి

వెంకటగిరి, జనవరి 15 : సూళ్లూరుపేట తాలూకా వేనాడు గ్రామపుజరా మిట్టపుట్టం గ్రామ కాపురస్తులు దాలజంగం గోవిందయ్య (భార్య చిన్నమ్మ (25) అనే ఆమె అనుమానాస్పదమైన పరిస్థితిలో మరణించినట్లు తెలుస్తోంది.

శ్రీదాలజంగం గోవిందయ్యతో 10 సంవత్సరాల క్రితం అమెకు వివాహం జరిగింది. రెండు సంవత్సరాల క్రిందట భిన్నమ్మ భర్త చనిపోయాడు. అత్తమామలు అమెను సరిగా చూడకపోయారు. అప్పటనే కాలముగడుపుతూంది అని తెలుస్తోంది. అమెకు 5 సంవత్సరాల కుమారుడు కూడావున్నాడు. తన భర్త వాటాకు రెండు ఎకరాల భూమి కూడా ఉంది. అమె ఆరోగ్య పరిస్థితి బాగాలేక అస్వస్థత చెందినదని తెలిసి

అమె సోదరుడు — (తనయారివర్తిపాలెం) పొన్నా గోవిందస్వామి. డిశంబరు 15 న తన మెనమామ-శ్రీ మక్క రమణయ్యలో రావటం- పరిస్థితి తారుమారై — తన చెల్లెలు దహనం చేయబడుటకు సిద్ధంగా వుండటం చూచి దిగ్భ్రాంతి చెందారు. పరిస్థితిని విచారించగా తన చెల్లెలను ఆ గ్రామానికి చెందిన యస్. కేశవులు అనునతడు బలాత్కరించి, హత్యచేయగా చేయుటకు ప్రయత్నించగా. అమె నిరాకరించగా. అమెను చంపి పరారుచుట్టగించాడని తెలుపుతున్నారు. తన చెల్లెలును అమానుషంగా చంపినందుకు శ్రీగోవిందస్వామి నూళ్ళూరుపేట తాలూకా తడ పోలీసు స్టేషనుల

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షినామ సం. పుష్యమాసం బ. దశమి : బుధవారం

1985 వ సం. జనవరి 16 : బుధవారం. : బ. దశమి : వ. 12-32, విశాఖ వ. 2-3. వర్జ్యం: సా. 5-55 మొదలు 7-28 వరకు.

1985 వ సం. జనవరి 17 : గురువారం బ. ఏకాదశి : వ. 11-5, అనూరాధ : వ. 1-17. వర్జ్యం : సా. 6-45 మొదలు 8-19 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్
[మహాభారతము]

శ్రీ రక్తాక్షనామ సం. పుష్యమాసం బ. దశమి : బుధవారం

శ్రీలంకలో తమిళులకు విముక్తి ఎప్పుడు?

తమిళ జాతీయులు కొనసాగిస్తున్న ఉద్యమాన్ని అణచివేయడానికి ఇటీవల శ్రీలంక ప్రభుత్వం తీసుకున్న కొన్ని హింసాత్మక విధాన నిర్ణయాలు ప్రజాస్వామ్య పద్ధతులకు విన్నంగావున్న కారణంగా శీఘ్ర విమర్శనలకు లోనయ్యాయి. ఆ దేశంలోని కొందరు నాయకులు వాస్తవాలను కప్పిపుచ్చి అభూతకల్పనలతో ప్రకటనలు చేయడం ప్రపంచ ప్రజలందరికీ ఆశ్చర్యం కలిగిస్తున్నాయి.

శ్రీలంక అధ్యక్షులు శ్రీ జయవర్ధనే, ప్రధానమంత్రి శ్రీ ప్రేమదాస, జాతీయ భద్రతాశాఖ మంత్రి శ్రీ అతులత్ముదలి ఉద్రేకపూరిత ప్రకటనలు చేస్తూ, సైనికులకు అపరిమిత అధికారాలు ఇవ్వడం వల్ల తమిళుల సమస్యలు ఉధృతరూపం ధరించాయి.

సైనికులు, సంఘ విద్రోహశక్తులు విజృంభించి తమిళులమీద అత్యాచారాలు, దోపిడీలు, హత్యలు నిర్వహించి అమానుషంగా ప్రవర్తించడం జరుగుతున్నది. ఏ పాపం ఎరుగని శ్రీలు, పిల్లలను కూడా జాతి హతమార్చడానికి వెనుకంజ వేయడంలేదు, తరచు కర్ఫ్యూలు విధించడం మూలంగా పౌరుల దైనందిన కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతున్నది.

పైశాచిక చర్యలు

తమిళనాడుకు చెందిన మత్స్యకారులు నాటుపడవలతో సముద్రంలో వేటకు వెళ్ళిన సమయాలలో శ్రీలంక నావికాదళ సిబ్బంది వారిని నిర్బంధించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఆ మత్స్యకారులను విడుదలచేయాలని భారతప్రభుత్వం చేసిన అభ్యర్థనను శ్రీలంకనాయకులు త్రోసిపుచ్చారు. అనేక పర్యాయాలు చర్చలు జరిగిన అనంతరం వారిని బెయిల్ మీద విడుదల చేయడానికి శ్రీలంకనాయకులు అంగీకరించారు.

డిసెంబరు ఒకటవతేదీన శ్రీలంక పైజూనికదళ సిబ్బంది 18 పడవలమీద జరిపిన కాల్పులలో అనేకమంది తమిళులు మరణించారు. ఆ పడవలలోని వ్యక్తులు అయుధాలు, మందుగుండు సామగ్రిని కలిగి వున్నట్లు వారు ఆరోపించారు. గానవీధులలో విహరించే పైమానికదళాలకు పడవలలోని వస్తువులు ఎలా కనిపించాయనే ప్రశ్నకు వారు జవాబు ఇవ్వలేదు.

1977లో జరిగిన జాతి సంఘర్షణలలో అస్తులు కోల్పోయిన 300 తమిళకుటుంబాలు దోలార్, కెండ్ ప్రాంతాలలో శరణార్థులుగా ప్రవేశించి. ఆ ప్రాంతాలలో స్థిరనివాసాలు ఏర్పరచుకొని వ్యవసాయ వృత్తిని చేపట్టి వందలాది బంగారుధూపములను వ్యయ ప్రయాసలతో సాగులోకి తీసుకువచ్చారు.

గత అయిదుమాసాల కాలంలో ప్రభుత్వం సైనికదళాలతో ఆ ప్రాంత ప్రజలమీద దాడులు నిర్వహించి, వారి లక్షులను స్వాధీనం చేసుకొని సింహళీయులను బైటికి, సంఘ విద్రోహశక్తులకు ఆ ప్రాంతంలో స్థానంకల్పించింది.పరిణామంగా ఆ ప్రాంతంలోని తమిళులు ఇతర ప్రాంతాలకు తరలివెళ్ళడం తప్పనిసరి అయింది. ఆ విషయాలను బహిర్గతంచేయకుండా. శ్రీలంక ప్రభుత్వం తమిళులమీద అర్థరహిత మయిన ఆరోపణలు చేస్తున్నట్లు తమిళమోహన ఐక్యసంఘటన సెక్రటరీ-జనరల్ శ్రీ ఎ. అమృతలింగం వెల్లడించారు.

కొత్త నిబంధనలు

తమిళుల పౌరహక్కులను హరించివేసే మూడవ అత్యయిర నిబంధనలను డిసెంబరు ఒకటవ తేదీన శ్రీలంక ప్రభుత్వం జారీచేసింది. తమిళులు ఎక్కువగా వున్న ఉత్తరప్రాంతం "నిషేధిత", "రక్షిత" జోన్ లుగా విభజించబడ్డాయి, ఆ ప్రాంతాలలోని ప్రజలమీద అనేక ఆంక్షలు విధించడం జరిగింది.

ఉత్తర జిల్లాలోని "నిషేధిత" జోన్ నివాసులు అవసరాలను బట్టి ప్రజాధికారులు చేయవలసి వుంటుంది. "రక్షిత" జోన్ లోని ప్రజలు సహాయ పోలీసు సూపరింటెండెంట్ నుంచి లిఖితపూర్వక అనుమతిలేకుండా వాహనాలు కలిగివుండడం నిషేధించబడింది. ఆ ప్రాంతం నుంచి బహిష్కరించబడిన వ్యక్తులకు నిత్య ఎరిహారం చెల్లించబడుతుంది.

ఉత్తర ప్రాంత వాసులు ఎక్కడకువెళ్ళినా జాతీయ గుర్తింపుకార్డులను తప్పనిసరిగా కలిగివుండాలి. ఆ ప్రాంతంలో శాశ్వతిక నివాసాన్ని ఏర్పరచుకోదలచిన వ్యక్తులు, లేదా ఆ ప్రాంతంలోకి ప్రవేశించే వారు పోలీసుస్టేషనులో నమోదు చేసుకోవలసి వుంటుంది గృహాలలోని సభ్యులవివరాలను స్థానికులు పోలీసు అధికారులకు అందజేయాలి.

ఆ ప్రాంతాలలోని వాహనాలను అవసరమయ్యే పెట్రోలు, డీసెల్‌మానై సరఫరా చేయడం విషయంలో కూడా ప్రభుత్వం ఆంక్షలను విధించింది. కారులు, లారీలు, ప్రభుత్వఇనుపులు నిర్ణీతమార్గాలు, సమయాలలో మాత్రం నడపవలసి వుంటుంది.

[ఇంకావుంది]

—రావుల శ్రీరామచంద్రమూర్తి

యుద్ధకాండ

యామినీజాల పద్మనాభస్వామి

95 వ సర్గ

—: అపశకునాలు :—

తతో నష్టప్రభ స్సూర్యః దీప్తశ్చ తిమిరావృతః
ద్విధాచ్ఛ నదుర్ఘోరాశ్చ సంధ్యాలేప మేదినీ 43
పపాత రుధిరం దేవః వజ్రాణి స్తురగాః పపి
ధ్వజాగ్రేష్వపత ద్గృధ్రో పనేదుశ్చాశివం శివాః 44
సయుగం చాప్యుపర ద్వామం సర్వో బాహు రకంపత
విపర్యయం పదనంబాసీత్ కింది దప్రియత స్వనః 45

ఉత్తర ద్వారంలోంచి రావణుడు యుద్ధానికి బయలుదేరే సమయానికి సూర్యునిపై ప్రభ తప్పింది. దిక్కులు చీకట్లు క్రమ్ముకొన్నాయి. పక్షులు కర్కశరవంగా కూయసాగాయి. భూమి కంపించినట్టయింది. ఆకాశమంతా నెత్తురు కురిసింది. గుర్రాలు ఆరాలు, బెంబేలైన గ్రద్ద వాలింది. సర్కిలు అపుంగళ సూచనగా అరిచాయి, రావణునికి ఎడమకన్ను, ఎడమ భుజం అదిరాయి. సర్వం కంపిస్తూ మారింది.

తతో నిష్ట తతో యుద్ధే దరగ్రీవస్య రక్షసః
దణేజిహనశంసీని రూపాణ్యాసన్ జజ్ఞిరే 46

జయకాండలో అలా వస్తూన్న దశకంఠుడికి మరణ సూచనంగా అపశకునాలు ఇలా ఎదురయాయి,

అతరిక్ష త్పపాతోల్కా విద్యుత సమని విస్వనా
వినేదురకిలా గృధ్రా వాయుశైరసనాదితాః 47

అంతరిక్షం లోంచి అపశకునాలు బాలవేమా అన్నట్టు పిడుగుపడ్డట్టు భయంకర ధ్వనితో ఆకాశంమీంచి ఉల్కా తెగిపడింది. గ్రద్దలూ,కాకులూ కలిసి రాబందులు కూయసాగాయి.

ఏతానచింతయన్ ఘోరానుత్పాతాన్ సముపస్థితాన్
నిర్యయౌ రావణో మోహాదర్థార్థీ కాలచోదితః 48

ఆ విపరీత శకునాలు ఘోరమైనవి. అపాయ సూచకములును. తెలిసి కూడా రావణుడు వాటిని లక్షించే మతిలేక యుద్ధానికే తలపడ్డాడు. కాల ప్రభావానికి ఎంత వాడున్నూ కట్టుబడి ఉండవలసిందే. అదికాక నేను జయిస్తాను— అనే భ్రాంతి కూడా కలిగింది ఆ సమయాన రావణుడికి.....

[సశేషం]

వార్తా కదంబం

రాష్ట్రంలో సీట్ల సర్దుబాటు

ఆంధ్రప్రదేశ్‌లో మిత్ర పక్షాలుగా వర్ణింపబడుతున్న రాజకీయ పక్షాలు — భారత కమ్యూనిస్టు, భారతీయ జనతా, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు, జనతా పార్టీలు — అధికారంలో వున్న తెలుగుదేశానికి చాలా సన్నిహితంగా వుంటున్నాయంటే అతిశయోక్తి కాదు. భారతదేశంలో నే కాదు, ప్రపంచంలో ఎక్కడయినా రాజకీయాలు వింతన్నీహాలకి దారితీస్తూ వుంటాయి. రాజకీయాలు అంటే అధికారం కోసం లేదా అధికారంతో సాన్నిహిత్యం కోసం జరిగే ప్రయత్నాలే అని కూడా అనుకోవచ్చు. సిద్ధాంతాలూ, విశ్వాసాలూ ఎలాగ వున్నప్పటికీ ఒక పక్క భా. జ. పా. మరొక పక్క భా. మా. క. పా ఆంధ్రప్రదేశ్‌లో ఒకే వయిపు పుండగలుగుతున్నాయంటే ఆ రాజకీయ పక్షాల నాయకులు తెలుగుదేశం నాయకుడు శ్రీ రామారావు యిచ్చే సహాయానికి ఎంత విలువ యిస్తున్నారో ఊహించవచ్చు. పోయిన ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో శ్రీ రామారావుని అప్పటి గవర్నర్ శ్రీ రామలాల్ అక్రమంగా తొలగించినప్పుడు భా. జ. పా. మొదలయిన పార్టీలు జన సామాన్యంలో చెప్పుకోతగిన సంచలనాన్ని తీసుకువచ్చాయి. డిసెంబర్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో కూడా ఈ మిత్రపక్షాల వారు తెలుగుదేశంతో కలసి. కాంగ్రెస్ (ఐ) ని బాగానే ఓడించగలిగారు. త్వరలోనే శాసనసభ ఎన్నికలు జరుగుతాయి. దేశమంతటా చలనచిత్ర నటీనటులు రాజకీయాలలో సయితం బాగా రాణించగలరని తెలిసిపోయింది శ్రీయుతులు వాజ్‌పేయీ, బసవపున్నయ్య,రాజేశ్వర రావు,చంద్రశేఖర్ ఇత్యాదినాయకులు ఆంధ్రప్రదేశ్‌లోతమరాజకీయ పక్షాలకి శ్రీ రామారావు సహాయం లేకపోతే భవిష్యత్తు లేదని భావించడం సహజం. గతంలో తాము శ్రీ రామారావుకి చేసిన సహాయానికి ప్రతిఫలంగా ఆయన శాసన సభ ఎన్నికలలో తమకి తగినన్ని స్థానాలు కేటాయించాలని వారు కోరటమూ సహజమే. అయితే వెలువడుతున్న వార్తలను పట్టి, సీట్ల కేటాయింపు విషయంలో వొప్పందాలు అంత తేలికగా కుదరటం లేదని గ్రహించవచ్చు. తమిళనాడులో, ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర నటులకివున్న పేరు మామూలు రాజకీయ నాయకులకి వుండదని జరిగినదంతా తెలుపుతూనే వుంది. శ్రీమతి వైజయంతిమాల, శ్రీయుతులు అమితాబ్‌బచన్, సునీల్‌దత్‌లు శ్రీ రాజీవ్ గాంధి నాయకత్వం వహించే కాంగ్రెస్ (ఐ) పక్షాన పోటీ చేసి శ్రీయుతులు సెలియన్, బహుగుణ, జతమలానీలని ఓడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మిత్ర పక్షాల నాయకులు శ్రీ రామారావు నాయకత్వం వహించే తెలుగుదేశానికి మద్దతుయిచ్చి వీలయినన్ని స్థానాలు సంపాదించుకుందామని చూస్తున్నారు. వారి బేరాలు వారు ఆశించే ఫలితాలు తీసుకురాకపోవటంలో ఆశ్చర్యం లేదు. ఇదంతా కొన్ని ఆలోచనలని రేకెత్తించేట్లుగా వుంటోంది. సిద్ధాంతాలకీ, విశ్వాసాలకీవున్న బలంకన్నా కొందరువ్యక్తులపట్ల జనంలోవున్న వ్యామోహానికే ఎక్కువ బలం వుందని అనుకోక తప్పటం లేదు. ఈ వాస్తవాన్ని గుర్తించకావచ్చు శ్రీ రామారావుతో మైత్రి పెంచుకుంటున్న రాజకీయ పక్షాల నాయకులు రాజీలకి సిద్ధం అవుతున్నారన్న వార్తలు వెలువడుతున్నాయి. తమిళనాడులో అన్నా ద్రవిడ మున్నేత్ర కళగంతో ఒప్పందం చేసుకుని కాంగ్రెస్ (ఐ) వారు ఆ రాష్ట్రంలో కూడా తమ బలాన్ని మించిన స్థానాలని సంపాదించుకోగలుగుతున్నారు. ఇంతదాకా పోలికలు బాగానే వుంటాయి కాని కాంగ్రెసు (ఐ) పార్టీకి లోక్‌సభలో నాలుగు వందల పయిన స్థానాలు వుంటే, భారతీయ జనతా పార్టీకి రెండూ, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి ఇరవై రెండూ, భారత కమ్యూనిస్టు పార్టీకి ఆరు, జనతా పార్టీకి పది స్థానాలు మాత్రమే వున్నాయి. తెలుగుదేశానికి ఇరవై ఎనిమిది వున్నాయి.

ఆటపాకలో సేవా శిబిరము

కైకలూరు, జనవరి 15 : ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంధ్ర సేవా విభాగం ప్రత్యేక శిబిరం ఆటపాక గ్రామంలో నిర్వహించారు. 50 మంది విద్యార్థులు వాలంటీర్లుగా పాల్గొనే ఈ శిబిరాన్ని కైకలూరు సమితి అధ్యక్షులు శ్రీ ఎర్నేని రాజా రావువందర్ ప్రారంభించారు. సభకు శ్రీ కమ్మిలి విఠల్ (ఎం.ఎల్.సి) అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆర్. అప్పలరాజు శిబిరం ముఖ్య ఆశయాలపై ప్రసంగించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ కె.ఎస్.ఎన్.కృష్ణ ఆధ్వర్యం వహించారు.

ఆటపాక సర్పంచ్ అధ్యక్షులు శ్రీ బండి వెంకటస్వామి ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ వై. వి. సూర్యనారాయణరావు శిబిరానికి సహకరించారు.

రేలంగిలో ఉచిత నేత్రచికిత్సా శిబిరం

అత్తిలి, జనవరి 15 : అత్తిలి సమీపంలోని రేలంగి గ్రామంలో శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సాశిబిరం నిర్వహించబడింది.

130మంది శ్రీ షుడుషులను పరీక్షచేసి 21 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేశారు. డాక్టరుడు శ్రీయుతులు జె. వెంకట్రావు, వి శ్రీనివాసరావు, జె. రామచంద్రరావు ఆపరేషన్‌లు చేశారు. ఆపరేషన్‌లు అవసరంలేని వారికి మందులు ఇవ్వడం జరిగింది. కళ్ళజోళ్లకూడా పంపిణీ చేశారు. యింద్రేశ్వరరావు ఆధ్వర్యంలో రేలంగి శాఖవారు ఈ కార్యక్రమం నిర్వహించారు

అత్తిలిరోడ్ల అధ్వాన్న స్థితి

అత్తిలిలోని రోడ్లులో చాలా అధ్వన్న స్థితిలో వున్నాయి. చాలాకాలంగా రోడ్లు వేయకపోవడంవల్ల గతంలో వరదలు వచ్చినతర్వాత ఇంతవరకూ రోడ్లు వెయ్యకపోవడంవల్ల రోడ్లన్నీ పాడై పోయాయి. వెంటనే రోడ్లు వెయ్యాలని గ్రామప్రజలు మెరపెట్టుకుంటున్నారు.

అత్తిలిలో వ్యక్తి మృతిపై పోలీసుల దర్యాప్తు

అత్తిలి జనవరి 15: అత్తిలికి చెందిన ఆనుపోజు నాగేశ్వర్రావు(27) అనుమానాస్పద స్థితిలో మరణించారని ఆతని భార్య ఫిర్యాదు చెయ్యంలో మృతిచెందిన మూడు రోజులకు తిణుకు తాలూకా మెజిస్ట్రేట్. తానిల్లాడు శ్రీ మహ్మద్ వస్తాన్ వలీ సమక్షంలో, పోలీసుల అధ్వర్యంలో శవాన్ని వెలికి తీసి శవపంచాయితీ జరిపారు.

వడ్రంగిగా పనిచేసే నాగేశ్వర్రావు ఒక షాపులో పనిచేస్తున్నాడు. ఈ నెల 5 ఉదయం పనిలోవుండగా గుండెనొప్పి రావడంతో స్థానిక ప్రవేటు ఆసుపత్రి తీసుకువెళ్ళినా వైద్య సహాయం పొందకుండానే మృతి చెందాడని తెలిపింది. మృతి చెందిన నాగేశ్వర్రావుని తల్లిదండ్రులు. భార్య సమక్షంలో విశ్వబ్రాహ్మణ కులాచార ప్రకారం దహనం చేశారు. అయితే మృతిని భార్య శ్రీమతి నాగ సుబ్బాయమ్మ తన భర్త మరణం అనుమానాస్పదమని. దర్యాప్తు జరపాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యడంతో శవ పంచాయితీ జరిపారు.

నాగేశ్వర్రావు యువకుడై నా చాలాకాలం నుంచి అనారోగ్యంతోఉండున్నాడని గ్రామ ప్రజలు కొందరు చెప్పారు. గుండెనొప్పి మూలంగా మృతి చెందాడని మృతుని తల్లిదండ్రులు తదుపు చెప్పినట్లు తానిల్లాడ్డార్ చెప్పారు. 5వ తేదీన మృతి చెందిన నాగేశ్వర్రావు విషయం అత్తిలిలో సంచలనం కలిగించింది. (క)

ఎన్. టి. ఆర్. యువసేన

విజయవాడ, జనవరి 15 : విజయవాడ పడమటి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే కృషిలో భాగంగా ఎన్. టి. ఆర్. యువసేన ఏర్పడింది. దీనికి అధ్యక్షులుగా శ్రీ ఎం. డి. పరిడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. శేషరావు బాదరి. కోశాధికారిగా శ్రీ డి. నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

శ్రీ దాయిన కనకరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. పెందుర్తి నియోజక వర్గం తెలుగుయువత నాయకుడు శ్రీ అదారి శివప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సర్కారు తోట చెరువు గుడిసెల వ్యవహారం : శ్రీ కావూరికి విజ్ఞప్తి

బందరు, జనవరి 15 : ఆంగ్లేయుల పాలనలో 1819లో సర్కారు తోటలోని 7 ఎకరాల రజకుల వృత్తి దరువుకు కేటాయించారు. అయితే గత 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతం రకరకాల దురాక్రమణలకు గురి కావడుతుండగా. ప్రభుత్వానికి ఫిర్యాదులు పంపుతున్నా పరిణతం లేకపోయింది. పోయిన స్థలం పోగా 8 నెలల క్రింద డు. 8 వేలు బడ్డుతో గుంటలు అతికట్టడంతో పూడ్చుకుని 25 కుటుంబాలు గుడిసెలు వేసుకుని యున్నారని, అయితే స్థానిక అధికారులు ఈ గుడిసెలు పీకించేందుకు పథకం వేయగా. కాంగ్రెసు ఎం. ఎల్. సి. శ్రీ సూదాబత్తుల నాగేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ శ్రీ పేర్ని కృష్ణమూర్తి. సమితి అధ్యక్షులు శ్రీ చిలుకూరి వీరాస్వామి. మా గుడిసె వాసులకు అండగా వుండటం. ఆ తదువాత హైకోర్టు నుండి స్టే ఉత్తర్వు తేవటం జరిగింది. ఈ విషయంలో తాము మా గుడిసె వాసులకు పట్టాలు యిప్పించవలసినదిగా కోరుచుంటున్నామని. ఎం. పి. శ్రీ సాంబశివరావుకు వినతిపత్రం అందచేశారు. జిల్లా రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉప్పరెల్లి వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి సి. హెచ్. పెదమాస్టు. అధ్యక్షులు శ్రీ పి. సుధాకర్ దీనిపై సంతకాలు చేశారు. (వి)

అమృతలూరులో నేత్రచికిత్సా శిబిరం

తెనాలి, జనవరి 15 : ఇప్పటికి సమీపాన గల అమృతలూరు గ్రామంలో తెనాలి రామలింగేశ్వరపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన ఉచిత నేత్ర వైద్య చికిత్సా శిబిరం ప్రారంభించబడింది

నాటి సమావేశానికి లయన్ వి.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ యస్. యస్. జహీర్ అహ్మదులను సభికులకు పరిచయంచేశారు

క్లబ్ అధ్యక్షులు శ్రీ యం.డి తామ్ జార్జ్ అమృతలూరు పంచాయితి సమితి వి డి వో. శ్రీ పాపిరెడ్డి. గ్రామపంచాయితి అధ్యక్షులు శ్రీ రావర్ల రామమోహనరావులు ప్రసంగించారు.

నాటి కార్యక్రమానికి హాజరైన 700 మంది గుంటూరు కుగ్లర్‌హాస్పటల్ డాక్టర్లు శ్రీ ఆర్ వేణుగోపాల్ శ్రీ బి.ప్రసాదరావులు పరీక్షలు చేశారు.

ఈ కార్యక్రమానికి అస్ట్రేలియాకు చెందిన శ్రీ అంబ్రుకిక్లైన్, ఇంగ్లండుకు చెందిన మార్గరేట్ సేర్స్, హాలెండుకు చెందిన తెతెయులాంగెర్ సెట్లు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసారు (క)

గడ్డివామి తగులబెట్టిన దెవరో ?

తెనాలి, జనవరి 15 : అమృతలూరుకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు 3 యకరముల గడ్డివామిలో 15బస్తాల ధాన్యం తె. దే. కార్యకర్తలు తగులబెట్టారని పత్రికలలో వచ్చిన వార్తను గ్రామ తె. దే. కార్యకర్తలు ఖండించారు.

పై దహనకాండకు తాము దాధ్యులమని వామని అలాంటి నీచ కార్యక్రమాలు తమ పార్టీ ప్రోత్సహించదని, వాటు తెలిపారు.

వ్యక్తిగత విరోధాల నాధారంగా రాబోయే ఎన్నికలలో పార్టీ ప్రచారం కొరకు తమను కించపరచే ప్రకటనలు ఇస్తున్నట్లు శ్రీయుతులు. కె. సుబ్బారావు. ఆర్. ప్రభాకర్. వి.అరవిందబాబు, కె.మాధవరావులు తెలిపారు. (క)

విద్యుత్ నోచుకోని గ్రామాలు

అవనిగడ్డ, జనవరి 15 : యిక్కడకు 4 కి. మీ దూరంలో వున్న ఉత్తర చిరువొల్లంక, పెద్దమర్రి, లంక గ్రామాలకు రెండు పంచాయతీలున్నా. యిక్కడి గృహాలవారు విద్యుత్‌కు ఈనాటికీ నోచుకోలేదని. గ్రామాలలో వీధి దీపాలకు స్తంభాలువేసి. దీపాలువేయాలన్న విషయం ప్రభుత్వం గుర్తించటం జరగలేదని గత 3 సంవత్సరాలుగా ఎన్నో విజ్ఞప్తులు ప్రభుత్వానికి, విద్యుత్ శాఖకు పంపుకుంటున్నా ఆలకించే నాధుడు లగుపించటం లేదని సీనియర్ కాంగ్రెసువాది శ్రీ రెడ్రపుత నరసింహారావు ఆరోపించారు.

ప్రభుత్వం చేసే ప్రకటనలు- అంతా జరిగిపోతున్నట్లే వుంటుందే గాని ఆచరణలో అంతా శూన్యంగా వుందని, యింకా ఎంత కాలానికి విద్యుత్ వచ్చేందుకు మోక్షం కల్గుతుందో తెలియటంలేదని' శ్రీ నరసింహారావు అన్నారు. (వి)

బందరు స్థానానికి తె. దే. అభ్యర్థిగా సందమూరి జయకృష్ణ ?

బందరు, జనవరి 15: బందరు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ సందమూరి జయకృష్ణపేరును ఏకగ్రీవంగా రాష్ట్ర పార్టీకి, ముఖ్యమంత్రికి సిఫారుసు చేస్తూ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువసేన. కార్యవర్గాలు సంయుక్తంగా సమావేశం జరిపి తీర్మానించాయి.

తీర్మాన ప్రతులను రాష్ట్ర పార్టీకి ముఖ్యమంత్రికి పంపినట్లు సమావేశానికి అధ్యక్షత వహించిన నియోజకవర్గం పార్టీ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి గోపీచంద్ పత్రికల వారికి వివరిస్తూ తెలిపారు. బందరు పట్టణ అభివృద్ధికి కృషి చేయగల యువకుడు. ఉత్సాహవంతుడు. సమర్థుడుగా శ్రీ జయకృష్ణను సమావేశం స్వీకరించిస్తోందని చెప్పారు [వి]

45 మాసాలుగా జీతాలు రాని ఉపాధ్యాయులు

విజయవాడ, జనవరి 15 కృష్ణాజిల్లా పరిషత్ యాజమాన్యంలోని దాదాపు వంద మంది ఉపాధ్యాయులకు నాలుగైదు మాసాలుగా జీతాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా పరిషత్ గిల్డు అధ్యక్షులు శ్రీ లోటూరి అప్పారావు వర్మ తెలియచేశారు.

పరిషత్‌లో గల అన్ ఎయిడెడ్ పోస్టులన్నిటినీ ఎయిడెడ్ పోస్టులుగా మార్చాలని. సకాలంలో జీతాలు అందేట్లు చూడాలని ఆయన కోరారు

ఈడ్పుగల్లులో ఎస్.ఎస్.ఎస్ శిబిరం

విజయవాడ, జనవరి 15. కాశీబాబా కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరాన్ని ఈడ్పుగల్లు గ్రామంలో కోటి అర్జి నేర్ శ్రీ కె. హనుమంతరావు ప్రారంభించారు. సభకు ప్రిన్సిపాల్ శ్రీ ప్రకాశరావు అధ్యక్షత వహించారు. ప్రోగ్రాం ఆఫీసరు శ్రీ అలంకారరావు శిబిర ప్రాముఖ్యాన్ని వివరించారు. సర్పంచ్ శ్రీ దాస్ విజయకుమార్. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ జనార్దనరావు ప్రభృతులు ప్రసంగించారు, శ్రీ పి. శివన్నారాయణ వర్తలను పరిచయంచేసారు. శ్రీ ఎం. సూర్యకుమార్ వందన సమర్పణ చేసారు.

కాకినాడ ఎ. పి. ఎస్. పి. పటాలానికి సైకిళ్ళు పంపిణీ

కాకినాడ, జనవరి 15 : కాకినాడ పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ జ్యోతుల సీతారామమూర్తి ఎ. పి. ఎస్. పి. కి చెందిన మూడవ పటాలానికి ఈ 10 న ఇక్కడి ఎ. పి. ఎస్. పి. మైదానంలో 100 హెచ్చ్‌క్యూటెడ్ సైకిళ్ళను పంపిణీ చేశారు. ఎ.పి.ఎస్.పి.మైదానంవున్నరమణయ్యపేట గ్రామంలోకూడా మాస్టర్ ప్లాన్‌లో కలిసి వున్నదని ఆయన అన్నారు. పాడలకు కానలసిన అనేక సౌకర్యాలను కలుగజేస్తూ, త్వరలో పురపాలక సంఘం తన పరిధిని రమణయ్యపేట వరకు విస్తరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎ. పి. ఎస్. పి. కి చెందిన కొంతమంది అభ్యర్థులకు మూడవనగరం ఆంధ్రాద్యాంకు ఋణసౌకర్యాన్ని కలుగజేసినందుకు ఆంధ్రాంకుకాకు ఆయన అభినందించారు. ఋణ వాయిదాలను సక్రమంగా చెల్లించాలని ఆయన వారికి విజ్ఞప్తిచేశారు. ఋణాల ఏర్పాట్లను చొరవ తీసుకున్న శ్రీ బి.రామమూర్తి చైర్మన్ అభినందించారు.

ఆంధ్రా బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీ ఎ. వెంకటాద్రి అధ్యక్షత వహించారు. మునిసిపల్ కౌన్సిలరు శ్రీ వి. సూర్యనారాయణచేసిన సూచనలను ఆయన అంగీకరిస్తూ. మహిళలు కుట్టు మిషన్లు కొనుగోలు చేసుకునేందుకు ఋణ సహాయాన్ని అందిస్తామని హామీ యిచ్చారు. శ్రీ బి. రామమూర్తి (కమెంటెంటు) స్వాగతం పలికారు. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద మొదటి వాయిదా ఋణంగా 100సైకిళ్ళను పంపిణీచేసినందుకు బ్యాంకు అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పారిశ్రామిక ఆర్థిక సంస్థ 200 మోపెడ్లు యివ్వటానికి అంగీకరించిందని కూడా ఆయన తెలిపారు. శ్రీ గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు. (క)

రాజీనామా చేసే ప్రశ్నే లేదు : శ్రీ కాటూరి

నరసరావుపేట జనవరి 15 : నరసరావు పేట పార్లమెంటరీ నియోజకవర్గ సభ్యుడు మంత్రి శ్రీ కాటూరి నారాయణస్వామి తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేసి బి. జె. పి. నాయకులు శ్రీ వాజపాయికి సీటు యిచ్చునట్లు ఒక దినపత్రికలో ప్రచురితమైన వార్తను (ఆంధ్రపత్రిక రాదు) గూర్చి యీ విధంగా ప్రకటించారు. శ్రీ నారాయణస్వామి "తనకు అవార్డును గురించిఏమియు తెలియదని. తాను రాజీనామా చేసే ప్రశ్నలేదని స్వయంగా చెప్పారు. నేను పార్టీ ఆదేశాన్ని సారం పనిచేస్తానని. యీ హామీగానించి నాకు తెలియదని స్పష్టంగా చెప్పాడం ఆయన యిచ్చినట్టగా ఏదు సంగతం వాస్తవానికి విన్న ప్రాంతపు ప్రారంభోత్సవానికి వచ్చారు. (వి)

శ్రీ లలితానగర్ అభివృద్ధి కమిటీ

విజయవాడ, జనవరి 15 : శ్రీ లలితానగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా శ్రీ వి. మధుసూదనరావు గౌరవాధ్యక్షులుగా శ్రీ టి. వి. ఎస్. ప్రసాదరావు. కార్యదర్శిగా శ్రీ దాసుపాటి రామకృష్ణ. కోశాధికారిగా శ్రీ డి. నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

పా. రంగాకు అభినందన

విజయవాడ, జనవరి 15 : పార్లమెంటు సభ్యులు అధ్యక్ష ఎన్. టి. రంగా 65 వ జన్మదినోత్సవం సందర్భంగా ఇక్కడ అభినందన సభ జరిగింది. శ్రీ మహ్మద్ యాసిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్వశ్రీ సజ్జాకోటి సూర్యప్రకాశరావు. బందాడు వెంకటేశ్వరరావు, ఎ. కె. అన్వర్, వి. [illegible]రావు, కె. కన్నయ్య. ఎం. కాంతారావు ప్రభృతులు పాల్గొన్నారు.

దినఫలం

16-1-1985 బుధవారం — శక॥ సం॥ 1906 - పుష్యం - 26

* మేషం : కులపెద్దలనో, సహాయం చేసినవారినో సంస్మరించుకొనటం, సభా కార్యక్రమంలో: దైవారాధనలందో పాల్గొనటం సంభవం.
* వృషభం : మాటకు విలువ పెరుగుతుంది. మీ ఆలోచనలు నలుగురలో మెప్పుపొందనున్నవి. సుప్రసిద్ధులతో పరిచయం ఏర్పడుతుంది, రాజకీయంగా ఉత్తమ ఫలదాయకం.
* మిథునం : సాహితీ మార్గానన మీకు అనుకూలత చేకూరుతుంది. రాజకీయ వ్యవహారాలందు చొరవ చెప్పదగిన అంశం. చుట్టుప్రక్కలవారితో గొడవ రాకుండా చూచుకోవాలి.
* కర్కాటకం : వ్యవహారరీత్యా మేలైన దినం. ఏనాడో చేతికిఅందవలసిన ద్రవ్యం అందటం గమనార్హం. వ్యాపార నిమిత్తమో, కళ

గ్రంథసమీక్ష

మబ్బుల్లో నక్షత్రాలు

కె. సరోజ. విశ్వసాహితి అనుబంధ ప్రచురణ. వికింద్రాబాదు. వెల 8-00.

ఇందులోని 94 పేజీలలో 12 కథలున్నాయి. కథలన్ని చాలా వేగంగాను, ఉద్వేగంగానూ వున్నాయి. ఇతి వృత్తాలు దాదాపు శ్రీ సానుభూతికి దారి తీసేవే. పుట్టింటి అండ వున్న పన్నెండో కథలో నమ్మిన భర్త పెట్టే బాధలు భరిస్తూ అతని కోర్కె మేరకు ఉద్యోగం చేస్తూ అకాల మరణానికి గురవుతుంది. మొదటి కథ అదుంపరిలిపోయిందిలో అదుంధతిస్వేచ్ఛ కోసం గోపిరాంతో లేచిపోయి, వేశ్యగా మారి, వేశ్య మాతగా స్థిరపడి, చో ప్రమాదంలో చనిపోయే ముందు భర్త భక్తవత్సల ని కోవుత్తరం రాసి అందులో "మీరు నాలాగ వెళ్ళిపోయి తిరిగి యింటికి చేరుకున్న కుటుంబ సభ్యులు, సంఘం, చివరికి నను కూడ మీకు ఆనంద నీరాజనాలతో స్వాగతం చెప్పటం జరిగేది... కాని... నేను స్త్రీని...అంటూ ముగిస్తుంది.

అన్ని కథలలోనూ ఇదివృత్తం చక్కగా వుంది. కథనం చాలా చదువుగా వుంది. కథను నేరుగా చెప్పడం వల్ల కథలన్నీ చాలా చిన్నవిగానూ, పొట్టిగానూ వున్నాయి.

-ఫాలాక్షుడు

సత్యదర్శనము

కరుటూరి సత్యనారాయణ. వెల: రు. 20 లు. ప్రతులకు : 'పద్మప్రభాస' 25.7-9/1 వేలూరి వారి వీధి. జయకృష్ణ పురం. రాజమహేంద్రవరం — 533105.

కరుటూరి వారు మంచి కవిత్వం రాయటంలో మంచి పేరున్నవారు. తిక్కనరచిత. ఆప్రసిద్ధి మొదలైన వారి కావ్యాలు వారి కవితా మహత్తును తెలియ చెప్పేవి. కీర్తి మీద ప్రాపగాండా మీద కాంక్షలేని కవులు ఎవరయినా ఉంటే ఆ వరుసలో కరుటూరి వాడు ముందుంటాడు.

సత్యదర్శనం అనే కావ్యం రామాయణ కథా పట్టానికి సంబంధించినది. రామ కథను ఇప్పటికి ఎందరో తెలింగించారు. ఇది అనువాదం కాదు. స్వతంత్ర రచన. అందరికీ తెలిసినకథనే కొత్త ఊహలో కొత్త కల్పనలో రాయటం ఇందలి ఇతివృత్తం. తీసికొన్న కథాశిశం చాల చిన్నది. కైక పాత్ర చిత్రీకరణ ఈ కావ్యానికి అయువు పట్టు. కైక దుర్మార్గురాలిగా, రాముణ్ణి తన స్వార్థంతో అక్రమంగా అడవులకు పంపిందనే భావం లోకంలో ప్రచారంపై ఉంది. దానికి విరుద్ధంగా కైకను పవిత్రురాలిగా, దైవకార్యమును జరిపించుటకు ఉద్దిష్టమైన పాత్రగా కరుటూరి వాడు ఆ పాత్రను తీర్చిదిద్దాడు.

శ్రీరామ పట్టాభిషేక సన్నాహంలో అరంభమైన ఈ కావ్యం విరిద్వాజుని బోధతో ముగుస్తుంది. అయా ఘట్టాలో కథను నడిపించిన తీరు. పద్య రచనా పంచిధానం విద్వల్లోకం మెచ్చదగినదిగా ఉండటం ఈ కావ్య లక్షణం.

భరతుడు తల్లి మీద కోపగించినపుడు కైక తన అంతర్యాన్ని భరతునికి చెప్పే తీరును కవిగాడు ఎంతో ఉదాత్తంగాను, ఉచితంగాను భీర్చిదిద్దారు.

"బాకున్ రాముని పైని ప్రీతి గలుగన్
నా తండ్రి నేనేమియున్
పాకున్ చెప్పెదన ప్రవాసమును మే
సంచేదో సేయంగలే
దేకైలాటిముగాని పింపదేవరెన్
హింసించు ధ్యేయమ్ములో
దే కార్పణ్యము గోవరింపదెచటన్
హేయమ్ము కాదెమ్మెయిన్ "
"మానవేంద్రునిమృతి మౌనిశాపమ్మును
దప్పింపనెవరి తరము కాదు
పుత్రి శోకము కాద పుత్రి విధోగమ్ము
కారణమ్ము గరాజు....."

కాలదర్శం చెందేటట్లు చెయ్యటం కైకతన బాధ్యతగా స్వీకరించింది. తిరుతడికి సత్య దర్శనం కరువాత భరద్వాజుడు కూడా కలగజేస్తాడు.

ఈ కావ్యానికి దివాకర్లవారు మంచి పీఠిక రాశారు. మధునా పంతులవారికి ఈ కావ్యం అంకితం అవ్వటం వారి మైత్రికి నిదర్శనం కరుటూరి వాడు ముందు ముందు వారి కావ్యరచనలో ఇంకా మహత్తర కావ్యాలు అందిస్తారని అశింపవచ్చు.

పు ష్ప మి.

బాపూజీ జీవిత పరిశీలన

కూర్పు-దుంపుంచిరి వెంకటప్పయ్య వెం-రు 10. ప్రచురణ-గాంధి సాహిత్య వాద పుస్తకమాల (మచగార్డెన్స్) మొగల్‌రాజపురం, విజయవాడ-10

362 పుటలున్న ముప్పటయిన ఈ గ్రంథం దరి అధికమయిన కారణాల గ్రంథలయాలలోనూ, విద్యాసంస్థలలోని వివరణ గ్రంథసంపుటిలో మాత్రమే చోటు చేసుకొనగలదనిపించుచుంది. ఈ గ్రంథకర్త ఇంతవరకు పది గ్రంథాలు ప్రచురించి మరి మూడు గ్రంథాలను ప్రచురించనున్నారు దాపూజీ జీవితసంగ్రహము. అంతరానివారంటే మహాపేమ. అందేడ్కర్-దాపూజీ అనువారికి ఉపకారిమ వంటి ఎనుబది నాలుగు జీవితపుట్టాలు. అంబేద్కర్. అమెరికాలోని పత్రికలు. నికెంటు..టోరెన్ జి.అలెగ్జాండర్(ఇండస్) వంటి 142 మంది ప్రముఖుల అభిప్రాయాలుగా ఈ గ్రంథాన్ని విభజించారు. అయితే మరి హింస-అహింస(79) హృదయ పూర్వక నమస్కారం.(80) హృదయోద్దేశ (81). బాపూజీ అనుభవాలు (82). బాపూజీ ఉత్తరాలు(83) బాపూజీకి మిక్కిలి ప్రియమైన ప్రార్థన (84) అనే శీర్షికలను జీవిత పుట్టాలలో చేర్చడం అంత సబబుగా లేదు. మహాత్మాగాంధి జీవితం గురించి సిద్ధాంతాలను గురించి వస్తునిష్ఠంగా అనుశీలన జరిగిన గ్రంథం తెలుగులో ఇంతవరకూ రాలేదు. సత్యం, అహింసలను గురించి పరికట్టు రాశ్యవలె గాంధీ మార్గీయులు ప్రాస్తున్నారే కాని వాటిని లోతుగా అనుశీలించడం లేదు. అంటరానివారంటే మహాప్రేమ గాంధీకి అని వ్రాసినంతమాత్రాన సరిపోదు. గాంధి సిద్ధాంతానికి న్యాయం చేసినట్లవుతుందా? హరిజనులను దేవాలయాలలోకి రానిచ్చినంత మాత్రాననే హరిజనుల సమస్యలు పరిష్కారమవుతాయా? ఈ అంశం గురించి అంబేద్కర్ స్వయంగా గాంధీజీతో వాదించిన సంగతి విస్మరించరాదు. ఇటువంటి మౌలికాంశాలకేమిగాని గాంధీజీ జీవిత విశేషాలను, గాంధి గురించి ప్రముఖుల అభిప్రాయాలను ఈ గ్రంథంలో రచయిత చక్కగా కూర్చారు చిన్నపిల్లలకు కూడా అర్థమయ్యే భావలో వ్రాయడమే గాకుండా పెద్దలనూ, పిల్లలనూ అలరించే గాంధీ జీవిత పుట్టాలను పరిచయం చేసే బొమ్మలనుకూడా యీ గ్రంథంలో చేర్చారు. జిజ్ఞాసచేయగలవారిందరూ ఎప్పుడూ విద్యార్థులేనని గాంధీజీ చెప్పినమాట కొత్తదికాక పోవచ్చుగానీ నిరర్థకమయినది మాత్రం కాదు. "నిత్యమైన పరిశోధన అపారమైన ఆనందాన్నిస్తుంది." "హింస సత్యాన్ని దాచివేస్తుంది." ఇతరులు చేసిన తప్పుకు గాను తనను శిక్షించుకొనటంలో ఎంత ఆనందం ఉంటుందో!! అహింస కంటె సత్యం ద్వారానే ఎక్కువఫలం సమకూరుతుంది, సత్యాన్ని నిజజీవితంలో అనుదినం పరచడానికి అహింస ఒక సాధనం మాత్రమే! గాంధీ తనవంతు కర్తవ్యం తాను నెరవేర్చాడు. మరి ఆయన సత్య ప్రజ్ఞాన్ని మనలో ఎంతమంది పాటించగలరు? అలాగే గాంధీ దృష్టిలోని "రాముడు" ఎంతమంది అర్థం అయినారు? కులవృత్తులను ఇప్పుడు ఎవరు చేస్తున్నారు. అయితే గాంధీజీ చెప్పినట్లు కులవృత్తులను మనం వదిలివేశామా? ఇటువంటి ఉపయోగకరమైన, ఆలోచింపచేసే పెక్కు అంశాలున్న మంచి గ్రంథాలలో ఇదొకటి.

శివానందలహరి

రచయిత - కలువకొలను సదానంద: వెల రు. 12-00: ప్రతులకు-కలువకొలను సదానంద, పాకాల-517117 చిత్తూరు జిల్లా శివపార్వతులు, హిమాసురుడు, అంధకాసురుడు, త్రిపుర సంహారం, కుంభకర్ణుడు, విదుర్పురాలు, శంఖచూడుడు, క్షీరసాగర మథనం తస్మాసురుడు, దక్ష, దూషణాసురుడు, ఉపమన్యుడు, కృష్ణుని తపస్సు ఉపమన్యుణియం, కాశీ మహాత్మ్యం, కాలభైరవుడు, ప్రకృతి మహాత్మ్యం భర్తృహరణ, రామాయణం, భీమాసురుణి వంటి 31 కథలున్నాయి ఈ శివానందలహరిలో. తెలుగు పురాణాలతో అంతో యింతో పరిచయం వున్నవారికి తెలిసిన కథలూ వున్నాయి. శివానందలహరిలో భాగాలుగా భర్తృహరణ, రామాయణం వంటి కథలను గురించి తెలుసుకోవలసిన భాగాలూ ఉన్నాయి. ఇవన్నీ పుక్కిటి పురాణ కథలు కావు కల్పించి లేదా పూహించి వ్రాసిన కథలు కావు మరణాతి స్వరూప సంప్రదాయాలను తీర్చిదిద్దిన అంశాలున్న కథలివి. ఈ కథల కంటే వీటిని వ్రాసిన తీరు ప్రశంసనీయంగా వున్నది. తెలిసిన కథలనే చదువుతున్న చెప్పుకోవలికాని అసభూతి కలుగుతుంది. బ్రహ్మ విష్ణు శివుల కంటే పరాశక్తి గొప్పదన్న అసభూతి కలుగుతుంది. ఒక్కసారిగా కాక సోపానాల మీద నుంచి నడుస్తున్నట్టు ఒక్కొక్క కథనే తీరికగా చదివి మననం చేయుచుంటే కలిగే అనుభూతి శివప్రకృతి అభేద్యభావానుభూతి "అద్వయతాదాలేని విశ్వాసాన్ని మధ్యగా అనంతమైన ప్రకాశం సృష్టికి పూర్వం వుండేదట" ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీయుత శివలెంక శంభుప్రసాద్ గారు ఒక సాయంత్రం మిత్రులం ఏదో అంశం గురించి చర్చించిన సందర్భంలో కొన్ని దళార్థాల క్రింద నాతో అన్నారు. వారి విజ్ఞాన సంపద ఎంత ఘనమైనదో వారి ఆధ్యాత్మిక చింతన కూడా అంత గొప్పది. ఇంతకూ ఇక్కడ యీ మాట ఎందరోసు.చెప్పవలసి వచ్చిందంటే యీ కథల సారాంశం కూడా అదేనేమోనని అనిపించుటంవల్ల ఇందులోని చాలా కథలు పరిచయమయినవే అయినప్పటికీ శివుడికి ఈ కథలకూ సంబంధం కలదని తెలియనివారు చాలా మంది ఉండవచ్చు. పిష్టపు పీఠాధిపతిగా పోరాడుతున్న అంశం ఎంతమంది నాస్తికి పడుచు తెలుసు? ఆలాగేన్యాండుడు, కార్తికేయుడు, సుబ్రహ్మణ్యుడు శ్రీ సుబ్రహ్మణ్య అనేపేరుకూడా కుమారస్వామి పేరులేదన్నది కూడా యీ నాటి యువకులు తెలుసుకొనవలసిన అంశాలే పురాణకాలంలోనే సముద్రపరీరంలో దిలాన్ని సముద్ర జలంలో ముంచిగిలేగాని కనిపించని కథగా నిర్మించరాదంటే అనాటి శిల్పం ఎంత అభివృద్ధిచెందివుందాలో ఈ విధంగా పిజ్జాలు, ప్రొజ్జాలు. జిజ్ఞాసులు తెలుసుకొనవలసిన పెక్కు అంశాలేవు ఈ కథలలో యీ రచయిత సురిరశైలిలో వ్రాసి తన రచనా వ్యాసంగానికొక పార్థకత చేకూర్చారనడం అతిశయోక్తి కాజాలదు.

ఈ పుస్తకం (200 పుటలు) గురించి వ్రాయవలసిన అంశాలు చాలా వున్నాయి. దాని ఒక్క సంగతియాత్రం చెప్పుకతప్పదు. ఈనాడు నాస్తికత్వం అంటున్నారే అదృష్టవశం కూడా అదింకరుకులకు చాలా వూహాపోహ పిష్టమయినదే ఒకటిగా యీ దేశంలో రూపొందింది. దేవతలలోనూ ఈశ్వర వాదుండేవాడు రాక్షసులలోనూ ఈశ్వర వాదుండేవాడు రాక్షసులలోనూ ఈశ్వర వాదులలోపాటు నిరీశ్వర వాదుండేవాడని పీఠే చెప్పకపడినందుకు ముందుగా ఏదో వూహించుకుకాక జిజ్ఞాసా దృష్టిలో యిలాంటి పుస్తకాలు ఎందుకు మరదు చేతనవునా?

.వి ఎస్.అపధాని

ఉపాధ్యాయులను వేధిస్తున్న బదిలీల సమస్య

విన్యాసను నంబాయిరీ రాజీనుంది పేదుచేసి స్వాతంత్ర్య ప్రతిపత్తిలగిన విద్యా సంస్థల కప్పగించాలని ఉపాధ్యాయసంస్థలు యేనాటినుంచో కోరుతున్నా అది అరణ్య రోదనే అవుతున్నది. ఉపాధ్యాయుణ్ణి ప్రుంబదీసే విషయాలలో అనని ఆర్థిక పరిస్థితితో పాటు బదిలీకూడ ఒకటి. బదిలీలు ప్రతి సంవత్సరం ప్రారంభంలో ఆగస్టు 31 కు ముందు జరగాలి. అయితే యీ సంవత్సరం కృష్ణాజిల్లాలో నవంబరుమాసం వచ్చినా శరవరంగా బదిలీలు జరుగుతున్నాయి.

సదివులలో బదిలీలైతే చిత్రవిచిత్రంగా ఉంటాయి ఒకపోస్టు ఒక చోటనుండి మరో చోటికి విద్యాధికారుల అనుమతి లేకుండానే తరలింపబడుతూంటుంది. అట్లా తరలింపబడినప్పుడు ఉపాధ్యాయుని బదిలీ జరిగితే ఆ పోస్టుమార్పిడికి అనుమతివచ్చే వరకు ఉపాధ్యాయుడు జీతంరాదు. నెలల తరబడి లేదా ఒకటి రెండు సంవత్సరాలు జీతాలురాక, ఉపాధ్యాయుడికోసం ఉపాధ్యాయసంఘాలు ఉద్యమాలు, సత్యాగ్రహాలు చేపట్టే అప్పుపడిపోయి జీతాలు.

ఇక జిల్లాపరిషత్ ప్రహసనం. 10. 12 సంవత్సరాలు ఒకచోట పని చేసినవారిని కదలించి మొన్న ఆగస్టులో బదిలీలుచేశారు. భార్యాభర్తలైన ఉపాధ్యాయులను 30మైళ్ళ దూరంకూడ వేశారు. అవి సరిచేయడానికి రెండునెలలు పట్టింది. అంతటితో ఆగకుండా సెప్టెంబరు. అక్టోబరు, నవంబరు వచ్చినా ఇంకా బదిలీలు శరవేగంతో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. నిరోజు బదిలీ ఉత్తరువు వస్తుందోనని మళ్ళమీద కూర్చున్నట్లుగా కుర్చీలో కూర్చోవడంతప్ప జిల్లాలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పటానికి కూడ ప్రశాంతతలేదు.

ప్రతి సామాన్యఉపాధ్యాయుడూ వెయ్యి రూపాయలు చెల్లించి ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్ళగలరా? ధర్నాలూ, నిరాహారదీక్షలు, సామూహిక సత్యాగ్రహాలూ, ప్రత్యేకదర్శనాలు పెను ఉప్పెనలా చేస్తే ఏమన్నా యీ బదిలీలు ఉపసంహరింపబడతాయేమో!

—శ్యామలా ప్రసాద్

తపాలా ఉద్యోగులకు శ్రీ శ్రీహరిరావు హామీ

రాజమండ్రి, జనవరి 15 : తంతి తపాలా శాఖ ఉద్యోగులకు ఇతర కేంద్ర ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు వచ్చేలా కృషిచేస్తానని స్థానిక పార్లమెంటు సభ్యులు శ్రీ చుండ్రు శ్రీహరిరావు ఇక్కడి సందార భవన్‌లో జరిగిన ఎ. ఐ. టి. ఇ. యూనియన్ లైన్ స్టాఫ్ క్లాస్ 4 13వ సంయుక్త మండల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ హామీ యిచ్చారు ఈ మేరకు పార్లమెంటులో తాను ప్రస్తావించగలనని వారు హర్షధ్వానాల మధ్య వెల్లడించారు

మహాసభకు కమిటీ చైర్మన్ శ్రీ ఎన్. వి. రామశర్మ అధ్యక్షత వహిస్తూ-తెలుగు ఉగాదిని గత ఏడాది నుండి శలవు రద్దు చేయబడిందని, తెలుగుదేశం పార్టీ తిరిగి దానిని పునరుద్ధరింపజేయాలని కోరారు.

డి. యి. టి: శ్రీ కె. వి. కృష్ణ సమావేశంలో పాల్గొన్నారు. క్లాస్ 3 సర్కిల్ కార్యదర్శి శ్రీ వి. విలమూర్తి- క్లాస్ 4 లైన్ స్టాఫ్ సర్కిల్ సెక్రటరీ శ్రీ ఎం. జనార్దనరావు కన్వీనర్ శ్రీ సి. రాజరత్నం, లైన్ స్టాఫ్ కార్యదర్శి శ్రీ కె. కమలాకరరావు డి. సత్యనారాయణ ప్రసంగించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వాసుదేవరావు స్వాగతం చెప్పారు.



నిలచిపోయిన నిర్మాణం

క్రీ.శ 1941కి పూర్వం ఇసుకతో కప్పబడి యుండి క్రీ. శ. 1942 లో వెలుగును చూచిన శ్రీరంగనాథ స్వామి ఆలయం అనంతపురం జిల్లా కందుదూరు తాలూకా-పేపలపల్లి గ్రామంలో వుంది. ఈ దేవాలయం బయటపడిన కొన్ని సంవత్సరాలకు శిథిలమైన గోపురాన్ని పడగొట్టి కొత్త గోపురం నిర్మించాలని ఆలయ ధర్మకర్తలు కృషి చేశారు. దీనివలితంగా పేద 10-4-1982న అనాటి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖామంత్రి శ్రీ పి.వి. చౌదరి ఈ రాజగోపుర నిర్మాణానికి శంఖుస్థాపన చేయగా ఈ గోపుర నిర్మాణం కొంత వరకు జరిగి ఆగిపోయింది.

ఈప్రాంతం 18వ శతాబ్దంలో మైసూరు రాష్ట్రానికి చెంది వుండినదని నాలుగవ మైసూరు యుద్ధంలో టిప్పుసుల్తాన్ మరణించిన తర్వాత (1799) ఆంగ్లేయులు మైసూరు రాష్ట్రాన్ని ఆక్రమించి, పూర్వపు హిందూ రాజైన కృష్ణరాజ ఒడెయర్‌కు అప్పగించారని వరిశోధనలో తేలింది.

ఈ రాజగోపురం నిర్మాణానికి ప్రభుత్వం ఒక లక్షరూపాయలు మంజూరు చేసిందని ఆలయ ధర్మకర్తలు చెప్పారు. ఈ రాజగోపుర నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని స్థానిక ప్రజలు మనవి చేస్తున్నారు.

-జయసుమన్

అశ్వారావుపేట సమితి పరిధిలో యూనైటెడ్ అంగన్‌వాడి కేంద్రాలు

అశ్వారావుపేట, జనవరి 15: అశ్వారావుపేట సమితి పరిధిలో గత సంవత్సరం ప్రారంభించిన యూనైటెడ్ అంగన్‌వాడి కేంద్రాలవల్ల 4.600 మందికి ఉపయోగం జరుగుతున్నదని ఈ కేంద్రం ప్రాజెక్టు అధికారి శ్రీపతి లూర్దమ్మ చెప్పారు.

అన్ని కేంద్రాలలోను మొత్తం 348 మంది గర్భిణీ స్త్రీలు పుండగా బాలింతలు 168 మంది వున్నారు వీరికి అశ్వారావుపేట ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తారని, రోజూఒక్కొక్క స్త్రీకి 180 గ్రాముల ఉప్మారవ్వ, 16 గ్రాముల నూనెను అంగన్‌వాడి కార్యకర్తలు సమకూర్చుతున్నారని, ప్రాజెక్టు అధికారి వివరించారు. 6 నెలల వయసు నుంచి ఆరు సంవత్సరాల లోపు వున్న పిల్లలు 3 880 మంది ఈ కేంద్రాలకు హాజరవుతున్నారు.

వీరికి రోజుకు 65 గ్రాముల రవ్వ, 8 గ్రాముల నూనె, ఇస్తారు. మరీ బలహీనంగా వుండే పిల్లలకైతే రెట్టింపుగా ఈ ఆహారాన్ని సమకూర్చుతారని శ్రీపతి లూర్దమ్మ వివరించారు

కేంద్రప్రభుత్వ నిర్వహణలో యూనిసెఫ్, కేర్‌సంస్థ, రాష్ట్రప్రభుత్వ సహకారంతో నిర్వహించబడుతున్న ఈ అంగన్‌వాడి కేంద్రాలకు భవనాలు ఉచితంగా సమకూర్చాలనే నిబంధన వుంది. అయితే భవనాలు లభించకపోవటంతో చాలా ఇబ్బంది పడుచున్నట్లు లూర్దమ్మ చెప్పారు.

కొత్తపేటలో ఉచిత వైద్య శిబిరం

కొత్తపేట, జనవరి 15 : స్థానిక శ్రీ సత్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో చెవి.. ముక్కు...గొంతు వ్యాధుల నిపుణులు డా॥ జి. ప్రభాకరరావు ఎముకలు...పోలియో నిపుణులు డా॥ వి. అరవిందం : హోమియోలో 361 మంది రోగులకు ఉచితవైద్య పరీక్షలోపాటు అవసరం బంధిత మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

డా॥ కె చిన్నబాబు జెండా ప్రతిష్టాపన చేశారు. డా॥ ఇ. బ్రహ్మాణ్యం చెవి ముక్కు...గొంతు వ్యాధుల నిపుణులు డా॥ ఇ. రాఘవేంద్ర ఎముకలు...పోలియో వ్యాధుల నిపుణులు ప్రారంభం చేశారు

దాదాపు 15 కి.మీ. పరిధిలోని గ్రామాల నుండి వచ్చిన రోగులకు శ్రీ సత్యసాయి సేవాసమితి(వజ్రాలనిధి)వారు మందులు శ్రీ బొప్పర్లు సీతారామయ్య శ్రీ కంరటాల సాంబమూర్తి సేవా కార్యక్రమాలు నిర్వహించారు దాక్టర్లు ఇరుపురినీ శ్రీ ముల్కాల సుబ్బారాయుడు సత్కరించారు. (క)

ఈశ్వర వాదులలోపాటు నిరీశ్వర వాదుండేవాడని పీఠే చెప్పకపడినందుకు ముందుగా ఏదో వూహించుకుకాక జిజ్ఞాసా దృష్టిలో యిలాంటి పుస్తకాలు ఎందుకు మరదు చేతనవునా?

.వి ఎస్.అపధాని

పదేళ్లు దాటిన కాలేజీలకు యు.జి.సి. గ్రాంటులివ్వాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి గ్రాంట్ ఇన్ ఎయిడ్ నడుపాయం కలిగి పదేండ్లుగా పనిచేస్తున్న కళాశాలకు కూడ యు. జి. సి. గ్రాంట్లు అందజేయక పోవడం శోచనీయం. బహుకొద్ది కాలం క్రితమే ప్రారంభింపబడిన కొన్ని కళాశాలకు ఆ యాజమాన్యాల పరపతిని అధారంగా తీసుకుని యు. జి. సి. గ్రాంట్లు మంజూరైనాయి. కాని పదేండ్లుగా పని చేస్తున్న కొన్ని కళాశాలకు ఏ విధమైన సహాయం లభించకుండా ఉంది. ఇది ఎంత మాత్రం సమంజసం కాదు. యూనివర్సిటీ వారు శాశ్వత అనుబంధం మంజూరు చేయనిదే యు. జి. సి. గ్రాంట్లు ఇవ్వబడి ఎంచున్నారు. శాశ్వత అనుబంధం లభించడానికి భవనాలు, లైబ్రరీ మొదలైన సౌకర్యాలు ఉండాలని యూనివర్సిటీవాడ అంటున్నారు. యు. జి. సి గ్రాంట్లు రావిదే భవనాలు, లైబ్రరీ మొదలైన సౌకర్యాలు సమకూర్చుకోలేని సంస్థలు చాలా ఉన్నాయి. మరి ఈ నిబంధనల ప్రకారం అవి శాశ్వతంగా అలా ఉండిపోవలసిందేనా? గ్రాంట్ ఇన్-ఎయిడ్ కారణంగా ప్రభుత్వం వారు నిబ్బంది జీతాలన్నీ చెల్లిస్తున్నారు. వేల మంది విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకుంటున్నారు. పరీక్షలకు హాజరవుతున్నారు. కృతార్థులవుతున్నారు. మంచి భవనాలు నడుకూరి. లైబ్రరీ వసతి అభివృద్ధి చెందితే ఈ కాలేజీలలో చదివే విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది. పదేళ్లుగా నడుస్తున్న కాలేజీని మూసి వేయడానికి వీలు కదా! అలాంటప్పుడు యు. జి. సి. వారు ఆదుకుని ఆ కళాశాల అభివృద్ధికి తోడ్పడటం మంచిది కాని, "మీకు మంచి భవనాలు లేవు కాబట్టి శాశ్వత అనుబంధం లభించదు. శాశ్వత అనుబంధం లేదు కాబట్టి యు. జి. సి. గ్రాంటు లభించదు" అంటూ కళాశాలను అ కళాశాలను ఆ స్థితిలోనే మనుగడ సాగించవలసిన పరిస్థితి సరికాదు భవనాలు. లైబ్రరీ ఉన్నవారికి దానిని ఇంకా అభివృద్ధి చేయడానికి గ్రాంట్లు ఇస్తానన్నారు. అలేలేని వారిని పదిలి వేయడం అన్యాయం. పదేండ్లుగా నడవబడుచున్న కళాశాల లన్నింటికి వివక్షత లేకుండా యు. జి. సి. గ్రాంట్లు మంజూరు చేయాలి.

- పి. గోపిరెడ్డి

కోడిపందాలపై పోలీసుల దాడి: ఆగిరిపల్లిలో పూర్వణ

నూజివీడు, జనవరి 15 : నూజివీడు తాలూకా ఆగిరిపల్లి గ్రామంలో కోడి పందాలు జరుగుచున్నాయని తెలుసుకున్న నూజివీడు పోలీసు యస్. ఐ శ్రీ యస్. వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో దాడి చేసి పదిమందిని పట్టుకొని వన్నెడు వైకిళ్లను, రెండు కోడిపుంజులను రు 205 నగదును స్వాధీనం చేసుకున్నారు.

దాడి జరిగినపుడు పారిపోయిన కొందరుండి ఆగిరిపల్లి గ్రామంలోకి వచ్చి పోలీసు లారీ నూజివీడుకు బయలుదేరగా ఆగిరిపల్లి గ్రామ పెంబడుకు చేరుకోగానే అలారిని అటకాయించినపుడుగుంపు నుండి విసరబడిన రాయిదగిలి పోలీసులకు తలలగాయ పరిగినది అదుపు తప్పక వూర్వపే జనాన్ని చెదరకొట్టటానికి లాఠీచార్జి చేయవలసి వచ్చిందని యస్ ఐ. శ్రీవెంకటేశ్వరరావు తెలిపుచేశారు

ఈ లాఠీచార్జికి నిరసనగా అ మరుసటి రోజైన 7వ ఆగిరిపల్లి గ్రామంలో హర్తాళ్ జరిగింది. అ సమయంలో నూజివీడు నుండి ఆగిరిపల్లి మీదుగా నడిచే ఆర్.టి.సి. బస్సులను కూడా ఆందోళన కారులు నడవనివ్వనందున విజయవాడ వెళ్ళే బస్సులు నన్నింటిని ఈ దారిమీదుగా నడుపటం జరిగింది. అయి తర్వాత అరెస్టు కాబడిన అ పదిమందిని జామీనుమీద విడుదల చేసినట్లు తెలిసింది.

ఆదేరోజున (యీ నెల 6వ) నూజివీడు తాలూకా కోటనాపురం గ్రామంలో పేకాట ఆడుతున్న మనిషిమిది మందిని నూజివీడు పోలీసులు అరెస్టుచేసి వారినుండి రు. 375 రొక్కాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది

అ రోజునే నూజివీడుకు సమీపంలోని రామన్నగూడెం గ్రామంలో పేకాట ఆడుతున్న అయిదుగుర్ని అరెస్టుచేసి వారినుండి రూ. 92 ల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు

ఈనెల 7న కోడిపందేలలో పోలీసుల దాడికి నిరసనగా ఆగిరిపల్లి గ్రామంలో జరిగిన బంద్ మూలంగా తలెత్తిన ఉద్రిక్తతను శాంతపరచటానికి ఒకవైపున డి. ఎస్. పి. శ్రీ అర్. పి. రాజు. ఆర్. డి. ఓ. శ్రీ యస్ జగన్నాథం. తాసిల్దారు శ్రీ టి. రాధాకృష్ణమూర్తి అ గ్రామానికి వెళ్ళి తగు సలహాలు తీసుకోవడితాయని అనటి ప్రజలకు నచ్చచెప్పటం జరిగింది. మరొక వైపునుండి మాజీ మంత్రి శ్రీ పాలడుగు వెంకట్రావు. తె. దే. పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ అక్కినేని కృష్ణారావు మాజీ శాసన సభ్యులు శ్రీ కోటగిరి హనుమంతరావు. సి. పి. ఐ. నాయకులు శ్రీ నిజాల్. జగన్నాథరావు. సి. పి ఎం నాయకులు శ్రీ ఎ. యస్. ఆర్. కృష్ణ. వి. టి. పి. నాయకులు శ్రీ యం. కె. శర్మ ప్రభృతులు దొంగ తీసుకొని అక్కడి ఆందోళనకారులకు నచ్చచెప్పటంలో 7వ నేటి బంద్ కొంతసేపటికి విరమింపబడింది. (క)

రాష్ట్రపక్ష్ బోర్డు ప. గో. జిల్లా కమిటి

నిడదవోలు, జనవరి 15 : ఆంధ్రప్రదేశ్ విద్యుద్బోర్డు యీ దినవ వారిని జిల్లా కమిటీ సభ్యులుగా దేర్పాటుచేసింది. శ్రీ మహమ్మదు నూరుల్లా బేగ్ అధ్యక్షులు, శ్రీ అబ్దుల్ రహీం (ఏలూరు) ఉపాధ్యక్షులు శ్రీయుతులు అబ్దుల్ మనూర్, నసీముల్ రహమాన్, మహమ్మద్ నూరుల్లా (రేపావరం) మహమ్మద్ సలీం అహమ్మదు మహమ్మద్ నుపుర్ ఆలీ షేక్ మౌలాలీ డా ముస్తాన్ సర్ అహమ్మద్. మహమ్మద్ నంపద్దీన్ సభ్యులు

వీరు రాష్ట్రబోర్డు ప్రతినిధి శ్రీ మౌలానా మెహిద్దీన్ అధ్యక్షతన ప్రథమ సమావేశం జరిపి ప్రమాణ స్వీకారం చేశారు. (క)

కొత్తపేటదరి వ్యాధిసోకి నూరుపైగా పశువులమృతి

కొత్తపేట, జనవరి 15 : తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట ప్రాంతంలో పశువులకు కాలికుంటి వ్యాధి సోకి అనేక పశువులు మరణించడం పట్ల ఈ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు.

సాధారణంగా పశువులకు ఈ కాలికుంటి వ్యాధి చలికాలం జనవరి మాసాలలో వచ్చుతుంటుంది. ఒక పశువుకు వ్యాధి సోకిన రెండు మూడు రోజుల్లో ఆ ప్రాంతమంతా ఈ అంటువ్యాధి వ్యాపిస్తుంది.

గ్రామాల్లో యీవ్యాధిని 'గాప్పు' అంటారు. పోటీగాళ్ళ వలన తిరలేక,కాలిగాళ్ళ వలన నడవలేక పశువులు నానా అవస్థపడి మరణిస్తాయి.

ప్రస్తుతం కొత్తపేట ప్రాంతంలో ఈ "గాప్పు" వ్యాధి ప్రబలం కావడం వలన అనేక గేదెలు, ఆవులు, ఎడ్లు, గొర్రెలు కూడా మరణించినట్లు వర్తమానాలు అందుతున్నాయి. బహుశా మరణించిననాటినంఖ్య నూరుకు పైగా వుండవచ్చును. ఇప్పటికే చాలా మంది రైతులు నిరాశీతంగా నష్టపోయారు. తక్కిన రైతులు ఈ వ్యాధి పట్ల భయభ్రాంతులవుతున్నారు.

కావున ప్రభుత్వం ఈ వ్యాధి పట్ల అత్యంత శ్రద్ధ వహించి అవసరమయితే ప్రత్యేక వైద్య సందారదళాన్ని పంపించి తక్షణం ఈ వ్యాధిని రూపుమాపవలసిన అవశ్యకత ఎంతైనా వుంది. అదీగాక అయా సీజన్లలో ఈ వ్యాధిసోకకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిన అవసరం కూడా ఎంతైనా వుంది. (క)

'ఖమ్మం జిల్లానుండి ఎన్టీఆర్ పోటి చేయాలి'

ఖమ్మం, జనవరి 15 : తె.దే. పార్టీ అధ్యక్షులు శ్రీ యన్. టి. రామారావు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఖమ్మం జిల్లా నుండి పోటీ చేయాలని జిల్లా తె.దే. నాయకులు శ్రీ దాలగంగాధర్ చౌదరి విన్నవించారు.

శ్రీ రామారావు గత అసెంబ్లీ ఎన్నికలలో ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రాధాన్యం వహించారని, అలాగే ఈ తెల

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

అకర్షణీయమైన కానుక ఉచితంగా పొందటానికి త్వరపడండి

సోనీ టు — ఇన్ — వన్



జపాన్ మోడల్ చేదిరిన్నారు ట్రాన్సిస్టరుతోపాటు రు 700/- ఒరిజినలది హా బైడ్ రిడ్ స్కీం ద్వారా రు 175/-లకే లభిస్తుంది మొదటిగా వచ్చిన 101 అదృష్టవంతులకు జపాన్ మోడల్ పార్టీ కెమెరా ఉచితంగా ఇవ్వబడుతుంది.

JAPAN AGENCY (AP)
Darya Ganj, P.B.7001, New Delhi.110002

'ఖమ్మం జిల్లా స్థానాలకు యువకులకు ప్రాధాన్యం ఇవ్వాలి'

ఖమ్మం, నవరి 15. ఖమ్మం జిల్లాలోని రాబోయే నియోజక వర్గాలకు యువకులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం జిల్లా ఎస్.ఎస్.యు ఐ ప్రధాన కార్యదర్శి (శ్రీ) బోగా రాములు రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) కమిటీకి విజ్ఞప్తి చేసినారు

కొంతమంది పార్టీ విరాయించినంత మాత్రాన జిల్లాలో కాంగ్రెస్ (ఐ) బలం ఏ మాత్రం తగ్గలేదని ఈ అవకాశ వాదులకు రాబోవు ఎన్నికలలో ప్రజలు మంచి గుణపాఠం చెప్పగలరని జిల్లాలోని మొత్తం లోకసభ నియోజకవర్గాలు (ఐ) పార్టీకైవసం చేయుకోగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు

విజయవాడ థెర్మల్‌పవర్ స్టేషన్‌వద్ద ఈ దిగువ పేర్కొన్న పనులను చేయుటకై విశిష్టిగా సీలువేసిన టెండర్లను ఆనుభవం గలిగిన, రిజిస్టర్డు క్లాసు III ఆ పై క్లాసులకుచెందియుండి ఇటువంటి పనులను ఒక సంవత్సరంకాలము నిర్వహించి యున్న కంట్రాక్టర్ల నుండి హెచ్ఆరంటెండింగ్ ఇంజనీర్, సివిల్, విజయవాడ థెర్మల్ పవర్‌స్టేషన్ వారికి 28-2-1985 సా. 3 గం. కు, అలోగా చేరునట్లు కోరడమైనది.

వ. నెం.	స్పెసిఫికేషన్ నెంబరు	పని వివరములు	ధరావతు	టెండరు పారం వెల	పని పూర్తి చేయవలసిన కాలము	కాంట్రాక్టు స్వభావం
1	2	3	4	5	6	7
1)	CE/VTS/57/84.85	36 గదుల ప్రాజెక్టు హాస్టలు. హిల్‌టాప్ గెస్టుహౌస్ లాన్స్, ఉద్యానవనాలు, మొక్కలు మెదలైనవానిని హాస్పిటల్ భవనం చుట్టూ, మెయిన్ గ్రిడు చుట్టూ పరిసరములను 1-4-85 నుండి 31-3-86 వరకు మెయింటెనెన్సు చేయుట.	రు. 3500	రు పై. 42-00	ఒక సంవత్సరం	ఎల్. ఎస్.
2)	CE/VTS/58/84.85	ఎ, బి, మరియు సి కాలనీలలోని భవనములను, హిల్‌టాప్ గెస్టు హౌస్‌కు నీటిని ఎంపు చేయుట. ప్రాజెక్టు హాస్టలు, హిల్‌టాప్ గెస్టుహౌస్‌ను 1-4-85 నుండి 31-3-86 వరకు మెయింటెనెన్సు చేయుట.	2500	42-00	ఒక సంవత్సరం	ఎల్. ఎస్.
3)	CE/VTS/59/84.84	పవర్‌హౌస్‌బిల్డింగ్, అనుబంధ భవనములు మెయింటెనెన్సు మరియు భూగర్భ కాలువల నుంచి మాన్‌హోల్స్, ఇఎస్‌పి, బిడి పాన్స్ ఏరియా, శుభ్రపర్చుట. బూడిదను తొలగించి 1-4-85 నుండి 31-3-86 వరకు రవాణా చేయుట	1500	42-00	ఒక సంవత్సరం	ఎల్. ఎస్.
4)	CE/VTS/60/84.85	1-4-85 నుండి 31-3-86 వరకు 11.20 కి.మీ సిడబ్ల్యు కెనాల్ నుంచి వైలాన్ నెట్సు ట్రాష్‌రాక్‌స్క్రీలు, బడమేపు డర్స్ వద్ద శుభ్రపర్చుట.	3000	42-00	ఒక సంవత్సరం	ఎల్ ఎస్.
5)	CE/VTS/61/84.85	1-4-85 నుండి 31-3-86 వరకు సిడబ్ల్యు సంపులో +8.00 మీ.వరకు స్లీటింగ్ డిస్ట్రిస్ మరియు నాచుమొక్కలు తొలగించుటకు.	2000	42-00	ఒక సంవత్సరం	ఎల్. ఎస్
6)	CE/VTS/62/14.85	పవర్‌హౌస్ కాంప్లెక్స్‌లో 1-4-85 నుండి 31-3-86 వరకు లాన్స్, ఉద్యానవనాలు, చెట్లు, మొక్కలు, కొబ్బరి మొక్కలు మెయింటెనెన్సు చేయుట.	4000	42-00	ఒక సంవత్సరం	ఎల్ ఎస్.
7)	CE/VTS/63/84.85	1-4-85 నుండి 31-3-83 వరకు విజయవాడ థెర్మల్ పవర్‌స్టేషను యొక్క ఎ బి సి. కాలనీలలో లాన్స్, ఉద్యాన వనాలు, చెట్లు, మొక్కలు మెయింటెనెన్సు చేయుట.	3000	42-00	ఒక సంవత్సరం	ఎల్ ఎస్.
8)	CE/VTS/64/84.85	తేది 1-4-85 నుండి 81-3-86 వరకు పర్వత పానుపులలోని మొక్కల వరిరక్షణ, ప్రాజెక్టు హాస్టలు, హాస్పిటల్, హిల్‌టాప్ గెస్టు హౌస్‌లను మెయింటెనెన్సు చేయుట.	1500	42-00	ఒక సంవత్సరం	ఎల్ ఎస్.

టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ / సివిల్, విజయవాడ థర్మల్‌పవర్ స్టేషన్, ఇబ్రహీంపట్నం వారిచే 28-2-1985 సా. 4 గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి గుర్తింపబడిన ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. ఆసక్తి గల టెండర్లు అవసరమగు టెండరు షెడ్యూళ్ళను సూపరింటెండింగ్ ఇంజనీర్, సివిల్, వి టి. పి. ఎస్ ఇబ్రహీంపట్నం-521 456 వారి ఆఫీసునుంచి 1-2-85 మొదలు 27-2-85 వరకు అన్ని పని దినములలోనూ పొందవచ్చును టెండరు పారములతోటి డిమాండు డ్రాఫ్టులను అకౌంట్సు ఆఫీసర్, అపరేషన్ అండ్ మెయింటెనెన్స్, విజయవాడ థెర్మల్ పవర్ స్టేషన్, ఇబ్రహీంపట్నం వారిపేర్ని డ్రా చేసి టెండరు షెడ్యూలుకోసం దరఖాస్తుతోపాటు దాఖలు పర్చుకొనవలెను

టెండరు షెడ్యూళ్ళను స్వయంగా గాని లేదా తను గుర్తింపబడిన ప్రతినిధుల్లో గాని తీసుకొనవచ్చును. దరఖాస్తుదారుడు ప్రత్యేకంగా కోరినమీదట ప్రతినిధులకు అదనంగా రు. 15/-లను చెల్లించినపుడు మాత్రమే టెండరు షెడ్యూలు పోస్టు ద్వారా పంపబడును. పోస్టుద్వారా షెడ్యూల్సు పంపినపుడు అవి చేరకపోయినా లేదా ఆలస్యంగా చేరినా లేదా వాటికి ఎటువంటి నష్టము సంభవించినా ఎ. పి. ఎస్. ఇ. బోర్డు బాధ్యత వహించదు.

టెండరు షెడ్యూలు ఖరీదు చెల్లించి దరిమిలా ఎట్టి పరిస్థితిలో తిరిగి యివ్వబడదు.

ఏ కారణము చూపకుండా ఏటెండరు నైనను మరియు అన్ని టెండర్లను నిరాకరించే హక్కు ఈ దిగువ సంతకపుదారునికి కలదు.

(సం) ఏ. బి. విశ్వనాథరెడ్డి,
చీఫ్ ఇంజనీర్.
విజయవాడ థెర్మల్ పవర్ స్టేషన్. ఇబ్రహీంపట్నం-521 456.

DIPR No. 22/Advt. II/CC/84.

★ 1984 లో రికార్డు దాటిన ప్రమాదాలు

న్యూఢిల్లీ, జనవరి 15 1984లో దేశంలో రికార్డును అధిగమించి రైలు రోడ్డుప్రమాదాలు జరిగాయి. రైలు రోడ్డు ప్రమాదాలలో అ సంఖ్యాకం 600 మంది మరణించారు ప్రయాణీకులు బస్సులు, రైళ్లు ఎక్కువగా ప్రమాదాలకు కారణమయినాయి. శకటాలు ఢీకొనడం వల్లనే ఎక్కువ మరణాలు సంభవించాయి

ఫిబ్రవరిలో ఢిల్లీ - రోహ్‌తక్ పిటిల్ ప్యాసెంజర్ రైలు జహాంగీర్ పూర్ వద్ద ఎదురుగా వచ్చిన మెయిల్‌ను ఢీకొనడంతో 44 మంది దుర్మరణం పాలయినారు మేలో హౌరా వద్ద జరిగిన రైలు ప్రమాదంలో 12మంది మరణించారు ఆగస్టులో జబల్‌పూర్ - గోండియా ప్యాసెంజర్ రైలు నదిలో పడిపోవడంతో 100 మంది దుర్మరణం పాలయ్యారు 104మంది గాయపడ్డారు.

నవంబర్‌లో బొంబాయిలో శివారు రైలు ఎట్టాలు తప్పడంతో 35 మంది ప్రయాణీకులు మరణించారు. 100 మంది గాయపడ్డారు

ఫిబ్రవరి 2వ తేదీన పూరీ-ఢిల్లీ కళింగా ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించి 12 మంది ప్రయాణీకులు సజీవంగా దహనమయ్యారు. 8 మంది శరీరం కాలింది

రోడ్డు ప్రమాదాలలో దాదాపు 400మంది మరణించారు. జనవరిలో రోహార్ వద్ద ప్రమాణీకుల బస్సు ఢాక్రా పెద్దకాల్వలోకిపడిపోవడంతో 80 మంది ప్రయాణీకులు దుర్మరణం చెందారు

★ బెత్తపు దెబ్బల నుంచి బడిపిల్లలకు విముక్తి

సిడ్నీ, జనవరి 15 ఆస్ట్రేలియాలోని పాఠశాలలలో పిల్లలను బెత్తంతో కొట్టి శిక్షించే అలవాటుంది. ఈ అలవాటును స్కూలు యాజమాన్యము వారు మానుకోవాలని కొంత కాలంగా ఆందోళన జరుగుతోంది

ఆందోళన కారణంగా విక్టోరియా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలనుబెత్తాలతో కొట్టిశిక్షించేపద్ధతి విరమించవలసిందిఇప్పుడుసౌత్ వేల్స్‌లోని టీచర్ల సంఘం ఈ బెత్త ప్రయోగ విధానానికి స్వస్తి చెప్పాలని కోరింది. ఇప్పుడు మళ్ళీ ఈ పద్ధతి ఇతర రాష్ట్రాలలో మొదలైంది మళ్లీ ఆందోళన ప్రారంభం.

తల్లితండ్రుల ఒత్తిడివల్ల ఈ పద్ధతి పుండాలా లేదా అన్న విషయాన్ని ప్రధానోపాధ్యాయులకు వదిలివేస్తానని ఫెడరల్ ప్రభుత్వం తెలిపింది. మొత్తంమీద ఈ ఆందోళన ఫలింగా న్యూ సౌత్ వేల్స్‌లోని ఎది లక్షల మంది పిల్లలకు బెత్తపు దెబ్బల బాధ తీరిపోయింది. కాని ప్రైవేట్‌స్కూళ్ళ పిల్లలకు మాత్రం ఇంకా ఈ బెడద తీరిపోలేదు.

★ వైద్యసేవలో మరమనిషి

స్టాన్‌ఫోర్డు (కాలిఫోర్నియా), జనవరి 15 : రోబట్స్ (మరమనుషులు) ఇప్పటికే కొన్ని రంగాలకు వ్యాపించాయి ఆస్పత్రిలో అయితే ఎక్కువగా నర్సింగ్‌హోంలకుకూడా విస్తరించనున్నాయి.

ఏదిరాకడో ఊర్కోర్లకు సర్వులకు కొంత వెసులుబాటు చిక్కుతుంది

బిగిసిన సంధులు యథాస్థితికి వచ్చేలా చేయడానికి, వృద్ధులను స్నానం చేయించడానికి, అపరేషన్ గదులలో సర్జన్‌కు తోడ్పడటానికి, లాబోరేటరీలలో రక్తం, మూత్రం, కాంపిల్సు పరీక్షించడానికి రోబట్స్‌ను ఉపయోగిస్తారు

జపాన్‌లో ఒకరోబట్‌నువిరిమించి పరీక్షించారు. ఇవి రోగులను డాక్టరు గదినుండి పడకవద్దకుకూడా చేరవేస్తాయి.

అమెరికాలో తయారుచేసిన రోబట్స్‌రోగులకు ఆహారపదార్థాలను చేరవేస్తాయి.

వైద్యరంగంలో రోబట్స్ రకం నుంచి భవిష్యత్తుపుందని స్టాన్‌ఫోర్డు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఒకరు పేర్కొన్నారు.

★ ఆత్మహత్యల నగరం బెంగుళూరు

బెంగుళూరు, జనవరి 15 : బెంగుళూరు నగరంలో స్త్రీల ఆత్మహత్యలు, కట్నంచావులు 1983 సంవత్సరంలోకంటె 84లో దాదాపు రెట్టింపయ్యాయి

1984 సంవత్సరంలో రోజుకు సగటున ఇద్దరుస్త్రీలు ఆత్మహత్య చేసుకున్నారనీ, 1983లో 321మంది స్త్రీలు ఆత్మహత్యలు చేసుకున్నారనీ నగర పోలీసుకమిషనర్ శ్రీ వి.జి. హులన్నవర్ తెలియజేశారు. 84 లో 610 మంది మహిళలు ఆత్మహత్య చేసుకున్నారు.

84లో కట్నంవివాదంకారణంగా 11 మంది స్త్రీలు మరణించారు.

ఇక పురుషుల ఆత్మహత్యలు కూడా రెట్టింపయినట్లు పోలీసు కమిషనర్ చెప్పారు 83లో 433 మంది పురుషులు ఆత్మహత్యచేసుకోగా, 84లో 837 మంది ఆత్మహత్య చేసుకున్నారు.

హైద్రాబాద్ మురికివాడల్లో ఇళ్ళనిర్మాణం మార్చికి పూర్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 15 : జంటనగరాలలోని మురికివాడలలో హడ్కో సహాయంతో నిర్మిస్తున్న 3,599 ఇళ్లు మార్చి నెలాఖరు నాటికి పూర్తికాగలవని హైదరాబాదు నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి శ్రీ ఎం కె ఆర్. వినాయక్ తెలియజేశారు.

జంట నగరాలలోని మురికి వాడలలో రోడ్లు, విద్యుద్, నీటిసౌకర్యం వంటి కనీస సదుపాయాల కల్పనకు నగరపాలక సంస్థ ప్రాధాన్యమిస్తోందనీ. ఈ సంవత్సరం యిందుకోసం 15కోటి 63 లక్షల రూపాయలు వెచ్చించామని ఆయన తెలియజేశారు

అంతేగాక ఆరోగ్య సంరక్షణకు ముఖ్యంగా తల్లులు, పిల్లలఎట్ల హెచ్చు శ్రద్ధ వహిస్తున్నామన్నారు

ఇటీవల నగరంలో కొన్నిరోడ్లు వెడల్పు చేసినందున ఆ రోడ్లను తిరిగి వేయడం, మురుగు పాడుదల సౌకర్యాన్ని మెరుగు పరచడం, ఖాళీస్థలాలలో ఆటస్థలాలు, చిన్న తోటలను పెంచడంవంటి కార్యక్రమాలకు తమ సంస్థ అధిక ప్రాధాన్యత నిస్తోందని శ్రీ వినాయక్ ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

లోకసభ ఎన్నికలవల్ల నగరంలో వస్తులవసూళ్ల కార్యక్రమానికి కొంత అంతరాయం కలిగినప్పటికి, ఇప్పటి వరకు కార్యక్రమాన్ని ఉధృతం చేస్తున్నామనీ, ఎస్టేటుయిటు ఎప్రిల్ నెలాఖరునాటికి పూర్తిచేయాలని నిర్ణయించామని ఆయన చెప్పారు

గతసంవత్సరం చెప్పిన పట్టాలులేనందువల్ల మూసీ లోపల, ఒడ్డుల మీద కాలనీలలో ఎంతమంది దాదాపు ఉండి నగరంలో దోమలు పెరిగాయనీ. వీటిని నిర్మూలించేందుకు తమ సంస్థ మూడు స్ప్రేయింగ్ యంత్రాలను ఉపయోగిస్తోందనీ వీటికితోడు స్ప్రేలద్వారా తమ సిబ్బంది దోమలు ఉత్పత్తి అయ్యే మురుగుప్రాంతాలలో మందులు చల్లుచున్నారని ఆయన తెలిపారు ఏప్రైనప్పటికీ దోమలుచెడిరదవచ్చే నెలాఖరు నాటికి నగరంలో ఉగ్గవచ్చు నన్నారు మరొకన్ని ఫీలింగ్ యంత్రాలను రాష్ట్ర ఆరోగ్యశాఖనుండి సంపాదించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు

మురుగు కాల్వలను శుభ్రం చేసేందుకు రోడ్లను ఉంచేందుకు కొన్ని యంత్రాలను ఉపయోగిస్తున్నారని ఆయన చెప్పారు పాతబస్తీలో రోడ్లపై చెత్త, చెదారాన్ని సంస్థనిబ్బందే రిస్తున్నప్పటికి. అదెత్తను విజయవాడ రోడ్డుపైగల మనుసురాదాదకు తరలించే పని కంకరు లారీ యజమానులకు అప్పగించినట్లు ఆయన చెప్పారు అంతేగాక. మార్కెట్లను శుభ్రం చేసే పని కంట్రాక్టర్లకు అప్పగించామన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో సినీ గ్లామరుండదు: అంజయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 15 : కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి శ్రీ అంజయ్య సభలంటేనే జనం విరగబడి వస్తారు అందుకు కారణం సభలో ఆయన వేసే జోక్తులు. పేద ప్రజలఎట్ల అయన చూపే ఆదరణ అని చెబితే ఎవరూ కాదనలేరు

నేటి సాయంకాల మిక్కడ జరిగిన కొన్ని సభల్లో అయన ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావుపై తెలుగుదేశంపై ఆయన వినిరిక చెణుకులు సభికులను కడుపుబ్బ నవ్వించాయి

ఆంధ్ర ప్రదేశాల ఇంకా విలీనంగ్లామర్ పోలేదని విస్తారి నాకు. అయినేమో తనింకా కృష్ణుడను కుంటున్నాడు కొంద రైతే లాడు గోపికలం అనుకుంటుండారు. గిట్లనే ఆయన గెలిసింపు. ఈ విషయం చెప్పడానికి నాకు మంచిగా లేదు అసెంబ్లీ ఎలక్షన్‌లో అ గ్లామర్ కనిపించదురో" అని శ్రీ అంజయ్య అన్నారు

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఆరు స్థానాలు లభించిన విషయాన్ని ప్రస్తావిస్తూ "ఏం పర్వాలేదు ఎప్పుడైనా గెలుపు పాండవుగడే గదా. మేం కాంగ్రెసోళ్ళం పాండవులం. తెలుగుదేశం దాని ఫ్రెండ్ల పార్టీ వోండ్లంతా కౌరవులు" అని వ్యాఖ్యానించారాయన.

"తెలుగుదేశం, తెలుగుగంగ అని చెబుతుండారు. ఏడ్కెక్కడనుండి తెస్తాడండి. భారతంలో అర్జునుడు బాణంవేసి రేసీనట్లు తెస్తాడా" అని శ్రీ అంజయ్య చెబుతూ "నా కాలికి అపరేషన్ అయింది. నిజంగానే అయింది. ఆయనలాగా అనుకునేరు గుండె కాయికి అపరేషన్ చేసికుని కాలికిపడిన కుట్లు చూపెట్టిన పనిషి అయిన. ఇగో నా కాలు చూడండి. కుట్లువేసి కట్టుకట్టినాడు" అని తన కాలాని సభికులకు చూపెట్టడం ప్రజల అదరాభిమానం అయినవి పూల దండల్తో ముంచెత్తింది.

వివేకానంద ఆశయాలు యువతరానికి స్ఫూర్తి : గవర్నర్ ఉద్బోధ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 15 : యువతరం స్వామి వివేకానందఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ ప్రతిష్ఠను మరింతగా ఇనుమడింప చేయాలని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ఉద్బోధించారు.

నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్జాతీయ యువజనోత్సవాలలో డాక్టర్ శర్మ ప్రసంగిస్తూ అత్మ వ్యాసానికి సం బ్ధసిద్ధికి స్వామి వివేకానంద జీవితం ఒక దీపిక అని అన్నారు.

జాతి జీవనగతికి, ఆయన సందేశాలు అమూల్యమైన ఆలోచనాత్మకాలని ఆయన పేర్కొంటూ, నేడు దేశ జనవ్యక్తి యువతరం చేతుల్లో ఉందని చెప్పారు

జీవితానికి పునాదగు శాంతి అని గతంలో దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పిన మాటని గవర్నర్ ఈ సందర్భంగా ఉటంకిస్తూ సహజంగా శాంతి స్థానంపై పాటు పడాలని యువతరాన్ని కోరారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ శ్రీ హమీద్‌అలీ సభకు అధ్యక్షత వహించారు.

హరిజనులపై దాడులు: విచారణకు మాజీ శాసనసభ్యుని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15- చిత్తూరు జిల్లాలో హరిజనులపై తెలుగుదేశం కార్యకర్తలు, భూస్వాములు జరిపిన దాడులపై విచారణ జరిపించవలసిందిగా కాంగ్రెస్ మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎ.జి. కృష్ణ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి విజ్ఞప్తిచేశారు.

చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం కార్యకర్తలు, భూస్వాములు జరిపిన దాడుల వలన హరిజనులు తీవ్రభయాందోళనకు గురైనారనీ పోలీసులు భూస్వాములకు మద్దతు ఇస్తూ హరిజనులను వేధిస్తున్నారనే. కనుక కేంద్రం తోడ్పాటు చేసుకొని ఈ విషయమై విచారణ జరపాలని శ్రీ కృష్ణ ప్రధానమంత్రికి పంపిన టెలిగ్రామ్‌లో కోరాడు.

రైల్వేస్టేషన్‌పై బాంబులతో దాడి: సగదు అపహరణ

హైదరాబాద్, జనవరి 15 : కరీంనగర్ జిల్లాలోని భాజీపేట-బలార్షా సెక్షన్‌లోవున్న మిడుగిర్ వద్ద రైల్వేస్టేషన్‌పై గతరాత్రి ముగ్గురు అజ్ఞాతవ్యక్తులు బాటుదాంబులతో దాడిచేసి స్టేషన్‌లోవున్న నగదును అపహరించుకొని పారిపోయారు.

ఆ వ్యక్తులు స్టేషన్‌మాస్టరు ఉంగరాన్ని కూడా అపహరించుకుపోయినట్లు పోలీసులు తెలియ చేశారు.

ట్రైపు విద్యార్థులకు వీడ్కోలు సభ

విజయవాడ, జనవరి 15 : ఈనెల 13న స్థానిక మూడవరోడ్డులోని శ్రీరామ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థులకు "వీడ్కోలు సభ" ఏర్పాటు చేయబడింది. ఈ సభకు ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎడ్ రామమోహనరావు అధ్యక్షత వహించారు శ్రీ టి. వెంకటేశ్వరరావు (కెరమ్యాంగ్) ముఖ్య అతిథిగా విచ్చేశారు. అని నిర్వాహకులు శ్రీ కె సత్యన్నారాయణ, మిత్రులు తెలియచేశారు.

రసీదు పుస్తకం పోయినది

వాటి బనియన్ స్టోర్స్ పద్దులత 32 A. (బోర్ 77336 సిపి.) విజయవాడ-1 వారిరసీదుపుస్తకం నెం 55 మెట్రుపాలం, మచిలి ఒప్పుకూటులోయానమందిదొరికిపోయినది ఇందు 4 రసీదులువాడినవి. మిగతా 5405నుండి5500 వరకుగల రసీదులను ఎవరైనపనిఉపయోగించిన హెచ్చరించు ఎట్టి దాయతలేదు దొరికిన అందచేయగలరు.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బ్రాంచి-II. గుంటూరు-1

తరిగొప్పుల సులోచనారాణి జీవితమునై ఎల్ ఐ సి. మనిలీపట్నంవారిచే జారీ చేయబడిన పాలసీ నెం. 36674619 పోయినట్లు నోటీసు వచ్చినది. ఈ రోజు నుండి నెల రోజులలోగా మాకు ఎట్టి అడ్డే పణలు రానిచో డూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

తేది 15-1-85 (సం.) బ్రాంచిమేనేజరు

తెల్ల మచ్చలు

మా వైద్యశాలతో మచ్చ రంగు మారును కనీసం ఒకసారి మా మందు వాడి ఎంతవరకు విజయవంతమైనది తెలుసుకోండి. మీ జబ్బు గురించి వివరములు వ్రాయండి ఒక పాకెట్ మందు వుచితం.

GAUTAM CHIKITSALAY (F.D)
P.O. Katrisarai (Gaya)

అగ్నేయ రైల్వే

టెండర్లు

వాల్తేరు డివిజన్ తెక్కలి నుండి జేపూర్ వద్ద గూడ్సు షెడ్డు ప్లాటుఫారం మరమత్తుల పనికి అనుభవం గల కంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు (Tender Notice No 1/85/KK/Wat/Engg) కోరబడుచున్నవి. ధరావతు రు 3000/- పని సుమారు విలువ రు 120000/-

టెండర్లను 9-2-85 సా. 3 గంటల వరకుస్వీకరించిఅదేరోజుసా.3-30గం.కు తెరువబడును.

టెండరు పారములు / ఇతరులకు మార్చుకొనదగు వివరములను 9-2-85 మ. 12-00 గం వరకు ఈ దిగువ సంతకం దారుని ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు పారములు నెట్టు 1 కి రు 50/- లను డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, అగ్నేయ రైల్వే, వాల్తేరు వారికి లేదా వాల్తేరు డివిజన్‌లోని ఏ స్టేషను మాస్టరు నైనా చెల్లించి రసీదు ఈ దిగువ పేర్కొన్నవారి ఆఫీసులో దాఖలు చేసుకొ వలెను.

డివిజనల్ రైల్వేమేనేజర్,
ఇంజనీరింగ్, వాల్తేరు

Engg /357/9-1-85

ఆలూరు గ్రామ పంచాయితి

తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.

టెండరు నోటీసు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, ఆలూరు గ్రామ పంచాయితి పరిధిలో క్రింద నుపదర్శించబడిన పనులు చేయుటకు సీలు చేయబడిన టెండర్లు 30-1-85 న చేరే సాయంత్రం 3 గంటలకు కార్యాలయంలో స్వీకరించబడును. ఆదేరోజు మధ్యాహ్నం 4 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు బహిరంగపరచబడును. టెండరుదారులు చేయవలసిన డిపాజిట్ ముందుగా చెల్లించి దాఖలు చేయవలయును. మిగతా వివరములన్నియూ ఆఫీసు పని వేళలందు తెలుసుకొనవచ్చును. పనుల విలువ మొత్తం రు. 43,800/-

వేంపాటి కృష్ణమూర్తి,
గ్రామ సర్పంచ్.

వెహికల్స్ ఫ్యాక్టరీ

జబల్‌పూర్

టెండరు ఎంక్వయిరీ నెం. 84/7223

PVG / VFJ : (ఎ) ఢిల్లీ / పరీదాబాద్ (బి) బొంబాయి / థాణా (సి) పద్రాను (డి) కలకత్తా (ఇ) హైద్రాబాద్ (ఎఫ్) కోయంబత్తూరు సరియు (జి) హానమండి వెహికల్‌ఫ్యాక్టరీ, జబల్‌పూర్‌కు వివిధ వాహనాల కాంపొనెంట్లు మరియు ఇతర దుడి పదార్థాలను రవాణా చేయుటకుగాను 12 నెలలకు రన్నింగ్ కాంట్రాక్టు కుదుర్చుకొనుటకు సీలువేసిన టెండర్లు జనరల్ మేనేజర్, వెహికల్ ఫ్యాక్టరీ, జబల్‌పూర్ (ఎం. పి) వారిచే కోరబడుచున్నవి.

గమనిక :- అన్ని కేంద్రాలనుండి ఒకే కాంట్రాక్టుదారవాణా చేయవల్సిన అవసరంలేదు.

1. కాంట్రాక్టుదారవత్తు సొమ్ము క్రింద రూ. 10,000 లను జి ఎమ్ / వి ఎఫ్ జి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు డిపాజిట్ యిడ్ కాల్ రిసీట్‌గా డిపాజిట్ చేసి, టెండరుపారమును తిరస్కరించిన పంపవలెను. 2. వి.ఎఫ్. జె. నుండి సమాచారం / డైరెక్టివ్ అందిన 48 గం లోగా కంట్రాక్టుదు వివిధ తయారీదార్ల / సరఫరాదార్ల ఆవరణల నుండి వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్‌కు నేరుగా సామగ్రి లోడింగ్ మరియు సేకరణ వగైరాకు పూర్తిగా బాధ్యత వహించవలెను 3. కాంట్రాక్టుదు ప్రతి కేంద్రం నుండి వి ఎఫ్ జె నకు టన్ను ఒక్కంటికి మరియు విడిగా 10 టన్నుం కెపాసిటీగల ఒక ట్రక్ లోడ్‌నకు రవాణా దేల్లను కోట్ చేయవలెను. 4. కాంట్రాక్టుదు 12 నెలలకు వ్యాంకు గ్యారంటీని యివ్వవలెను. టెండరు పారాలకు గాను రూ. 25/-లను క్రాస్డ్ పోస్టల్ ఆర్డరును జి. ఎమ్ / వి.ఎఫ్.జె పేర్న వెహికల్ ఫ్యాక్టరీ పోస్ట్ ఆఫీస్‌లో చెల్లింపబడునట్లు పొంది దరఖాస్తుతోపాటు పంపి [తిరిగి యివ్వబడదు] పొందవచ్చును. టెండరు తేది 14-2-85న తెరువబడును. మరియు టెండరు పారములకై దరఖాస్తులు తేది 13-2-85 న గాని లేదా అంతకు ముందుగా గాని చేరవలెను 5 కొటేషన్లు వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్‌నకు తెరచు తేదినాడు మ. 12-00 గం॥ ముందుగా తప్పక చేరవలెను. ఏ కారణములు తెలియజేయకనే ఏవీ అవసరమైననూ అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు జి. ఎమ్ / వి. ఎఫ్, జె. వారికి అధికారం గలదు వివరాలకు తేది 9 / 16-1-85 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి

davp 685 [658] 84

పిప్పర గ్రామ పంచాయితీ,

వ. గో. జిల్లా.

టెండరు నోటీసు

టి. క నెం. 9/85 ఎ తేది 11-1-1985

వ్వపు గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం తాలూకా, పిప్పర గ్రామ పంచాయితి ఎగ్జిక్యూటివ్ ఫీసరువారికే యీ దిగువ నుదహరించిన వస్తు సామగ్రి సప్లయి చాందటకుగాను ది 22-1-1985వ తేది పంగళవారము సాయంత్రము గం. 4-00 లకు సీలు చేసిన టెండర్లు రిసీవ్‌చేయబడును. అదే రోజు సాయంత్రము గం 4-30 లకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. వరుసలు తదితర వివరములు తెలుసుకొనగోరువారు కార్యాలయము పని వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరము	డిపాజిట్టు రు పై.
1.	స్టేషనరి సామగ్రి సప్లయి చేయుట	100-00
2.	పరిరక్షిత నీటి సరఫరా పథకమునకు పల్లిక్కు పేప్పు వగైరా సప్లయి చేయుట	100-00
3.	పల్లిక్కు హెల్తు సామగ్రి సప్లయి చేయుట.	50-00
4.	వీధి లైట్లకు ఎలక్ట్రికలు బల్బులు, 4' ట్యూబ్‌లు, హోల్డర్లు, స్టార్టర్లు వగైరా సప్లయి చేయుట	200-00

(సం) తె. రామారావు,
ఎగ్జిక్యూటీవు ఆఫీసరు.

ది కోవూర్ కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.,

పోస్టుబాక్స్ 43, నెల్లూరు - 524001 ఆంధ్రప్రదేశ్

ఈ దిగువ పేర్కొనబడిన ఉద్యోగాలకు దిగువ నుదహరించిన వివరాలతో మా ఆఫీసుకు 22-1-85 లోగా చేరేలా దరఖాస్తులు కోరబడుచున్నవి :

1) ఎక్కౌంటెంటు : సూపర్‌వైజర్ గ్రేడ్ 'బి' : 1 ఖాళీ (ఎస్.సి)
స్కేలు :
అర్హతలు & అనుభవం : డి. 455-20-555-25-780 + డి.ఎ బి. కాం., పారిశ్రామిక సంస్థలో నాలుగేళ్ల అనుభవం.

2) డ్రాట్స్‌మన్ (మెకానికల్) : సూపర్‌వైజర్ గ్రేడ్ 'సి' : 1 ఖాళీ (ఎస్. సి.)
అర్హతలు & అనుభవం : ఎల్. ఎం. ఇ. రెండేళ్ళ అనుభవం/ డిజైన్లలో సర్టిఫికెట్‌తో పాటు మూడేళ్ళ అనుభవం.

3) ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ : సూపర్‌వైజర్ గ్రేడ్ 'సి' : 1 ఖాళీ (ఎస్. సి.)
అర్హతలు & అనుభవం : ఎల్. ఇ. ఇ. సర్టిఫికేట్ లేదా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ ఎరేక్ట సర్టిఫికేట్‌తో 4 సంవత్సరముల అనుభవం.

4) పోర్టర్ (మెకానికల్) : సూపర్‌వైజర్ గ్రేడ్ 'సి' : 4 ఖాళీలు (ఒ. సి-2. ఎస్. సి-1. బి. సి 'ఎ'-1)
అర్హతలు & అనుభవం : పిట్టర్‌గా 15 ఏళ్ళ అనుభవం.

5) క్యాషియర్ : క్లర్క్-గ్రేడ్ - I : 1ఖాళీ (ఎస్.సి.)
స్కేలు : రు.405-8-445-ఇబి-12-553 + డి.ఎ
అర్హతలు : బి.కాం.

6) స్టెనోగ్రాఫర్ : క్లర్క్ గ్రేడ్-II : 1 ఖాళీ(ఎస్.సి.)
స్కేలు : రు 335-7-370-ఇబి-8-442 + డి.ఎ.
అర్హతలు : గ్రాడ్యుయేట్. ఇంగ్లీషులో షార్ట్ హ్యాండ్ లోయర్ మరియు టైపింగ్‌లో హయ్యర్. నిముషానికి 100 మాటలు డిక్టేషన్ తీసుకొన గలగాలి.

7) క్లర్కులు : గ్రేడ్ II : 4 ఖాళీలు : (ఎస్.సి-1. బి.సి. 'ఎ' - 1. ఒ.సి. - 2)
స్కేలు : రు. 335-7-370-ఇబి-8-442 + డి.ఎ.
అర్హతలు : బి.ఎ/బి.ఎస్.సి/బి.కాం గుమాస్తాగా రెండేళ్ల అనుభవం.

8) క్లర్కులు : గ్రేడ్ III : ఖాళీలు 5 : (ఒ సి-2. ఎస్.సి - 1. బి.సి. 'ఎ' - 1. బి.సి. 'బి' - 1)
స్కేలు : రు 310-6-340-ఇబి-7-403 + డి.ఎ
అర్హతలు : బి.ఎ /బి.కాం./బి.ఎస్.సి.

9) టైపిస్టు : 1 ఖాళీ : (ఒ. సి.)
స్కేలు : రు. 310-6-340-ఇ. బి.-7-403 + డి. ఎ.
అర్హతలు : ఎస్. ఎస్. సి. / ఎస్ ఎస్. ఎస్ సి. (ఇంగ్లీషు మరియు తెలుగు) హైస్పీడ్ టైపింగ్ హయ్యర్.

10) క్లర్క్-కం-టైపిస్టు : 1 ఖాళీ : (ఎస్. సి.)
స్కేలు : రు. 310-6-340-ఇ. బి.-7-403 + డి. ఎ.
అర్హతలు : ఎస్. ఎస్. సి. / ఎస్. ఎస్. ఎస్. సి. హైస్పీడ్ టైపింగ్ లోయర్.

11) క్లర్క్ : గ్రేడ్ IV : 1 ఖాళీ (ఎస్. సి.)
స్కేలు : రు 287-4-307-ఇ.బి -5-352 + డి ఎ
అర్హతలు : ఎస్. ఎస్. సి. / ఎస్. ఎస్. ఎల్. సి.

12) అకౌంటెంట్ : 1 ఖాళీ (ఒ. సి.)
స్కేలు : రు. 263-2-286-3-301 + డి. ఎ.
అర్హతలు : ప్రాయోగం, చదవడం తెలిసివుండాలి. ఎక్స్ – సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యత యివ్వబడును.

13) వాచ్‌మెన్ : ఖాళీలు 12 (ఒ. సి -6. ఎస్ సి.-1 ఎస్ టి.-1. బి. సి 'ఎ'-1. బి. సి. 'బి'-1. బి. సి. 'డి'-2)
స్కేలు : రు 260-1-269-ఇ.బి-2-279 + డి.ఎ
అర్హతలు : ప్రాయోగం, చదవడం తెలిసివుండాలి ఎక్స్-సర్వీస్‌మెన్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును.

14) క్లర్క్స్ : గ్రేడ్ III (సీజనల్) : ఖాళీలు 2: (ఎస్.సి-1. బి.సి-1)
స్కేలు & అర్హతలు : 8వ క్లాసుగిరీలో వున్నట్లుగా.

15) స్టోర్ బాయ్స్ : ఖాళీలు 2 : (ఎస్. సి – 1. బి.సి. 'ఎ' – 1)
స్కేలు : రు. 268-2-286-3-301 + డి.ఎ.
అర్హతలు : ఇంగ్లీషు. తెలుగు ప్రాయోగం, చదవడం తెలిసి వుండాలి.

16) కేన్‌యార్డ్ సూపర్‌వైజర్ : ఖాళీలు 3 (ఒ.సి-2, ఎస్.సి.-1)
స్కేలు : రు. 310-6-340-ఇబి-7-403 + డి ఎ.
అర్హతలు : గ్రాడ్యుయేట్

17) బోకెన్ క్లర్క్స్ : ఖాళీలు 3 (ఎస్.సి-1. బి.సి.'ఎ'-1, ఒ.సి.-1)
స్కేలు : రు. 287-4-307-ఇబి-5-352 + డి.ఎ.
అర్హతలు : ఎస్.ఎస్.సి./ఎస్.ఎస్.ఎల్.సి.

18) వేర్‌హిడ్జ్ క్లర్క్స్ : ఖాళీలు 3 (ఒ.సి.-3)
స్కేలు : రు 287-4-307-ఇబి-5-352 + డి.ఎ.
అర్హతలు : ఎస్.ఎస్.సి./ఎస్.ఎస్.ఎల్.సి.

19) కేన్‌యార్డ్ పేట్రోలు క్లర్క్స్ : ఖాళీలు 2 (ఎస్. సి.-1. ఒ. సి.-1)
స్కేలు : రు. 268-2-286-3-301 + డి. ఎ.
అర్హతలు : చదువుకున్నవారై ఉండాలి.

20) పాన్‌మన్ : స్కిల్డ్‌గ్రేడ్ 'ఎ' : ఖాళీలు 3 (ఎస్.సి.-1. ఒ. సి.-2)

21) పాన్ అటెండెంట్స్ : నెమీస్కిల్డ్ ఖాళీలు 4 (బి సి. 'బి'-1 ఒ. సి.-2, బి. సి. 'సి'-1)

22) మెలాసెస్ & ప్రెస్‌మడ్ పేమెంట్ & మెల్టింగ్ టాంక్ అటెండెంట్స్ : నెమీస్కిల్డ్ : ఖాళీలు 3 (ఒ. సి.-2 ఎస్. సి-1)
23) లాబ్‌బాయ్స్ : నెమీస్కిల్డ్: ఖాళీలు 2 (ఒ. సి.-1. ఎస్. సి.-1)
24) వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఆపరేటర్స్ : నెమీస్కిల్డ్ : ఖాళీలు 3 (ఒ. సి-2. ఎస్. సి-1)
25) క్రిష్టలైజర్ ఆపరేటర్స్ : నెమీస్కిల్డ్ : ఖాళీలు 3 (ఒ. సి-2. ఎస్. సి-1)
26) మెలాసెస్ వేయింగ్ స్కేల్ అటెండెంట్స్ : నెమీస్కిల్డ్. ఖాళీలు 3 (ఒ. సి-2,ఎస్. సి-1)
27) సెంట్రిఫ్యూగల్ ఆపరేటర్స్ : నెమీ స్కిల్డ్ : ఖాళీలు 18 ఎస్. సి-2. ఎస్. టి-3. బి.సి-9. బి. సి 'ఎ' - 1. బి.సి 'బి'-1. బి. సి 'డి'-2)
28) జ్యూస్ హీటర్ అటెండెంట్స్ నెమీస్కిల్డ్ : ఖాళీలు 3 (బి. సి-2 ఎస్. సి-1)
29) జ్యూస్ వేయింగ్ స్కేల్ & పేమారేషన్ టాంక్ అటెండెంట్స్ : నెమీస్కిల్డ్: ఖాళీలు 6 : (ఒ.సి-5. ఎస్. సి-1, బి.సి "ఎ'-2)
30) సల్ఫర్ బర్నర్ అటెండెంట్స్ : నెమీ స్కిల్డ్ : ఖాళీలు 3 (బి. సి-2. ఎస్. సి-1)
31) డోర్ గ్రేవర్ మేట్ (క్లారిఫైయర్ మేట్): నెమీస్కిల్డ్ : 1 ఖాళీ (బి.సి. 'ఎ1)
32) వాక్యూమ్ ఫిల్టర్ మేట్ : నెమీస్కిల్డ్. 1 ఖాళీ (బి. సి 'ఎ1)
33) లైమ్ మిక్సింగ్ అటెండెంట్స్ నెమీస్కిల్డ్ : ఖాళీలు 8 (ఒ సి-6. ఎస్. టి-1. బి. సి 'బి'-1)
34) సిరప్ సల్ఫైటేషన్ అటెండెంట్ : నెమీస్కిల్డ్ : 1 ఖాళీ (ఎస్. సి)
35) హార్కర్ : అన్‌స్కిల్డ్ : ఖాళీలు 3 (ఒ.సి-2. ఎస్. సి-1)
36) అయిల్‌మెన్ : నెమీస్కిల్డ్: ఖాళీలు 6 (ఎస్.సి-1.ఒ. సి-4. బి సి'ఎ1')
37) మిల్ జ్యూస్ పంప్ అటెండెంట్స్ : నెమీస్కిల్డ్ : ఖాళీలు 2 (ఎస్. సి-1. ఒ. సి-1)
38) టర్నర్ 'ఎ' స్కిల్డ్ 'ఎ' : 1 ఖాళీ (ఎస్. సి)
39) మోల్డర్ 'ఎ' : స్కిల్డ్ 'ఎ' 1 ఖాళీ (ఒ. సి)
40) పాటరన్ మేకర్/కార్పెంటర్ : హైరీ స్కిల్డ్ : 1 ఖాళీ (ఒ. సి)
41) ఫిట్టర్ 'బి' : స్కిల్డ్ 'బి' : ఖాళీలు 3(ఎస్.టి-1. ఒ. సి-1. ఎస్. సి-1)
42) టర్బయిన్ అటెండెంట్ : స్కిల్డ్ 'సి' : 1 ఖాళీ (ఎస్. టి.)
43) బాయిలర్ అటెండెంట్ : హైరీ స్కిల్డ్ : 1 ఖాళీ (ఒ.సి.)
44) ఎలెక్ట్రీషియన్ 'ఎ' : స్కిల్డ్ 'ఎ' : 1 ఖాళీ (ఒ.సి)
45) వైరిమెన్-I : స్కిల్డ్ 'బి' : ఖాళీలు 3. (ఎస్.సి.-2, బి.సి.'ఎ'-1, ఒ.సి -1)
46) స్విచ్‌బోర్డ్ అటెండెంట్ : స్కిల్డ్ 'సి' : 1 ఖాళీ (ఎస్.టి.)
47) బర్నర్ అల్టరీనేటర్ అటెండెంట్స్ : స్కిల్డ్ 'బి' : ఖాళీలు 2 (బి.సి.-1, ఎస్.సి.-1)

గమనిక :

వరుస సంఖ్య 14 నుండి 37 వరకు పేర్కొనబడినవి సీజనల్ ఉద్యోగాలు. సెకండ్ షిఫ్ట్ బోర్డు రికమెండేషన్స్ అనుసరించి అర్హతలు కలిగి వుండాలి. వీరిందరికి సుగర్ ఇండస్ట్రీలో కొన్ని సంవత్సరాలు అనుభవం వుండాలి. సెకండ్ షిఫ్ట్ బోర్డు రికమెండేషన్స్ అనుసరించి జీతాలు నిర్ణయింపబడతాయి.

దరఖాస్తుదార్లు తమ దరఖాస్తుల్లో ఈ దిగువ వివరాలు పొందుపరచవలెను: (1) పేరు (2) తండ్రి పేరు (3) శాశ్వత చిరునామా (4) పుట్టిన తేదీ (5) కులం (6) విద్యార్హతలు (7) సాంకేతికార్హతలు (8) అనుభవం (9) ప్రస్తుత హోదా మరియు జీతం (10) ఆశించే జీతం (11) ఇండియన్ పోస్టల్ ఆర్డర్ నెంబరు & తేదీ. గడువు తేదీ తరువాత చేరిన దరఖాస్తులు ఏమాత్రమూ అంగీకరించబడవు. ఏ విధమైన కాన్వాసింగ్ చేసినా అనర్హతగా భావించబడును. దరఖాస్తుదార్లు తమ దరఖాస్తులు "మేనేజింగ్ డైరెక్టర్, ది కోవూర్ కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, నెల్లూరు" పేర్న రు.10లకు పోస్టల్ ఆర్డర్‌ను జతపరచి పంపవలయును.

నెల్లూరు
13-1-1985

అరుణకుమార్ మానె,
మేనేజింగ్ డైరెక్టరు.

పోలీస్ అధికారి కాల్పులకు ఇం. కాం. నాయకుని మృతి

హైదరాబాద్, జనవరి 15: ఇక్కడ నల్లకుంటలో తనఇంటివద్ద తన కుమారుడితో కలసిమాట్లాడుతున్న కాంగ్రెస్ వ్యక్తులపైఒక సీనియర్ పోలీస్ అధికారి కాల్పులు జరపగా సిటీ కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ ఎస్. యాదగిరి మృతిచెందాడు. మొన్నరాత్రి జరిగిన యీసంఘటనపుస్కరించుకొని శ్రీయుత. ఎస్. దాజపేయి అనే ఆ పోలీసు అధికారిని నిన్న అరెస్టుచేశారు.

అడిషనల్ ఎస్.పి. (క్రయింద్రాంది) గా పేర్కొనబడుతున్న ఈ పోలీస్ అధికారి కుమారుడు కూడా జనంపై కాల్పులు జరిపినట్లు పేర్కొనబడింది. జోక్యం చేసుకోటానికి పూనుకునే వుంటున్న శ్రీ యాదగిరి ప్రయత్నించడంతో యీ దుర్ఘటనకు గురి అయినట్లు తెలుస్తోంది. పోలీస్‌లు. ఆపోలీస్ అధికారి కుమారుడనీ, మరొక వ్యక్తినీ అరెస్టు చేశారు. కాల్పులు జరిపినప్పుడు పోలీస్ అధికారి లాగిన మైకంలో వున్నాడేమో నర్థాలించుకోటానికి ఆపోలీస్ అధికారి స్థితి గురించి వైద్య పరీక్ష జరపవలసిందిగా ఆసుపత్రి అధికార్లకు నిర్దేశించబడినది.

ప్రాజెక్టులకు హెచ్చు నిదులు : గవర్నరు హామీ

మెదక్, జనవరి 15 : రాష్ట్రంలో ప్రాజెక్టుల అభివృద్ధికి ఇరోదికంగా, నిదులను సమకూర్చుకోటానికి తాము కేంద్రంతో తమ పలుకుబడినివినియోగించి ప్రయత్నించగలమని, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ. తమకు ఇక్కడ నిన్న జరిగిన పౌర సన్మానంలో సమాధానం ఇస్తూ తెలియజేశారు.

మెదక్‌కు, ఇటీవల చక్కెర ఫ్యాక్టరీ ఒకటి మంజూరు కావటం గురించి డాక్టర్ శర్మ తన సంతృప్తి సంతోషాలను వ్యక్తం చేస్తూ. అయితే అది సహకార రంగంలో అయితే, చాలా బాగుండెడిదనీ ఆ విదంగా అయితే రైతులకు మరింత ప్రయోజనకరంగా వుండేదనీ. మహారాష్ట్రలో సహకార రంగంలో. వందలాది కర్మాగారాల వలన చెరకు ఉత్పత్తిదారులకు చాలాప్రయోజనాలు కల్గుతున్నాయనీ. ఆంధ్రప్రదేశ్ సహకార చక్కెర కర్మాగారాలు అంతగా ప్రజాదరణ పొందలేదనీ ఆయన అన్నారు.

అమలాపురం సహకార సంఘ కార్యదర్శుల సమ్మె

అమలాపురం, జనవరి 15 : రాష్ట్ర సంఘ పిలుపు ననుసరించి గత నెలరోజులుగా ఇక్కడి సహకారసంఘ కార్యదర్శులందరూ సమ్మెను నిర్వహిస్తున్నారు. ఇంతకాలమైనా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొని సందున సమ్మెను ఉధృతం చేయగలమని సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి బాబూజీ తెలియజేశారు. (ఆ)

పర్వనదులలో లక్షలాది సంక్రాంతి పవిత్ర స్నానాలు

న్యూఢిల్లీ, జనవరి 15 : సోమవారం మకర సంక్రాంతి సందర్భంగా దేశంలోని వివిధ నదులలో శీతాకాలపు చలిని లెక్కచేయకుండా లక్షలాది ప్రజలు స్నానాలు చేశారు.

పశ్చిమ బెంగాలులోని సాగర్ ద్వీపంలో 4 లక్షలమంది భక్తులకు పైగా అందులో వేలాది నేపాల్‌నుండి వచ్చి, గంగానదీ జలాల్లోను, బంగాళాఖాతంలోనూ స్నానాలు చేశారు.

భక్తులు తలదాచుకోటానికి బెంగాలు ప్రభుత్వం తాత్కాలికంగా షెడ్లు నిర్మించింది. అయినా చలికి తట్టుకోలేక కొందరు మరణించారు

ఈ సంవత్సరం యాత్రీకులు భారీ సంఖ్యలో వచ్చినందువల్ల గతసంవత్సరం జరిగిన స్థలం నుండి మేళాను 200 మీటర్ల దూరానికి నిర్వాహకులు మార్చివేశారు

తప్పిపోయిన 10000 మందిని మేళా నిర్వాహకులు వారి కుటుంబాలవారికి అప్పగించగలిగారు. దుస్సంఘటన ఏదీ జరిగినట్లు సమాచారంలేదు. గత వారం రోజులనుండి 10 వేల మంది పోలీసులు హోంగార్డులు ప్రజలకు ఎట్టిసౌకర్యంలేకుండాచూశారు.

సాగర్ ద్వీపంలోకి పొద్దుకు వస్తున్న సముద్ర జలాలు 5 కి. మీ భూమిని కోసి ముంచి వేస్తున్నందువల్ల కపిలముని దేవాలయాన్ని మార్చవలసి వచ్చింది.

కాన్పూరులో

గంగానదిలోను చిత్తూరునుండి జమ్మూ వరకు గల ప్రజలు ఇతర ఘాట్‌లలోను మొత్తం 3 లక్షలవయిగా స్నానాలుచేశారు. ఓడలపై దానాలు చేశారు.

జబల్‌పూర్

నర్మదానదిలో వేలాది భక్తులు వివిధ ఘాట్‌లలో స్నానం చేశారు. నగరంలోని నిక్కులు సంక్రాంతినాడు వచ్చే లోహీ ఉత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు.

కలకత్తాలో

హౌరాలోని నేతాజీ నగర్‌లోనూ, బండెలోని ఆనందమఠ ఆశ్రమంలోనూ, బాలీగంజ్‌వద్ద మకరసంక్రాంతితో కలసివచ్చిన మహేశ్వరిదేవి పూజోత్సవాలను వేలాది భక్తులు వైభవోపేతంగా జరిపారు.

సోమవారం ఉదయం కలకత్తా ఆవరి సర ప్రాంతాలలోని వివిధ స్నానవాటిలలో లక్షమంది పైగా పవిత్ర స్నానాలుచేశారు

జయదేవ్‌లో

ఇక్కడికి సమీపంలోని కెందువిల్ మకరసంక్రాంతి సందర్భంగా సోమవారం 14 వ శతాబ్దంలోని గేయకవి భక్త జయదేవ్ వార్షికోత్సవాలను మేలాగా జరిపారు భక్తులు బృందాలుగా ఏర్పడి ఆయన గీతాలను డిక్కులు పిడ్కుటిల్లేలు గ్రామ్యగా ఆలపించి తరించారు. ఈ సందర్భంలో జరిగిన జయదేవ్ భక్తిగీత పోటీలను పశ్చిమ బెంగాల్ రాష్ట్రసాంస్కృతికశాఖ. పంచాయతీ సహాయమంత్రి శ్రీ సునిల్ ముఖర్జీ ప్రారంభించారు. మైథిలికవి జన్మస్థలమైన అజయ్‌నది కట్టలపై కెందూలి వద్ద దాల్ పాటకుల మహాసభ జరిగింది. వారు పాడిన పాటలో కవి నికీర్తించిన అశాశ్వత జీవితము, ప్రపంచంలోని దైన్యాన్ని, ఆధ్యాత్మిక చింతన పారాయణ, మానసిక ఆనందాన్ని కలుగజేస్తుందనే ఉద్దేశాన్ని మధురాతి మధురంగా ఆలపించి ఉత్సవాలకు విశిష్టతను చేకూర్చాయి. వివిధ ప్రాంతాల నుండి గేయాలను ప్రేమించేవారు ఈ గేయ సంగీతోత్సవాలను ఉత్సాహంగా తిలకించారు.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్

టెండరు నోటీసు

No DRM/W/BZA/1/85 dt 4.1.85.

ఈ దిగువ తెలియపర్చిన పనికి 20-2-85 సా. 3 గంటల వరకు సీలు వేసిన కెంపర్లను ఈ దిగువ సంతకపుదారునిచే కోరబడుచున్నవి.

టెండరు నెంబరు	పని వివరము	సుమారు విలువ	దరావతు
1/85	రాజమండ్రి – నెం. 248 గోదావరి వంతెనను కొవ్వూరు-గోదావరి స్టేషన్ మధ్య పాత పెయింటు పూర్తిగా గోకివేసి తిరిగి పెయింటింగుచేయుట.	రూ. 9,16,419	రూ. 18,400

నిర్ణీత టెండరు పారములను డివిజనల్ రైల్వే మేనేజరు, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారి ఆఫీసు నుండి స్వయంగా తీసుకొనుటకు రు. 30/- వంతునను, పోస్టుద్వారా పొందుటకు రు. 40/- లను చెల్లించి సదరు రసీదులు దాఖలుపర్చుకొని పొందవలెను. టెండరు పారముల ఖరీదును డివిజనల్ క్యాషియర్, పే. డ. మ. రైల్వే, విజయవాడ వారికి లేదా డ. మ. రైల్వేలోని ఏ స్టేషన్‌మాస్టరుకు గాని చెల్లించి సదరు రసీదును అభ్యర్థనతో పాటు టెండరుపారం కోసం దాఖలుచేసుకొనవలెను. టెండరు పారములను యితరులకు చూడ్చుకొనరాదు. టెండరు పారం ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు. ఈ ఆఫీసులో సరాసరి చెల్లింపులు అంగీకరింపబడవు.

టెండరు పారములు జారీకి ఆఖరు తేది 18-2-85

దరావతును డివిజనల్ క్యాషియర్, పే. విజయవాడ వారికి చెల్లించుటకు ఆఖరు తేది. 19-2-85

టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరు తేది. 20-2-85 సా. 3 గం.

టెండర్లు తెరచు తేది, సమయం : 20-2-85 సా. 3-30 గం.

డివిజనల్ రైల్వే మేనేజర్,
విజయవాడ.

Pub 574/84.85

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నీటి పారుదల శాఖ

సూపరింటెండింగు ఇంజినీరు వారి కార్యాలయము, నీటిపారుదల శాఖ, చిత్తూరు, ఆం. ప్ర.

చిట్ టెండరు నోటీసు నెం. 41/84-85.

కాంట్రాక్టు పద్ధతి : లంప్సమ్.

సీలువేసిన టెండర్లు నెం. 1077 సి.డబ్ల్యు. తారీఖు నెం. 10-7-67 మరియు 1007 తారీఖు నెం. 5-11-76 ప్రకారము రిజిస్టరు కాబడిన కాంట్రాక్టర్ల నుండి ఈ దిగు కనబరచిన పనికిగాను సూపరింటెండింగ్ ఇంజనీరు నీటి పారుదల శాఖ, నీటి పారుదల మండలము చిత్తూరు వారిచేగాని వారిచే నియమింపబడిన అధికారిచే గాని క్రింది నమోదు చేయబడిన తేదీలలో సాయంత్రము 3 గంటల వరకు తీసికొని ఆదేరోజున సాయంత్రం 3-30 గంటలకు టెండరుదారులు లేక వారిచే నియమింపబడిన ఎజెంట్లు సమక్షమున తెరువబడును.

వరుస సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు తరగతులు	టెండరు తీసుకొను తేది	టెండరు షెడ్యూలు అభ్యమగు తేదీలు	టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తీసుకొను ఆఖరు తేది	టెండరు షెడ్యూలు ఖరీదు (ఎట్టి పరిస్థితి లోను వాపసు చేయబడదు)	దరావత్తు రుసుము: టెండరు సమయమున 1½%	దరావత్తు రుసుము: అగ్రిమెంటుచేయు సమయమున 1%	పనిపూర్తి చేయవలసిన కాలము
1	2	3	4	5	6	7	8	9	10
1.	కడప జిల్లా, బద్వేలు తాలూకా, కేశవనాయనికొట్టాల గ్రామమువద్దనున్న బొక్కిచేడుకు అడ్డముగా క్రొత్తచెరువు నిర్మాణము,	మొదటి తరగతి	4-2-85 సాయంత్రం 3 గంటల వరకు	30-1-85 మరియు 31-1-85 (ఆఫీసు పని వేళలో)	24-1-85 సాయంత్రం 5 గంటల వరకు	రూ. 150/-	రూ. 51,000/-	రూ. 34,000/-	2 సంవత్సరములు
2.	కడప జిల్లా, ముద్దనూరు తాలూకా బండ్లవారిపల్లెంట వద్ద చెరువు నిర్మాణము	మొదటి రెండు తరగతులు	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	15,000/-	10,000/-	1 సంవత్సరం, 6 నెలలు
3.	కడప జిల్లా, రాజంపేట తాలూకా రామసముద్రముగ్రామము వద్దనున్న వంకకు అడ్డముగా క్రొత్త చెరువు నిర్మాణము.	మొదటి తరగతి	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	36,000/-	24,000/-	2 సంవత్సరములు

1. టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందిన నిర్ణీతపారములోనే వుండవలెను. టెండరు పారములు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి దరఖాస్తులు పెట్టుకొని పొందవచ్చును. టెండర్లు పారములు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు షెడ్యూలు వలయు వారు తేది 30-1-85 నుండి 31-1-85 తేదీలలో స్వయముగా గాని అధికారము పొందిన ఎజెంట్లు ద్వారా గాని పొందవచ్చును. దరఖాస్తులు తీసుకొనుటకు నిర్ణయించిన తేది 24-1-85కి పైన వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

2. టెండరు పారములు ఖరీదును గవర్నమెంటు ట్రెజరీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి.డి. ఇరిగేషన్ కడప డివిజను వారి పేరిట "882 క్యాష్ రెమిటెన్సు పి డబ్ల్యు. III ఓ.ఆర్." శీర్షికతో జమచేసి గాని డిమాండ్ డ్రాఫ్టు రూపేణగాని షెడ్యూలు కొరకు పంపు దరఖాస్తులో జతపరచి పంపవలెను. ఈ రొక్కం మెట్టి పరిస్థితిలలో వాపసు చేయబడదు. ఫారం ఖరీదు మనియార్డరు ద్వారా స్వీకరించబడదు.

3. టెండరు దరావత్తు సొమ్ము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి. డి ఇరిగేషను డివిజను కడప వారి పేరిట "రెవిన్యూ డిపాజిట్టు" క్రింది జమచేసి నదరు రసీదునిగాని బ్యాంకు డ్రాఫ్టును గాని షెడ్యూలులో దాటు జతపరచవలెను. పర్సైజు చెక్కులు అంగీకరింపబడవు. దరావత్తు రుసుము బ్యాంకు డ్రాఫ్టు రూపమునగాని లేక ట్రెజరీ చలాను రూపములోగాని జతపరచని టెండర్లు నిరాకరింపబడును.

4. చిన్నతరహా మధ్యతరహా నీటిపనుల చీఫ్ ఇంజనీరు వారి వద్ద రూ. 1,00,000/- డిపాజిట్లు చేసినటువంటి కాంట్రాక్టరు టెండరు దరావత్తు రుసుములో 2/3వ వంతు చెల్లించిన చాలును.

5. చిన్నతరహా మరియు మధ్యతరహా నీటిపనుల చీఫ్ ఇంజనీరు వారి వద్ద రూ. 1,00,000/- డిపాజిట్టు చేసినటువంటి కంట్రాక్టర్ల బిల్లు నుండి 3½ పరిసెంటు ఇతర కంట్రాక్టర్ల బిల్లు నుండి 7½ పరిసెంటు చొప్పున తరువరి దరావత్తు రుసుము పట్టుకొనబడును.

6. టెండరు కొరకు పంపు దరఖాస్తులో దాటు వారి రిజిస్ట్రేషను సూచించు అర్హత జతపరచవలెను. లేనిచో టెండరు షెడ్యూలు తీసుకొను సమయమున చూపవలెను. అట్లు చేయకున్న టెండరు షెడ్యూలు ఇవ్వబడదు. టెండరు షెడ్యూలు కాలము 5లో సూచించిన తేదీల తర్వాత ఎటువంటి పరిస్థితులలో ఇవ్వబడదు.

7. ఎట్టి పరిస్థితులలోనైన టెండరు తీసుకొను తేదీ ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటించిన యెడల మరుసటి ఆఫీసు పనిచేయు రోజులో అదే వేళకు తీసుకొనబడును.

8. సూపరింటెండింగు ఇంజనీరు నీటి పారుదల మండలము చిత్తూరు వారు పై పనుల నిమిత్తమై వచ్చిన టెండర్లుగాని ఏ కారణములు తెలుపకనే త్రోసి పుచ్చుటకు పూర్తి హక్కు కలిగియున్నారు.

9. టెండరు నేయువారు తమ టెండరులో దాటు ఇంతకుముందు పూర్తిచేసిన ఇటువంటి పనుల వివరములను వాటి యొక్క విలువ మిగతా మరియు తమ వద్ద యుండు యంత్రసామగ్రి వివరములు జతపరచవలెను.

10. ఇటువంటి పనిలో అనుభవము లేనివారి టెండర్లు పరిశీలింపబడవు.

(సం) పి. హుస్సేన్ పీరాన్,
సూపరింటెండింగు ఇంజనీరు, బి. డి.
నీటి పారుదల శాఖ, చిత్తూరు, ఆం.ప్ర.

DIPR. No. 66/Advt/I/C2/85.

జియా ప్రకటించిన ఎన్నికలు కేవలం దగా

ఇస్లామాబాద్, జనవరి 15: పాకిస్తాన్‌లో ఫిబ్రవరి 25న పార్లమెంటరీ ఎన్నికలు జరుపు తామని ప్రభుత్వం ప్రకటించడం కేవలం 'దగా' మాత్రమేనని పాకిస్తాన్‌లోని ప్రధాన పక్షాలు అంటున్నాయి.

నిన్న ప్రతిపక్షాలకు చెందిన 13 మంది నాయకులను విడుదల చేశారు. లాహోర్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరిపిన 39 మంది ప్రతిపక్ష కార్యకర్తలను, 12 మంది నాయకులను కూడా అరెస్టుచేశారు. వీరిని ఎప్పుడు విడుదలచేసేది తెలియలేదు.

సైనిక నియంతృత్వాన్ని శాశ్వతం చేసేందుకే జనరల్ జియా ఈ ఎన్నికలు ప్రకటించారని పీపుల్స్ పార్టీ తాత్కాలిక అధ్యక్షుడు ముంతాజ్ ముస్తఫా జాతోయ్ అన్నారు.

ఇటీవల జరిగిన జనవాక్య సేకరణలో జనరల్ జియా పాలనను ప్రజలు తిరస్కరించారని, ఆయన ఇప్పుడు ప్రకటించిన ఎన్నికలను కూడా ప్రజలు తిరస్కరిస్తారని జతోయ్ చెప్పాడు.

ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య పంచి కుదర్చవలసిందిగా సీనియర్ న్యాయవాదులను తాను కోరినట్లు వచ్చినవాళ్లలో నిజంకాదని ఆయన ఫిర్యాదుచేశారు.

రాజకీయ పార్టీలను నిషేధిస్తూ జియా జారీచేసిన ఉత్తర్వును, ఇస్తిక్‌లాల్ పార్టీ నాయకుడు అస్ఘర్‌ఖాన్ ఖండించాడు.

ఫిబ్రవరి 25, 28 తేదీలలో జాతీయ పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు జరిగే ఎన్నికలలో ప్రతిపక్షాలకు చెందిన పెక్కుమంది నాయకులు ఎన్నికలలో పోటీ చేయకుండా నిషేధించారు.

అయితే ఎవరు పోటీ చేయవచ్చునో నిర్ణయించే అధికారాన్ని జనరల్ జియా అట్టిపెట్టుకున్నాడు.

పోటీచేయరాదని నిషేధం విధించబడిన వారు:

మాజీ ప్రధాని భుట్టో, మిస్. బేనజీర్ భుట్టో (పీపుల్స్ పార్టీ), బిజెంజో (పాక్ నేషనల్‌పార్టీ), వలీఖాన్ (నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ), నవాబ్ జాదా నజ్రుల్లా ఖాన్ (డెమొక్రాటిక్ పార్టీ), మౌలానా ఫజలుర్ రహమాన్ (జమైత్ ఉలేమా ఇస్లామ్) ప్రభృతులు.

మితవాద పార్టీలకు మాత్రం పోటీచేసే అవకాశం ఇవ్వబడింది.

ఇటీవల మచిలీపట్నం డి. పి. ఆర్. ఓ. ఆఫీసులో 'జనప్రభ' సాహిత్య మాసపత్రిక ఆవిష్కరణ సభ జరిగింది. కృష్ణాజిల్లా గ్రంథాలయ కార్యదర్శి డా॥ వెలగా వెంకటప్పయ్య, డా॥ మాదిరాజు రామలింగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యులు గుత్తికొండ సుబ్బారావు, చోరశర్మ, విజయలను కూడా చిత్రంలో చూడవచ్చు.

హైదరాబాద్ డి. టి. ఆర్. మిల్లు త్వరలో తిరిగి ప్రారంభం: మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15: హైదరాబాద్‌లోని డి.టి.ఆర్.మిల్లు త్వరలో తిరిగి తెరవ ఇదుతుందని అందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని రాష్ట్ర యాత్రిక, పాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ శ్రీపతి రాజేశ్వర్ ప్రకటించారు.

డి.టి.ఆర్.మిల్లు తిరిగి ప్రారంభించేందుకై సంబంధిత అధికారులతో సంప్రదింపులు దాదాపు పూర్తి అయ్యాయని శ్రీ రాజేశ్వర్ గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై తాను ముఖ్యమంత్రి శ్రీ రామారావుతో చర్చలు జరిపానని, ఈమిల్లు త్వరగా తెరిపించడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని మంత్రి చెప్పారు.

ఈ మిల్లు గత కొద్దిమాసాలుగా మూత పడడం, ఈ అంశం గత శాసనసభ సమావేశాలలో ప్రముఖంగా చర్చకు రావడం పాఠకులకు విదితమే.

ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల ప్రజల విశ్వాసం: ఝుంఝున్వాలా

జైపూర్, జనవరి 15: ప్రజాస్వామిక సంస్థలవల్ల ప్రజలకుగల విశ్వాసం ఇటీవల లోక్‌సభ ఎన్నికలలో నిరూపించబడిందని లోక్‌సభ సభాపతి శ్రీ బలరామ్ ఝుంఝున్‌వాలా పేర్కొన్నారు. దేశసమైక్యతసమగ్రతలను కాపాడవలసిన అవసరంకూడా ఎన్నికల వల్ల నిరూపితమైనదన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ హత్యానంతరం భారత్ చిన్నాభిన్నమవుతుందని ఊహాగానాలు చేసినవారి ఊహలన్నీ పటాపంచలయ్యాయని అయన ఇక్కడ ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉందని ప్రజలమధ్య ఓటు హక్కు పోషించిన పాత్ర అనుమానంతో ఈ ఎన్నికలు జరుపలేకుండా చేశాయన్నారు. రాజీవ్‌గాంధీ పట్ల విశ్వాసం ఉంచడమన్నది నమ్మకం ప్రజలను కుదిపినట్లుగా ఎన్నికలు ద్వారా తేలిందన్నారు.

జిందావేనుంచి తిరిగివస్తూ శ్రీ ఝుంఝున్‌వాలా జైపూర్‌లో ఆగారు.

కామన్వెల్త్ సభాపతుల సంఘం స్థాయి సంఘం సమావేశానికి అధ్యక్షత వహించడానికి శ్రీ ఝుంఝున్‌వాలా జింబాబే వెళ్ళారు. కామన్వెల్త్ సభాపతుల సమావేశం వచ్చే సంవత్సరం మొదట్లో ఢిల్లీలో జరుగుతుంది.

చిత్తశుద్ధి, నిజాయితీ, నిష్పాక్షికంగా నిర్ణయాలు తీసుకోవడంవంటి గుణాలు తనకు ఉన్నాయని శ్రీ రాజీవ్‌గాంధీ దేశానికి, ప్రపంచానికి నిరూపించారని శ్రీ ఝుంఝున్‌వాలా అన్నారు. అవినీతిని రూపుమాపే కార్యక్రమాలు ముందుకు సాగించగల దక్షత ఆయనకు ఉన్నదన్నారు.

అక్టోబరు 31 సంఘటన తరువాత పరిణామాలలో పార్లమెంటు కాలపరిమితిని అవసరమనుకుంటే ఒక సంవత్సరం పొడిగించే సాహసం శ్రీ రాజీవ్‌గాంధీకి ఉన్నదని, అయితే కొత్త ప్రధానికి ప్రజల తీర్పు ఎల్లవిశ్వాసం ఉన్నదని, దేశాన్ని పాలించదలిస్తే ప్రజల తీర్పు అవసరమని ఆయన భావించారని, ఎన్నికలలో ఆయనకు అవసరమైన దాకంటే ఎక్కువ మద్దతు లభించినదని శ్రీ ఝుంఝున్‌వాలా అన్నారు.

పంజాబ్‌లో సంఘటనలు ప్రజల మనోభావాలపై ఏమి చేయలేదన్నారు.

అవి కొద్దిమంది ఆసంతృప్తి చెందిన వారి చర్యలన్నారు పంజాబ్‌లో రానున్న ఎన్నికలలో వారు ఈ శక్తులలో పోరాడగలరన్నారు.

కామన్వెల్త్ సభాపతుల సంఘస్థాయి సంఘ సమావేశంలో భారత్‌లో ఎన్నికల ఫలితాలు చర్చలకు ప్రముఖస్థానం వహించాయి.

భారత్‌లో ఎన్నికలు ఎన్నికల తరువాత పరిస్థితిని హరారే (జింబాబే) సమావేశంలో శ్రీ ఝుంఝున్‌వాలా వివరించారు

హరారె పర్యటన సందర్భంగా సమీదియాకు త్వరగా స్వాతంత్ర్యం యిచ్చే సమస్యను కూడ చర్చించారు.

జగిత్యాలలో న్యాయవాది హత్య

హైదరాబాద్, జనవరి 15: కరీంనగర్ జిల్లా జగిత్యాలలోని ఒక న్యాయవాదిని ముగ్గురు అజ్ఞాత వ్యక్తులు గతరాత్రి దారుణంగా కాల్చి చంపారు.

ఈ న్యాయవాది సి. పి. బి. (ఎం. ఎల్) పద్దతుదారుడని, తీవ్రవాదుల కేసులను వాదిస్తుంటాడని పోలీసులు తెలియజేశారు.

పంజాబ్‌పై చర్చలు: వాజ్‌పేయీ సూచన

జైపూర్, జనవరి 15: పంజాబ్ సమస్యపై సంప్రదింపులు పునఃప్రారంభించటానికి అనంద్‌సాహెబ్ తీర్మానంపై అకాలీ, ప్రభుత్వం తమతమ వైఖరులను ముందు ఖరారుగా చేయరాదని భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి నేడు అభ్యర్థించారు.

ఈ మధ్య జరిగిన ఎన్నికలు అనంద్‌పూర్ సాహెబ్ తీర్మానంపై ప్రజాతీర్పు అని, దానిని తిరస్కరించిందని అధికార పార్టీ పేర్కొంటున్నది. ఈ రకమైన దృక్పథం సంప్రదింపుల పునఃప్రారంభానికి దోహద పడదు అని శ్రీ వాజ్‌పేయి అభిప్రాయపడ్డారు.

అనంద్‌పూర్ సాహెబ్ తీర్మానంలోని ప్రధానాంశాలను ప్రతిపక్షాలు చాలాకాలం నుండి ఖచ్చితంగా, నిర్దుష్టంగా తోసి పుచ్చుతున్నప్పటికీ సర్కారియా కమీషన్ దానిని పునఃపరిశీలించటానికి అభ్యంతరం లేదు అని ఆయన నేడు యిక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

అస్సాం సమస్యను ప్రస్తావిస్తూ, వారి సమస్యలపై ఒక సమగ్ర పరిష్కారానికి నిర్మాణాత్మకమైన చర్యలను ప్రభుత్వం చూపగలదని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

అక్కడ జనాభా లెక్కల తయారీ పని రంగం పూర్తయింది. ఇక్కడి సమస్యతో సంబంధంగల అన్ని పక్షాలను సంప్రదించినదరిమిలా వాటి పరిశీలనకు ప్రధానాంశాలు దొరుకుతాయని ఆర్థవంత మౌతుందని ఆయన అన్నారు.

ఎన్నికలలో ఓట్లు చీలకుండా చూచే తమ పార్టీ విధానాన్ని ఆయన పునర్వ్యక్తీకరించారు. శాసనసభా ఎన్నికలలో ఇతర ప్రతిపక్ష పార్టీలతో ఒక అవగాహన కుదుర్చుకోవలసిందిగా రాష్ట్ర శాఖలకు సూచించామని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధీ హత్యవల్ల, కాంగ్రెస్ పార్టీకి లాభించి ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలను తుడిచివేసింది. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను తప్పుడుగా చిత్రీకరణలో కూడా విజయం సాధించింది అని ఆయన అన్నారు.

గ్రామీణ జనాభా శాతం తగ్గుదల

న్యూఢిల్లీ, జనవరి 15: 1971, 1981 సంవత్సరాల మధ్యకాలంలో భారతదేశంలోని గ్రామీణ జనాభా సంఖ్యలో 3.40 శాతం మాత్రమే తగ్గుదల కన్పించింది.

1981 జనాభా లెక్కల గురించి తాజాగా అందిన సమాచారం వల్ల ఈ విషయం తేటతెల్లమయింది.

దేశంమొత్తం జనాభాలో గ్రామీణ ప్రాంతాల జనాభా 1971లో 80.09 శాతం వుండగా 1981లో ఇది 76.69 శాతానికి తగ్గింది

అరుణాచల ప్రదేశ్‌లో ఈ శాతం (93.44) అత్యధికంగా వుంది. పంజాబ్‌లో (6.37 శాతం) అతి తక్కువగా వుంది.

అణ్వస్త్ర క్షిపణుల తయారీ ఆగదు: విన్‌బెర్గర్

వాషింగ్టన్, జనవరి 15: అధునిక అణ్వస్త్ర క్షిపణి తయారీ కార్యక్రమాన్ని అమెరికన్ కాంగ్రెస్ అడ్డుకోవడంలేదు అమెరికా, రష్యాల మధ్య చర్చల పునరుద్ధరణకు అడ్డంకి కలుగుతుందని, అమెరికా రక్షణమంత్రి కాస్పర్‌విన్‌బెర్గర్ చెప్పారు

విన్ బెర్గర్ ఒక టి.వి. ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఉపగ్రహాలను ధ్వంసం చేసే అయుధాలపరీక్ష కార్యక్రమంలో ముందుకు పోతామని అమెరికా, రష్యాలు చర్చలు కొనసాగించినా ఈ కార్యక్రమం ఆగదని తెలిపారు.

ఎమ్. ఎక్స్ అణ్వస్త్ర క్షిపణిత యారిని కాంగ్రెస్ (పార్లమెంటు) తిరస్కరిస్తే రష్యాలో సంప్రదింపులు దెబ్బతినగలవని, అప్పుడు అయుధాల తగ్గింపుపై రష్యాతో చర్చలు జరపలేమని అయన చెప్పారు.

రోదసిలోని అయుధాలు నహా. అన్ని రకాల వ్యూహాత్మక అయుధాల పరిమితి సమస్యపై చర్చలు జరపాలని ఐనివాలో అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు ఇటీవల అంగీకారానికి వచ్చారు.

ఎమ్. ఎక్స్ రకానికి చెందిన 21 అణ్వస్త్ర క్షిపణులను తయారుచేయడానికి 1985లో 150 కోట్ల డాలర్లు కేటాయించే బిల్లుపై మార్చిలో అమెరికన్ కాంగ్రెసు తుది నిర్ణయం తీసుకోవలసి వుంది.

భూమికి కొత్త మంచుయుగం

హైదరాబాద్, జనవరి 15: మనం కొత్తమంచుయుగంలో ప్రవేశించామా? లేక వాతావరణంలో, కర్బన ద్వి అక్సైడ్ పరిమాణం ప్రమాదాలు పెరగటం అధికం కావటంచేత భూమి, వెచ్చదనం సంతరించుకొంటున్నదా?

శాస్త్రజ్ఞులు యీ అంశంలో వేర్వేరు అభిప్రాయాలలో వున్నారు. అయితే ఇప్పటి జాతీయ భూ భౌతిక పరిశోధనా సంస్థ- ఎన్.జి.ఆర్.ఐ -లోని ఇదుపుడు శాస్త్రజ్ఞులు జరిపిన నూతన విశ్లేషణ, మంచుయుగం ఏర్పడుతున్నదని చెప్పే ఖగోళశాస్త్ర సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టేదిగా వుంది.

"భూమి-గ్రహ విజ్ఞాన శాస్త్రాలు" అనే పేరుగల యూరోపియన్ జర్నల్ తాజాసంచికలో యీ వివరాలు ప్రవేశపెట్టే ఒక ప్రచురణ వెలువడింది. భూమి కొత్త మంచు యుగంలో సుమారు 6వేలఏండ్ల క్రిందటనే ప్రవేశించినట్లు దానివలన ప్రోత్తరం అవుతున్నట్లు. పైన పేర్కొన్న ఎన్.జి.ఆర్.ఐ. శాస్త్రజ్ఞులు డాక్టర్ బి.జి. నేగి, అయన శిష్యుడైన శ్రీ ఆర్. తివారీ తెల్పుతున్నారు. వల్లపరచటం లేక శీతలీకరణకు కారణం అయిన అగోళ సంబంధమైన లక్షణాలు భూమిని మరో 20 వేల ఏళ్ళు వల్లపరచటం కొనసాగుతుంది అని వారు తెలియచేశారు.

ఉత్తర యూరోపులో జీవితాన్ని కొంతపరకు సంబంధపరేజ్జుచేసిన ప్రస్తుత చలిగాడ్పులు నూతన వ్యాప్తికు బలం చేకూర్చుతున్నదని వారు పేర్కొన్నారు. ప్రస్తుత చలిగాడ్పులలో ఫిన్‌లాండ్‌లో కనిష్ఠ ఉష్ణత సున్నాకి దిగువన (అనగా మైనస్) 58 డిగ్రీలకు పడిపోయింది. ఉత్తర భారతంలో, సుమారు 600 మంది చలికి బిగిసి అమరులు కోల్పోయారు. అదేగాక యూరోపులో క్రీ. శ. 1550 - క్రీ. శ. 1850 మధ్య చిన్నతరహా ("మినీ") మంచు యుగం ఒక అనుభవం అయిందని. యీ సందర్భంలో యీ శాస్త్రజ్ఞులు నూదిస్తున్నారు.

పారిశ్రామిక తగాదాల పరిష్కార సంస్థకై సూచన

బెంగుళూరు, జనవరి 15 పారిశ్రామిక వివాదాలను సత్వరం పరిష్కరించేందుకు ప్రత్యేక సంస్థ అవసరమని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ సూచించారు.

బెంగుళూరు రోటరీక్లబ్ పారిశ్రామిక సామరస్యంఅనే విషయంపై ఏర్పాటుచేసిన సదస్సులో అయన ప్రసంగిస్తూ ఆ సంస్థలో పారిశ్రామిక విషయాలు తెలిసిన న్యాయమూర్తులుండాలని అన్నారు.

పారిశ్రామిక వివాదాలు శీఘ్రగతిన పరిష్కారం కావడానికి పూర్తిగా విభిన్నమైన న్యాయవ్యవస్థ ఉండాలని, అంతులేని కోర్టువివాదాలతో కూడిన పాతపద్ధతి పనికాదని అయన పక్కాజేంచారు

పాతకాలపు శాసనసభల విధానం, ఆంగ్లో అమెరికన్ న్యాయవిధానవ్యవస్థ పారిశ్రామిక వివాదాలకు మూలకారణమని. పారిశ్రామిక సామరస్యంకోసం వానిని సరిచేయాలని అయన అభిప్రాయపడ్డారు.

ప్రస్తుత న్యాయవ్యవస్థ పారిశ్రామిక సామరస్యానికి విరోధకరంగా ఉందని. శాంతికి అది శాపమని, దాని అవసరమేమీ లేదని అయన విమర్శించారు.

పైగా న్యాయమూర్తులకు అధికారాల విషయమే ఎక్కువ పడుతున్నదిగాని, కార్మికులు యజమానుల మధ్య సామరస్యం సంగతి వారికి అంతగా పట్టదని. న్యాయవ్యవస్థకు పారిశ్రామిక సామరస్యపు వ్యాపారంగం లేదని అయన అన్నారు.

ప్రస్తుత చట్టాలు యాజమాన్యంలో కార్మిక ధనస్వామ్యానికి చాలవని అయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో ఐ. కాం. పరిస్థితి మరింత మెరుగు: అర్జున్ సింగ్

రాయపూర్, జనవరి 15: 1980 ఎన్నికలలో తమపార్టీ రాష్ట్రంలోని 320 స్థానాలకుగాను 256 స్థానాలను గెలుచుకున్నదని, ఆ పరిస్థితితో పోల్చిచూస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ పరిస్థితి మరింత మెరుగా ఉండగలదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్ సింగ్ పేర్కొన్నారు.

అయన ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ టిక్కెట్ల కేటాయింపులో యువకులకు, మహిళలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం జరుగుతుందని, 65 శాతం మంది అభ్యర్థులు 45 సంవత్సరాల వయస్సు లోపువారే అయివుంటారని అన్నారు. కేంద్రంలో సమన్వయం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం తమపార్టీ ప్రధాన అంశమని శ్రీ అర్జున్‌సింగ్ చెప్పారు

శ్రీ అర్జున్‌సింగ్ పత్రికలకు అతిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, పార్టీలో వర్గాలు అనేవి ఉండటం సహజమే, కానీ పార్టీ ప్రయోజనాలకన్న వారి ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వబడదని. పార్టీ టిక్కెట్ల కేటాయింపులో వ్యక్తిత్వ ప్రభావం ఉండరాదని చెప్పారు.

స్వర్గీయ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కార్యక్రమాలను, విధానాలను దాదాపు ప్రజల మద్దతును, విశ్వాసాన్ని నమ్మకాన్ని ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలు తేటతెల్లం చేశాయని అయన అన్నారు.

గరిష్ఠ సంఖ్యలో ఎన్నికల పరిశీలకులు దాదాపు చేయాలని కాంగ్రెసు జనతా వారి రేపుతున్న సిద్ధాంతం అపార్థి ఎన్నికలకార్యక్రమంలో దాగివున్న విషయాన్ని తెలియచేస్తున్నదని అయన అన్నారు. ప్రతిపక్షాల భవిష్యత్తు గురించి అతిగిన ఒక ప్రశ్నకు శ్రీ అర్జున్‌సింగ్ సమాధానమిస్తూ, రాజకీయాలలో ఏ ఒక్కరూ తుదిది పెట్టబడరని. దార్శనికులైన నడిపించే శక్తులయితే ప్రతిపక్షాలు మనగలవని పేర్కొన్నారు.

పరిపాలన విషయమై శ్రీ సింగ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలను అదరించేందుకు రాష్ట్ర సంబంధిత వర్గం ప్రతిపాదించిందని తెలిపారు.

భారత్‌లో అమెరికా కొత్త రాయబారి నియామకంపై వివాదం

న్యూయార్క్, జనవరి 15: భారత దేశానికి కొత్త రాయబారి నియామకంపై వైట్ హౌస్‌కు స్టేట్‌శాఖకు మధ్య వివాదం రేగినట్లు తెలియవచ్చింది.

దౌత్యవృత్తి నిపుణుడు ఒకరిని నియమించాలని స్టేట్‌శాఖ అధికారులు చేసిన సూచనను త్రోసి పుచ్చి శ్రీ రొనాల్డ్ రాయ్ రెండ్‌లో అమెరికా రాయబారిగా ఉన్న శ్రీ జాన్ గంధర్ డీన్‌ను ఎంపిక చేశారని అధికారులు అన్నట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్రాసింది

శ్రీ డీన్ భారతదేశంలో పదవిని కోరారని. వైట్ హౌస్ డిప్యూటీ చీఫ్ అఫ్ స్టాఫ్ కొరికపై అయనను ఎంపిక చేయడం జరిగిందనికూడా స్టేటు శాఖ అధికారు లన్నట్లు ఆ పత్రిక వ్రాసింది.

ఇది ఆశ్చర్యకరమని ఒక అధికారి. శ్రీ డీన్ ఈ పదవి కోసం చాలా కృషి చేశారని మరియొక అధికారి అన్నారని ఆ పత్రిక వ్రాసింది.



దొరంగాబాద్‌లో జరుగబోవు అంధ్ర విశ్వవిద్యాలయ కో-కో పోటీలలో పాల్గొనే నాగార్జున విశ్వవిద్యాలయ కో-కో కెప్టెన్ పి. రామకృష్ణ (జె. కె. పి. కళాశాల, గుంటూరు)

త్రిపుర ముఖ్యమంత్రి ఇంటివద్ద బందిపోటు దొంగల పట్టివేత

అగర్తలా, జనవరి 15: త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ నృపేన్ చక్రవర్తి ఇంటివద్ద ఎనిమిదిమంది బందిపోటు దొంగలు పట్టుబడ్డారు వీరిని వెంటనే పోలీసులకు అప్పగించారు.

అనేక క్రిమినల్ కేసులలో వున్న ఎనిమిదిమంది బందిపోటు దొంగలు తామరిజన తీవ్రవాదులమని, ప్రభుత్వానికి లొంగిపోయేందుకు వచ్చామని ముఖ్యమంత్రిని కలుసుకుని చెప్పారు. లొంగిపోయిన తీవ్రవాదులకు ఇచ్చే రాయితీలను కూడా వారు కోరారు. అయితే ముఖ్యమంత్రి ప్రక్కనగల అధికారులు అనుమానించి ప్రశ్నలు వేయగా, ఆ దొంగలు సంతృప్తికరమైన సమాధానాలు చెప్పలేక పోవడంతో, వారు ఎవరైనదీ బయటపడింది.

తిరువాయూరులో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

తంజావూరు, జనవరి 15: ఇక్కడకు సమీపంలోని తిరువాయూరులో త్యాగరాజ స్వామివారి ఆరాధనోత్సవాలకు వేలాది మంది సంగీతప్రియులు హాజరయారు.

మధురై రోడు, మహారాజపురం సంస్థాన, కన్నకుడి వైద్యనాథన్, ఉమయాలపురం శివరామన్ ప్రభృతులు బృందగానంలో పాల్గొన్నారు.

త్యాగరాజ స్వామివారు నివసించిన గృహం వద్ద నుంచి ఉంచ వృత్తి భజన కూడా సాగింది.

సురేష్ ప్రొడక్షన్స్ చూడండి!

ఇతనిపేరు కనకయ్య. అందరూ ముద్దుగా 'కుంక' అంటారు! ఓడిపోయిన ఎం.ఎల్.ఎ.! పదవిలో వున్నపుడు దేశాన్ని దోచుకుతిన్నాడు! పదవి పోయాక...?

డి.రామానాయుడు
కె.మురళీమోహనరావు
కథానాయకుడు
నవయుగ
విలియమ్‌బేజ్ విజయా

ఆంధ్రచిత్రవారపత్రిక

11-1-85 సంక్రాంతి సంచిక

ముఖచిత్రం: సంక్రాంతి అలంకరణ

కథలు:

ప్రణయ కలహం

కొయ్య బొమ్మలు

మమకారమే ఆరని జ్యోతి

సీరియల్స్:

పసిడి బొమ్మ

మౌనవిపంచి

కాగితపు పడవలు

ఎదవీణ మ్రోగిన వేళ

వ్యాసాలు, శీర్షికలు: మనలో మాట, కారుమబ్బుల్లో కాంతి, సినిమా బాలట్ పత్రం, సరాగమాల, న్యూఢిల్లీ లేఖ, మొ॥

పైవారమే ప్రారంభం!

కొత్త సీరియల్ నవల

రాగసంధ్య

రచన: కాశీనాదుని సువర్చలాదేవి

నూతన సంవత్సర ప్రత్యేక ఆఫర్!

టు-ఇన్-వన్ రు. 175లకే

మా సేల్స్ ప్రమోషన్ స్కీము క్రింద సోనీ టు-ఇన్-వన్(టేప్‌కార్డర్ ట్రాన్సిస్టర్ సెట్) యిప్పుడు రు. 175/ లకే లభిస్తుంది. ఒక యేడది గ్యారంటీ. వి. పి. పార్సిల్‌కోసం మీపేరు, చిరునామాను ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే వక్కగా వ్రాయండి. అడ్వాన్సు అవసరం లేదు.

TELESTAR AGENCIES(15)
P. B. 9421, Delhi-110051

అమితోత్సాహముతో సంక్రాంతి శుభాకాంక్షలు

కమర్షియల్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్స్

ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్:
247, తంబుచెట్టి స్ట్రీట్ మదరాసు-600 001
ప్రధాన కార్యాలయం:
13-1-22 కొత్తపేట గుంటూరు-522 001
బ్రాంచీలు: కర్నాటక • మహారాష్ట్ర • కేరళ • తమిళ్‌నాడు • ఆంధ్రప్రదేశ్

రజత ఉత్సవానికి ముందంజ వేయు సంస్థ

ADWAVE/CGT/2802 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna, Phones P.B.X.: 61247, 61248 & 75667.